పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 139 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 20-8-2026 పేజీలు 12 వెల 5/-

## కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి జేబు సంస్థగా మారింది

**ప్రత్యర్థుల ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం**

**'సర్' ప్రక్రియ పారదర్శకంగా జరగాలి**

**పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్య**

**కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని టీపీసీసీ నిర్ణయం**



**హైదరాబాద్, ఆగస్టు 19: మీడియా టుడే**
కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి జేబు సంస్థగా మారిపోయిందని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని.. చిన్న చిన్న కారణాలతో ఓట్లను తొలగించే హక్కు ఎన్నికల సంఘానికి లేదని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పెడుతున్న నిబంధనలతో చదువురానివారు, పేదవారు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్)ను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 'సర్' రెండో దశకు సంబంధించి కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా బీఎల్‌ఏల సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఇతర ముఖ్య నేతలు హాజరైన ఈ కార్యక్రమంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఇదివరకు రాజకీయ ప్రత్యర్థులపై సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను వాడుకుని ఒత్తిడి తెచ్చేదని.. ఇప్పుడు ఏకంగా ఎన్నికల సంఘాన్ని జేబులో పెట్టుకుని ప్రత్యర్థుల ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 'సర్' ప్రక్రియలో సహాయం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 35వేల బీఎల్‌ఏల జాబితాను ఇస్తే.. ఎన్నికల సంఘం పోర్టల్‌లో 13 వేల మందిని మాత్రమే చూపడం పలు అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. బీఎల్‌ఏల సమావేశం బయట బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు బైఠాయించి నిరసన తెలిపారు. బీఆర్ఎ?సకు అనుకూలంగా ఇటీవల పోచారం శ్రీనివ్ష?సరెడ్డి చేసిన వాఖ్యలు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. అయితే నియోజకవర్గంలో పరిస్థితి తనకు తెలుసని, పార్టీ కార్యకర్తలకు న్యాయం చేస్తామని మహేశ్‌గౌడ్ కార్యకర్తలకు సర్దిచెప్పారు.

## కొండా సురేఖకు షోకాజ్

**సీఎం రేవంత్‌రెడ్డి మీద సుస్మిత వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసులు**

**3 రోజుల్లో వివరణివ్వాలని సురేఖకు ఆదేశం**

**మేఘారెడ్డిపై ఆరోపణలు.. చిన్నారెడ్డికీ నోటీస్**

**సీనియర్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిపై సస్పెన్షన్**

**సుస్మిత వ్యాఖ్యలు సరికాదు: మల్లు రవి**



**హైదరాబాద్, ఆగస్టు 19 మీడియా టుడే**
తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల పలువురు నేతలు పార్టీ లైన్ తప్పి మాట్లాడుతుండడాన్ని నాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వంటివారి వ్యాఖ్యలపై ఇప్పటికే పరిశీలన జరుపుతున్న టీపీసీసీ క్రమశిక్షణ చర్యల కమిటీ.. తాజాగా మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డినే టార్గెట్ చేస్తూ మాట్లాడటంతో అప్రమత్తమైంది. క్రమశిక్షణ తప్పి.. పార్టీకి నష్టం చేస్తున్నవారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కనికరం చూపకూడదనే నిర్ణయానికి వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డిపై, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రక్ష?షరెడ్డిపై కొండా సుస్మిత చేసిన అనుచిత వ్యాఖ్యలపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ ఆమె తల్లి, మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ చర్యల కమిటీ చైర్మన్ మల్లు రవి బుధవారం నోటీసులు జారీ చేశారు. మరోవైపు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఇటీవల ఓ కార్యక్రమంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో చిన్నారెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ టీపీసీసీ చీఫ్ మహ్హ?షగౌడ్‌కు, మల్లు రవికి మేఘారెడ్డి ఇప్పటికే ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదునూ పరిశీలించిన కమిటీ.. బుధవారం చిన్నారెడ్డికి కూడా నోటీసు జారీ చేసింది. ఇక రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి తండ్రి, పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పలువురు నేతలను వ్యక్తిగతంగా, కులపరంగా దూషించడం ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. దీనిపై వచ్చిన ఫిర్యాదులను, ఇందుకు సంబంధించిన ఆధారాలను పరిశీలించిన క్రమశిక్షణ చర్యల కమిటీ.. ప్రభాకర్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసింది.

**గీత దాటితే ఉపేక్షించేది లేదు..**
ఉట్నూరులో జరిగిన డీసీసీ పీఏసీ సమావేశంలో పార్టీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆదిలాబాద్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివ్ష?సరెడ్డి, పార్టీ నేత సంజయ్‌లకూ మల్లు రవి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదులపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ చర్యల ద్వారా పార్టీ నేతలు ఎవరైనా కట్టు దాటితే ఉపేక్షించేది లేదన్న సంకేతాన్నివ్వాలని నాయకత్వం నిర్ణయించింది. మల్లు రవి బుధవారం ఢిల్లీలో మాట్లాడుతూ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. కొండా సుస్మిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈ మధ్య కాంగ్రెస్ పార్టీలో కొందరు గీత దాటుతున్నట్లు అనిపిస్తోంది. క్రమశిక్షణను ఉల్లంఘించి మాట్లాడితే.. పార్టీకి, ప్రభుత్వానికి నష్టం జరుగుతుంది. ఏం మాట్లాడారో సమగ్రంగా తెలుసుకుంటాం. పార్టీ విధానానికి వ్యతిరేకంగా మాట్లాడి ఉంటే చర్యలు తీసుకుంటాం. కొండా సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆమె మాట్లాడిన తీరు పార్టీ ప్రతిష్ఠను, సీఎం రేవంత్‌రెడ్డి ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉంది. దీనిపై వివరణ తీసుకుంటాం. ఆపై పీసీసీ అధ్యక్షుడు, ఇన్‌చార్జితో మాట్లాడి ఏం చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తాం" అని మల్లు రవి అన్నారు. రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు లోబడే మాట్లాడాలని, పార్టీ లక్షణరేఖను దాటి వ్యవహరిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తెలంగాణలో రెండున్నరేళ్ల పాలనలో పలు హామీలు అమలు చేశాం: సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 19: మీడియా టుడే**
తెలంగాణలో జరిగిన కులగణనపై సీడబ్ల్యూసీ ప్రశంసలు కురిపించింది. దేశానికే రోల్ మోడల్‌గా నిర్వహించారని పేర్కొంది. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనరసింహ, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు హాజరయ్యారు. తెలంగాణలో రెండున్నరేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, పార్టీ అభివృద్ధికి తీసుకున్న చర్యలు, డీసీసీల నుంచి మండల స్థాయిల వరకూ కమిటీల ఏర్పాటు తదితర అంశాలను రేవంత్‌రెడ్డి వివరించారు. 1.06 కోట్ల మంది ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించామని తెలిపారు. అర్హులందరికీ సన్నబియ్యం అందిస్తున్నామన్నారు.

ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు హామీని నెరవేర్చామని, గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ బలోపేతంపై నివేదిక ఇచ్చామని రఘువీర్ రెడ్డి తెలిపారు.

## హోటల్‌లో అగ్ని ప్రమాదం..

**9మంది మృతి**

**ఆరుగురికి తీవ్ర గాయాలు.. కోల్‌కతాలో ఘటన**



**కోల్‌కతా, ఆగస్టు 19: మీడియా టుడే**
పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మీర్జాగాలిబ్ వీధిలో ఉన్న ఓ ఐదంతస్తుల భవనంలో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో నాలుగేళ్ల చిన్నారి, ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బంగ్లాదేశ్ పౌరులు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే విపత్తు నిర్వహణ బృందాలు అక్కడకు చేరుకుని సహాయ చర్యలు చేపట్టాయి. సుమారు 80మందిని అధికారులు సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

## ప్రిన్సిపాల్‌ను చంపింది విద్యార్థులే..

**నల్లగొండ జిల్లాలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకేసు మిస్టరీని ఛేదించిన పోలీసులు**

**దుర్వ్యసనాలకు బానిసలైన ఇద్దరు టెన్త్ విద్యార్థులు**

**మంచి చెప్పి మందలించినందుకు ప్రిన్సిపాల్‌పై కక్ష**

**కత్తి, గ్లౌజులు కొనుగోలు చేసి ఆమె ఇంటికి చోరీకి..**

**ఒకడు బయట కాపలా.. ఇంట్లోకి చొరబడ్డ మరొకడు**

**ప్రిన్సిపాల్‌ను చంపి.. 2.5 లక్షల నగదు చోరీ**

**'బాబూ.. ఏయ్ బాబూ' అంటూ ఆమె ఫోన్‌లో**

**మాట్లాడిన చివరి మాటల ఆధారంగా దర్యాప్తు**

**ఇద్దరు విద్యార్థుల పట్టివేత.. వారివద్ద రూ.1.54 లక్షల నగదు స్వాధీనం**

**ఆ డబ్బులో.. మూడు రూ.500 నోట్లపై రక్తం మరకలు**

**ఇద్దరినీ జువెనైల్ హోమ్‌కు తరలించిన పోలీసులు**




**నల్లగొండ క్రైం, ఆగస్టు 19 మీడియా టుడే**
దుర్వ్యసనాలకు బానిసలైన ఇద్దరు పదోతరగతి విద్యార్థులు! మంచిగా ఉండాలని మందలించినందుకు వారిలో ఒకడు ప్రిన్సిపాల్‌పై కక్షగట్టాడు! ఆమె ఇంట్లో చోరీకి వెళ్లి.. ఆమె గుర్తుపట్టడంతో కత్తితో దారుణంగా పొడిచి చంపేశాడు. దోచుకున్న సొమ్మును జల్సాగా ఖర్చు పెడుతూ ఇద్దరూ పోలీసులకు దొరికిపోయారు!! నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో ఈ నెల 11వ తేదీన జరిగిన నాగార్జున కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి (48) హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. నిందితుల్లో ఒకడు స్కూల్ హాస్టల్లో ఉండేవాడని, అతడికి మద్యం అలవాటు కూడా ఉందని.. హాస్టల్లో ఉంటున్న అతడి వద్ద సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపాల్ అతడిని మందలించారని ఆయన తెలిపారు. దీంతో అతడు ఆమెపై కక్ష పెంచుకున్నాడని చెప్పారు. రూపారెడ్డి(48) ఈ నెల 11వ తేదీన స్కూల్ వేళలు ముగిశాక సాయంత్రం 5.20 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఆమె భర్త రాజేందర్‌రెడ్డి పనిపై హైదరాబాద్ వెళ్లగా, కుమారుడు ఉన్నతవిద్య కోసం హైదరాబాదులోనే ఉండడంతో ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. ఇంటికి వచ్చిన అనంతరం ఆమె తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడుతూ, కిచెన్‌లో టీ పెట్టుకుంటుండగా హత్యకు గురయ్యారు. కానీ, ఇంట్లో ఎవరూ లేకపోవడంతో విషయం బయటకు రాలేదు. మర్నాడు ఉదయం రాజేందర్‌రెడ్డి ఆమెకు ఎన్నిసార్లు ఫోన్‌చేసినా స్పందించకపోవడంతో కంగారుపడి.. తమ ఇంటిపై భాగంలో అద్దెకు ఉండే వారికి ఫోన్ చేసి తన భార్య ఫోన్ తీయడం లేదని, ఏమైందో చూడమని చెప్పారు. అద్దెకుండే వ్యక్తి కిందకువచ్చి డోర్ కొట్టినా తీయకపోవడంతో.. అదే కాలనీలో ఉంటూ, ఆ సమయంలో అక్కడ వాకింగ్ చేస్తున్న ఓ ఎస్ఐని పిలిచి విషయం చెప్పారు. ఇద్దరూ కలిసి కిచెన్ వైపు వెళ్లి కిటికీ తలుపు నెట్టి చూడగా.. కిందపడిన రూపారెడ్డి కాలు కనిపించింది. ఏదో జరిగిందనే అనుమానంతో వారు తలుపు పగలగొట్టి లోపలికివెళ్లి చూడగా.. రక్తపుమడుగులో పడి ఉన్న రూపారెడ్డి మృతదేహం కనిపించింది. ఆమె భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. రూపారెడ్డి చివరగా తన చిన్నమ్మతో మాట్లాడినట్టు గుర్తించిన పోలీసులు.. ఆమెను ప్రశ్నించగా కీలకమైన క్లూ దొరికింది.

## ముఖ్యమంత్రి కాగానే..కళ్లు నెత్తికెక్కాయా?

**రేవంత్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా ప్రతిపాదించింది కొండా దంపతులే**

**మురళికి ఎమ్మెల్సీ ఇస్తానని మోసం చేశారు**

**డైపర్లతో తిరిగే రేవూరిని మళ్లీ గెలిపిస్తారా?**

**మంత్రి సురేఖ కుమార్తె సుస్మిత వ్యాఖ్యలు**



**గీసుగొండ, ఆగస్టు 19 మీడియా టుడే**
దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత.. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా మొట్టమొదట ప్రతిపాదించి జాతీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లింది కొండా దంపతులేనని, కొన్ని కారణాల వల్ల ఉత్తమ్‌కుమారెడ్డికి బదులు రేవంత్‌రెడ్డిని ప్రతిపాదించాల్సి వచ్చిందని అన్నారు. కానీ.. ముఖ్యమంత్రి అయ్యాక ఆయనకు కళ్లు నెత్తికెక్కాయన్నారు. రాష్ట్రంలో అచ్చమైన కాంగ్రెస్ లేదని, అంతా పచ్చ కాంగ్రెస్ హవా నడుస్తోందని వ్యాఖ్యానించారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ఊకల్ క్రాస్‌రోడ్ వద్ద నిర్వహించిన మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడయ్యాక మా ఇంటికి వచ్చి 35 నుంచి 38 ఎమ్మెల్యే సీట్లు వస్తే మా నాన్న కొండా మురళికి ఎమ్మెల్సీ సీటు ఇస్తానన్నారు. ఆ తరువాత మోసం చేశారు. సీనియర్ నాయకులైన దయాసాగర్, షబ్బీర్ అలీ లాంటి వారిని అధ్యక్ష పదవి కోసం కార్లలో తిప్పుకొని.. సీఎం అయ్యాక వారికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదు. మీకు సహాయం చేసినవారు గుర్తుకురావడం లేదా? సీఎం కాగానే కళ్లు తలకెక్కాయా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పొంగులేటి ఫొటోలు పెట్టుకొని.. అక్కడ ఇన్‌చార్జి మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ ఫొటోలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పార్టీతో సంబంధం లేని సీతా దయాకర్‌రెడ్డికి కార్పొరేషన్ పదవి ఎలా ఇస్తారని నిలదీశారు. పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డ తన తండ్రికి అన్యాయం చేస్తున్నారని, బీసీ నాయకులను అణగదొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు.

**కొండా దంపతులతో పెట్టుకోవద్దు..**
కొండా దంపతులతో పెట్టుకోవద్దని, కుర్చీ కాపాడుకోవాలంటే జాగ్రత్తగా వ్యవహరించాలని సుస్మిత హెచ్చరించారు. బీసీ ఎమ్మెల్యేలు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారని అన్నారు. సీఎం సలహాదారుగా నియమించుకున్న వేం నరేందర్‌రెడ్డి ఇచ్చిన సలహాలేంటని ప్రశ్నించారు. సీఎం సోదరుడు షెల్ కంపెనీ పెట్టుకుంటే రూ.200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కట్టబెట్టే సలహా నరేందర్‌రెడ్డి ఇచ్చాడా? అని నిలదీశారు. మంత్రులు స్వతంత్రంగా సంతకాలు చేయలేకపోతున్నారని తెలిపారు. తనకెవరైనా కౌంటర్లు ఇస్తే.. వారి చిట్టా మొత్తం బయట పెడతానని హెచ్చరించారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి టికెట్‌ను ఏఐసీసీ చూసుకుంటుందన్న సీఎం.. పరకాల సభలో మాత్రం ఎమ్మెల్యే రేవూరి ప్రక్ష?షరెడ్డి పేరును ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటన్నారు. అలాంటప్పుడు 119 నియోజకవర్గాలకు కూడా ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు చెప్పాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, 21 ఏళ్లకు ఎమ్మెల్యేలుగా గెలవాలని అంటున్న సీఎం.. వృద్ధుడు, డైపర్లతో తిరిగే రేవూరిని మళ్లీ గెలిపించాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సుస్మిత వ్యాఖ్యానించారు. 'టీడీపీ సభ్యులంటే మీకు అంత ప్రేమ ఎందుకు? 10 ఏళ్లు నేను సీఎంను అని చెబుతున్నావు. దివంగత రాజశేఖర్‌రెడ్డి కూడా అలా చెప్పుకోలేదు' అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీల్డ్ కవర్ సీఎంలే ఉంటారని తెలియదా? అని ప్రశ్నించారు. రేవూరితో ఇప్పుడే రాజీనామా చేయించి మళ్లీ గెలిపించాలని సవాల్ విసిరారు. తమ కుటుంబం నుంచి ఒకరు పోటీ చేస్తారని, ఎవరు గెలుస్తారో చూద్దామని అన్నారు. ఈసారి ఎమ్మెల్యే తానే అవుతానని, 20 ఏళ్లు కొనసాగుతానని సుస్మిత ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానన్నారు. పరకాలలో అనుకోకుండా ఎన్నికలు కూడా రావచ్చునేమోనన్నారు. రేవూరి తమ సహకారంతోనే గెలిచారన్న విషయాన్ని మరిచిపోయారని విమర్శించారు.


## అరుణాచల్‌లో చైనా దురాక్రమణ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 19: మీడియా టుడే**
భారత భూభాగంలోకి చైనా చొచ్చుకొచ్చిందన్న వార్తలు మరోసారి సంచలనం సృష్టిస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో చైనా సైన్యం తిష్టవేసిందని స్థానికులేగాక స్వయంగా ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మిత్రపక్షమైన 'అరుణాచల్ ప్రదేశ్ పీపుల్స్ పార్టీ' చెబుతుండగా.. కేంద్ర మంత్రి కిరెణ్ రిజిజు మాత్రం అలాంటిదేమీ లేదని పాతమాటనే పునరుద్ఘాటిస్తున్నారు. ఇంతకూ ఈ ఈశాన్య రాష్ట్రంలో ఏం జరుగుతోందన్న ఆసక్తి నెలకొంది. బీజేపీ సారథ్యంలోని నార్త్‌ఈస్ట్ డెమొక్రటిక్ అలయెన్స్‌లో కీలక భాగస్వామి అయిన అరుణాచల్ ప్రదేశ్ పీపుల్స్ పార్టీ ఇటీవల నలుగురు సభ్యులతో ఓ నిజ నిర్ధారణ బృందాన్ని నియమిం చింది. ఈ బృందం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించి, చైనా దురాక్రమణ నిజమేనా అన్నదానిపై అధ్య యనం జరిపింది. దీంట్లో వెల్లడైన అంశాలను ఆ పార్టీ ఉపాధ్యక్షుడు కలింగ్ జెరాంగ్ వెల్లడించారు. 2023లో చైనాతో తిరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న అనంతరం 'షెరా 5' అనే పెట్రోలింగ్ పాయింట్‌ను భారత సైన్యం పూర్తిగా వదిలేసిందని స్థానికులు తెలియజేశారని జెరాంగ్ పేర్కొన్నారు. చైనా దురాక్రమణ కారణంగా.. తరతరాలుగా తాము వేట కోసం వినియోగిస్తున్న భూములను కోల్పోయామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ ఆక్రమణలు ఇప్పటికిప్పుడు జరిగినవి కావని, ఏళ్లుగా ఓ క్రమపద్ధతిలో జరుగుతున్నాయని, వీటిని కేంద్రం గానీ, రాష్ట్ర ప్రభుత్వంగానీ పట్టించుకోవటం లేదని విమర్శించారు. నాహ్ సంక్షేమ సంఘం కూడా గత నెల.. రాష్ట్ర ప్రభుత్వానికి ఓ లేఖ రాసింది. చైనా ఆక్రమణ అంతకంతకూ పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు, చైనా అరుణాచల్ ప్రదేశ్‌లో ఏకంగా 60 కి.మీ.ల మేర ప్రాంతాన్ని ఆక్రమించిందని, ప్రధానంగా ఎగువ సుబన్‌సిరి జిల్లాలో ఈ ఆక్రమణలు చోటుచేసుకున్నాయని వార్తలు వెలువడ్డాయి.

# పాకిస్తాన్‌కు బలూచిస్తాన్ గణతంత్ర రాజ్యం హెచ్చరిక

### బలూచ్ భూభాగం నుండి అన్ని బలగాలను వెంటనే ఉపసంహరించుకోండి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 19:**



The Republic of Balochistan

Republic of Balochistan Ultimatum to Pakistan: Pull Back All Forces from Baloch Soil Now

19 August, 2026

The Republic of Balochistan once again reminds all Pakistani forces to leave Balochistan, because as an independent country, Balochistan possesses every legal and moral justification to take legal action against Pakistan's external and invading forces.

The Pakistani army is illegally stationed in Balochistan and is looting its resources and minerals at gunpoint, while continuously posing a threat to the lives, property, businesses, honour and peace of the citizens of Balochistan. Applying the laws prevalent in the international community on its own soil, Balochistan regards the Pakistani army as an invader and in violation of Balochistan's immigration laws, and therefore declares the presence of all Pakistani forces illegal.

Balochistan urges the international community that, after declaring the independence of Balochistan, it should recognise it as an independent country and take emergency measures to send back to Punjab the Pakistani forces that are violating Balochistan's defence, security, protection of minerals, border security, land, sea and airspace.

The Republic of Balochistan issues orders to the non-Baloch Pakistanis residing in Balochistan who are employed in the army, FC, police and other institutions, as well as to Pakistan's air and naval forces, that they must hand over all weapons, warplanes, helicopters, tanks, heavy artillery, naval vessels and military equipment belonging to Balochistan to the Baloch forces of Balochistan and return empty-handed to Punjab, because the entire aforementioned equipment was purchased with Balochistan's money. Just as in 1947 Britain, upon leaving India, handed over all military weapons and war equipment to India and returned empty-handed to Britain; just as in 1971, after losing the war in Bangladesh, Pakistan handed over the naval, air and land forces and war equipment there to the forces of Bangladesh; just as the Soviet Union left behind its weapons and military equipment when withdrawing from Afghanistan; and just as in 2025 the United States and NATO left behind eight billion dollars' worth of weapons and war equipment in Afghanistan upon their withdrawal; in exactly the same manner the occupying forces of Pakistan must now clearly announce the date and deadline of their withdrawal from Balochistan, and they will not be permitted to take even a single bullet while leaving Balochistan.

Pakistan is also well aware that it has already lost the ground war in the Republic of Balochistan. Therefore, just as after the massacre of three million Bengalis in 1971 they were seeking an escape route by surrendering, similarly after the massacre of hundreds of thousands of people in Balochistan, Pakistan will find no escape route. The people of Balochistan do not forget their revenge; hence it is better for Pakistan to withdraw its forces from Balochistan rather than commit further massacres of innocent Baloch citizens, because Pakistan is fighting a futile war in Balochistan whose end is Pakistan's defeat. And if there is even one wise person in Pakistan, he should read the writing on the wall: Balochistan is now an independent country, and Pakistan's safety lies only in recognising this country.

THE REPUBLIC OF BALOCHISTAN

బలూచిస్తాన్‌ను విడిచిపెట్టాలని బలూచిస్తాన్ గణతంత్ర రాజ్యం మరోసారి పాకిస్తానీ బలగాలన్నింటినీ గుర్తుచేస్తోంది. ఎందుకంటే, ఒక స్వతంత్ర దేశంగా, పాకిస్తాన్ యొక్క బాహ్య మరియు దురాక్రమణ శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి బలూచిస్తాన్‌కు అన్ని చట్టపరమైన మరియు నైతిక సమర్థనలు ఉన్నాయి.పాకిస్తానీ సైన్యం బలూచిస్తాన్‌లో చట్టవిరుద్ధంగా మోహరించి, తుపాకీతో బెదిరించి దాని వనరులను, ఖనిజాలను దోచుకుంటోంది. అదే సమయంలో, బలూచిస్తాన్ పౌరుల ప్రాణాలకు, ఆస్తులకు, వ్యాపారాలకు, గౌరవానికి మరియు శాంతికి నిరంతరం ముప్పు కలిగిస్తోంది. అంతర్జాతీయ సమాజంలో అమలులో ఉన్న చట్టాలను తమ సొంత గడ్డపై వర్తింపజేస్తూ, బలూచిస్తాన్ పాకిస్తానీ సైన్యాన్ని ఒక దురాక్రమణదారుగా మరియు బలూచిస్తాన్ వలస చట్టాలను ఉల్లంఘించిన వారిగా పరిగణిస్తుంది. అందువల్ల, పాకిస్తానీ బలగాల ఉనికి అంతా చట్టవిరుద్ధమని ప్రకటిస్తోంది.బలూచిస్తాన్ స్వాతంత్ర్యం ప్రకటించుకున్న తర్వాత, దానిని ఒక స్వతంత్ర దేశంగా గుర్తించి, బలూచిస్తాన్ రక్షణ, భద్రత, ఖనిజాల పరిరక్షణ, సరిహద్దు భద్రత, భూ, సముద్ర మరియు గగనతల భద్రతను ఉల్లంఘిస్తున్న పాకిస్తానీ బలగాలను పంజాబ్‌కు తిరిగి పంపించడానికి అత్యవసర చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని బలూచిస్తాన్ కోరుతోంది. బలూచిస్తాన్‌లో నివసిస్తూ, సైన్యం, ఎఫ్‌సి, పోలీసు మరియు ఇతర సంస్థలలో, అలాగే పాకిస్తాన్ వాయు మరియు నావికా దళాలలో పనిచేస్తున్న బలూచ్-యేతర పాకిస్తానీలకు బలూచిస్తాన్ రిపబ్లిక్ ఆదేశాలు జారీ చేస్తోంది. వారు బలూచిస్తాన్‌కు చెందిన అన్ని ఆయుధాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, ట్యాంకులు, భారీ ఫిరంగులు, నౌకాదళ నౌకలు మరియు సైనిక సామగ్రిని బలూచిస్తాన్‌లోని బలూచ్ బలగాలకు అప్పగించి, ఒట్టి చేతులతో పంజాబ్‌కు తిరిగి వెళ్ళాలి. ఎందుకంటే, పైన పేర్కొన్న సామగ్రి అంతా బలూచిస్తాన్ డబ్బుతోనే కొనుగోలు చేయబడింది. సరిగ్గా 1947లో బ్రిటన్, భారతదేశాన్ని విడిచిపెట్టినప్పుడు, అన్ని సైనిక ఆయుధాలు మరియు యుద్ధ సామగ్రిని భారతదేశానికి అప్పగించి, ఒట్టి చేతులతో బ్రిటన్‌కు తిరిగి వెళ్ళినట్లే; 1971లో బంగ్లాదేశ్‌లో యుద్ధంలో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ అక్కడి నౌకాదళ, వాయు, భూతల దళాలను మరియు యుద్ధ సామగ్రిని బంగ్లాదేశ్ దళాలకు అప్పగించినట్లే; సోవియట్ యూనియన్ ఆఫ్ఘనిస్తాన్ నుండి వైదొలగేటప్పుడు తన ఆయుధాలను మరియు సైనిక సామగ్రిని అక్కడే వదిలిపెట్టినట్లే; మరియు 2025లో యునైటెడ్ స్టేట్స్ మరియు నాటో తమ ఉపసంహరణ సమయంలో ఆఫ్ఘనిస్తాన్‌లో ఎనిమిది బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను మరియు యుద్ధ సామగ్రిని వదిలిపెట్టినట్లే; అదే విధంగా పాకిస్తాన్ ఆక్రమణ దళాలు ఇప్పుడు బలూచిస్తాన్ నుండి తమ ఉపసంహరణ తేదీని మరియు గడువును స్పష్టంగా ప్రకటించాలి, మరియు బలూచిస్తాన్ విడిచి వెళ్లేటప్పుడు వారిని ఒక్క తూటా కూడా తగలనివ్వరు.బలూచిస్తాన్ గణతంత్ర రాజ్యంలో భూ యుద్ధంలో తాము ఇప్పటికే ఓడిపోయామని పాకిస్తాన్‌కు కూడా బాగా తెలుసు. అందువల్ల, 1971లో మూడు మిలియన్ల బెంగాలీల ఊచకోత తర్వాత వారు లొంగిపోయి తప్పించుకోవడానికి మార్గం వెతికినట్లే, అదేవిధంగా బలూచిస్తాన్‌లో లక్షలాది మంది ప్రజల ఊచకోత తర్వాత పాకిస్తాన్‌కు తప్పించుకునే మార్గం దొరకదు. బలూచిస్తాన్ ప్రజలు తమ ప్రతీకారాన్ని మరచిపోలేదు; అందువల్ల అమాయక బలూచ్ పౌరులపై మరిన్ని ఊచకోతలు జరపడం కంటే, బలూచిస్తాన్ నుండి తన బలగాలను ఉపసంహరించుకోవడమే పాకిస్తాన్‌కు మంచిది. ఎందుకంటే, బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ చేస్తున్నది ఒక వ్యర్థమైన యుద్ధం, దాని అంతం పాకిస్తాన్ ఓటమే. పాకిస్తాన్‌లో ఒక్క వివేకి అయినా ఉంటే, అతను రాబోయే ప్రమాదాన్ని గ్రహించాలి: బలూచిస్తాన్ ఇప్పుడు ఒక స్వతంత్ర దేశం, మరియు ఈ దేశాన్ని గుర్తించడంలోనే పాకిస్తాన్ భద్రత ఉంది.

# మహిళ హత్యను చేదించిన పోలీసులు

### భూమికోసం వివాదంతో మహిళ దారుణ హత్య నిధులు అరెస్టు

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19):**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం ఇప్పల తండాలో జరిగిన మహిళా అధ్యక్షులు పోలీసులు చేదించారు. కౌవులు విషయంలో ఏర్పడిన విభేదాలు కారణమని పోలీసులు వెల్లడించారు.ఈ కేసులో మృతురాలు బంధువైన పెద్దవత్ బీరమ్మ అలియాస్ హిరి స్నేహితురాలుగా గుర్తించి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పల తాండాకు చెందిన (43) ఏళ్ల ఆగస్టు 15 రాత్రి ఆమె ఇంట్లోనే హత్య చేశారు భూమిలో తనకు వాటా ఇవ్వడం లేదని కాలు కూడా ఇవ్వలేదన్న కోపంతో హిరమ్మ మృతురాలి హత్య కు కుట్ర చేసినట్లు పోలీసులు తెలిపారు. హత్య జరిగిన రాత్రి మృతురాలి ఇంటికి వెళ్లి సారాయి తాగుదాం అని చెప్పి ఆమెను నిద్ర లేపినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం మృతురాలు తిరిగి నిద్రలోకి వెళ్లిన తర్వాత కత్తితో గొంతు కోసం అనంతరం మృతురాలి వద్ద ఉన్న వెండి కడియాలు, కాళ్ళ గొలుసులు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. హత్య అనంతరం వెండి ఆభరణాలను నిందితురాలు తన ఇంట్లో దాచినట్టు పోలీసులు చెప్పారు. వెండి కడియాలు, కాళ్ల గొలుసులను, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందిత రాలిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచే రిమాండ్కు తరలించినట్లు బిజినేపల్లి పోలీసులు తెలిపారు. నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మీడియాకు కేసు వివరాలను వెల్లడించారు.





కేసు చేదించడంలో సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై శంషుద్దీన్, కానిస్టేబుల్ రమేష్, భీముడు తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# ప్రజా సాంస్కృతిక కళావేదిక ఏర్పాటు

### లౌకిక, ప్రజాస్వామ్యపరిరక్షణ -సాంఘిక దురాచారాలు, కుల వివక్షత

### సామ్రాజ్య వాద ఆదిపత్యంపై -ప్రజా చైతన్యం చేయడమే వేదిక లక్ష్యం

### జిల్లా కన్వీనర్ ఈర్లపల్లి ముత్యాలు





**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యం చేయడమే వేదిక లక్ష్యమనిమతోన్మాద బావ జలానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రజా సంస్కృతిక కళావేదిక జిల్లా కన్వీనర్ ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. బుధవారం రోజున భువనగిరి పట్టణంలోని తీరందాసు గోపి విజ్ఞాన కేంద్రంలో భువనగిరి జిల్లా అభ్యుదయ సంస్కృతిక కళావేదిక సన్నాక సమావేశం మామిడాల బాల మల్లేష్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఈ సమావేశంలో ప్రజాసంస్కృతిక కళావేదిక జిల్లా కన్వీనర్ ఈర్లపల్లి ముత్యాల మాట్లాడుతూ ప్రపంచ దేశాల మీద అమెరికా తన ఆధిపత్యాన్ని చలాయిస్తూ ప్రపంచాన్ని మొత్తాన్ని తన గుప్పట్లో పెట్టుకోవాలని ఉద్దేశంతో దేశాల మధ్య యుద్ధాలు చేయిస్తున్నది, యుద్దాల వల్ల ప్రజలపై అధిక భారాలు పడుతుంది, పెట్రోల్, డీజిల్, ఆయిల్ దొరకక సామాన్యమైనటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యుద్ధం వద్దు శాంతి ముద్దుతో ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక భారతదేశాన్ని హిందూ దేశంగా చేయాలని ప్రయత్నం చేస్తున్నది. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉండి, దేశంలో అనేక కులాలు మతాలు ఉన్నాయి. బిజెపి ప్రభుత్వం ఒకే భాష ఒకే మతం ఉండాలనే ప్రయత్నం చేస్తుంది. బిజెపి అధికారం వచ్చిన తర్వాత సామాన్యమైనటువంటి ప్రజల పైన అధిక భారాలు మోపుతా ఉన్నది పెట్రోలు డీజీలు ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు.ఈ ప్రభుత్వం సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నది. కావున ప్రజలందరూ ఈ మతోన్మాద భావ బావజలానికి వ్యతిరేకంగా పోరాడాలని , సామాజిక అతివేతకు వ్యతిరేకంగా పోరాడాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పైన సామాజిక రాజకీయ సాంస్కృతికంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. దేశంలో విదేశీ సంస్కృతి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నది.మన సంస్కృతిని మన సంప్రదాయాలను కలరాస్తా ఉన్నది.సమాజంలో పేచ్చరిల్లుతున్న మతోన్మాద భావజాలం మూఢత్వం, అంద విశ్వాసాలు, సామాజిక అణిచివేతతో పాటు ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తున్న సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ప్రశ్నించే ఉద్దేశంతోటే ఈ వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్గా ఈర్లపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా చెక్క వెంకటేశం, కార్యదర్శి మామిడాల బాల మల్లేష్, కోశాధికారి కళ్యాణి, ఆర్గనైజర్ సభ్యులుగా జన్ని వెన్నెల, రాజ్ కుమార్, మల్లేష్, మహేష్, నారి మల్లేష్, పంగ రవి, భాస్కర్ నాయక్, గడ్డం పాండురంగం, ఎదురుగట్ల యాదగిరి, జిట్ట భాస్కర్ రెడ్డి, దేశపాక రవి,గంటేపాక శివకుమార్, గౌరవ సలహాదారులుగా మల్లారెడ్డి, శీలం స్వామి, శ్రీనివాస చారి, ఎన్నికైనారు.

## కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ కార్యక్రమం

**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల (గౌడన్నల) రక్షణ కోసం అందిస్తున్న 'కాటమయ్య రక్షణ కవచం' (సేఫ్టీ మోకులు) పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గీత కార్మికులకు రక్షణ కవచాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్, మండల నాయకులు నాగుల ఆనంద్ యాదవ్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్, ఎన్ఎస్యూఐ నాయకులు దిగోజు భరత్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మండల గీత కార్మికులు పాల్గొన్నారు.

## విలేఖరులతో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాటామంతీ

**చిలుకూరు ఆగస్టు19 మీడియా టుడే-:**





కోదాడ నియోజకవర్గంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండల విలేఖరులతో మర్యాదపూర్వకంగా కలిసి వారితో ముఖాముఖీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మీడియా కీలక పాత్ర పోషిస్తుందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో విలేఖరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక విలేఖరులు ఆంజనేయులు,కృష్ణ మూర్తి, వంశీకృష్ణ, షేక్ మీరా,విరబాబు,వెంకన్న గౌడ్, సైదులు,అమరగాని కృష్ణ పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి పుస్తక పఠనం అలవర్చుకోవాలి

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19):**



గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ యువతకు సూచించారు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు పుస్తకమె నేస్తం, పుస్తక పఠానమే ప్రగతికి సోపానం అంటారని,మరి నేడు పోటీ పరీక్షల రణరంగంలో గెలుపు తీరాలకు చేరాలంటే కేవలం చదవడం మాత్రమే సరిపోతుందా..? ప్రభుత్వ ఉద్యోగాల సాధన ధ్యేయంగా శ్రమిస్తున్న నిరుద్యోగ యువతకు జిల్లా గ్రంథాలయాలు ఏ విధంగా అక్షర వేదికలవుతున్నాయని నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగి చేసిన ఆకస్మిక తనికి వెనక అసలు లక్ష్యం ఏమిటి యువత విజయం కోసం యంత్రంగా అందిస్తున్న అద్భుత వసతుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని యువత కోసం సూచించారు.

## ఆపదలో అండగా యువ ఆపదమిత్ర



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 19):**

కేంద్ర ప్రభుత్వం యువ ఆపద మిత్ర పథకం ద్వారా యువతకు విపత్తు నిర్వహణలో శిక్షణ తో పాటు ఐదు లక్షల జీవిత బీమా కల్పిస్తుంది. దేశంలో ఎక్కడైనా ఎప్పుడైనా అనుకోని విపత్తులు సంభవించినప్పుడు క్షణాల వ్యవధిలో స్పందించి. ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం యువతను భాగస్వామ్యం చేస్తోంది. అందులో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ సైన్స్ పీజీ కళాశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర పథకంపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి స్కౌట్ మాస్టర్ సురేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై యువతకు దిశా, నిర్దేశం చేశారు.

## ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం

**మీడియా టుడే,ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బుధవారం రోజు మండల ఫోటో అండ్ వీడియోగ్రఫి సంఘం అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, జిల్లా కార్యదర్శి గజరాజు కాశీనాథ్, 7వ వార్డు మెంబర్ బూడిద శేఖర్,రంగ పరుశురాం,వంగరి మహాబుషి,కోల నరేష్ ,చిత్తర్ల అనిల్,వేముల నవీన్,కోల సాయిఅఖిల్,కటేకోల ప్రవీణ్ , కటేకోల పవన్,ఉగ్గే ప్రమోద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్వాతి జన్మ నక్షత్రం సందర్భంగా యాదాద్రిలో గిరిప్రదక్షిణ- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి స్వాతి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ అధికారులు ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. వేకువజామున ఆలయ ముఖ మండపంలో అర్చకులు శతఘటాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,ఆలయ ఈవో భవాని శంకర్ తో కలిసి గిరిప్రదక్షిణను ప్రారంభించారు. స్వాతి జన్మ నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణలో వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గోవింద నామస్మరణలు, భక్తుల ఆధ్యాత్మిక సందడితో యాదగిరిగుట్ట పరిసరాలు మార్మోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణానికి శంకుస్థాపన

**మీడియా టుడే,ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. ఆలేరు అండర్ పాస్ చౌరస్తాను. తెలంగాణ అమరవీరుల చౌరస్తాగా నామకరణం చేయనున్నట్లు తెలిపారు.

## గంధమల్లలో మృతురాలి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో మృతురాలు బునారి సుశీల కుటుంబాన్ని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గజం వంశీకుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జింకల ఎల్లేష్ యాదవ్, వార్డు మెంబర్ శాగర్ల ఎల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీశైలం, సీనియర్ నాయకులు శాగర్ల బిక్షపతి, మాడిశెట్టి మహేందర్, వలబోజు అంజనేయులు, గడీల ఎల్లేష్,కదవేరుగు కనకయ్య,సీపీఐ సత్యనారాయణ,కలకుంట్ల వీరయ్య, సత్యనారాయణ, యూత్ విభాగం అధ్యక్షులు సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పాము కాటు ఘటనలపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కానాయిపల్లి ఆర్‌అండ్‌ఆర్**

**కేంద్రంలో సమస్యలను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 19**

పాము కాటుకు గురైన వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించి, జిల్లాలో పాము కాటు కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వైద్యాధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పలు అంశాలపై వైద్య అధికారులతో సమీక్షించారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలో యాంటీ స్నేక్ వెనం(పాము కాటు మందు), కుక్క కాటు మందుల లభ్యత, నిల్వలను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని పాము కాటు కేసులకు మందులను వినియోగించారు, వాటి వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల మదనాపూర్ మండలంలో జరిగిన పాము కాటు ఘటనపై వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వ్యక్తి ఆసుపత్రికి వచ్చిన వెంటనే పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన మేరకు పాము కాటు మందు అందిస్తూ సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పాము, కుక్క కాటు మందుల లభ్యత, నిల్వలు, వినియోగంపై సమగ్ర నివేదికను సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పాము కాటు ఘటనల్లో నిర్లక్ష్యం కారణంగా ప్రాణనష్టం జరగకుండా వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో గర్భిణులకు అందుతున్న వైద్య సేవలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి గర్భిణికి హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించి రక్తహీనత ఉన్న వారిని గుర్తించాలని ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులకు అవసరమైన మందులు, మెరుగైన వైద్యం అందిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి కి వచ్చిన గర్భిణి పార్వతితో కలెక్టర్ మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.కానాయిపల్లి ఆర్ అండ్ ఆర్ కేంద్రంలో సమస్యల పరిష్కారానికి చర్యలు కానాయిపల్లి ఆర్ అండ్ ఆర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కేంద్రంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానికులు లెవలింగ్ పనులు, వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.లెవలింగ్ పనులను నాణ్యతా ప్రమాణాలతో సక్రమంగా పూర్తి చేయాలని, వర్షపు నీరు నిలిచిపోకుండా సక్రమంగా ప్రవహించేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఆర్ అండ్ ఆర్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి కొత్తకోటలోని జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల్లో ఫిజిక్స్, ఇంగ్లీష్, గణితంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని కూడా ఆరా తీశారు.ఫిజిక్స్, ఇంగ్లీష్, గణితంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రత్యేక తరగతులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఎంఈఓ నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటి పారుదల శాఖ అధికారులు డిప్యూటీ సీ ఈ వెంకట్ రెడ్డి, ఎస్ ఈ చంద్రశేఖర్, జడ్పీ సీఈవో యాదయ్య, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్, కానాయి పల్లి సర్పంచ్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ప్రచురణ ప్రతులు అందజేసిన**

**ఆర్డీఓ, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జు=హా) కె. కృష్ణవేణి.**



**ములుగు జిల్లా ఆగస్టు19(మీడియా టుడే)**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎ×=-2026)లో భాగంగా 01-10-2026 అర్హత తేదీగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జు=హా) కె. కృష్ణవేణి అన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపడుతున్న ఎ×=-2026 (Special Intensive Revision) ప్రక్రియలో భాగంగా 109-ములుగు (ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జు=హా) కె. కృష్ణవేణి బుధవారం ములుగు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ (ఎజ) హాల్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎ×=-2026కు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాను 17.08.2026న ప్రచురించినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రతిని 109-ములుగు (ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పరిశీలించి, అర్హత కలిగిన ఓటర్ల పేర్లు సక్రమంగా నమోదయ్యాయా, ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు అవసరమా అనే అంశాలను పరిశీలించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.అన్‌మ్యాప్డ్ ఓటర్లు మరియు అనామలీస్ ఎ×=-2026 ప్రక్రియలో భాగంగా 109-ములుగు (ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గంలో 11,308 మంది Unmapped Electors (అన్‌మ్యాప్డ్ ఓటర్లు) ఉన్నట్లు సమావేశంలో వివరించారు. అదేవిధంగా 30,465 Anomalies (అనామలీస్) గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండింటిని కలిపి మొత్తం 41,773 కేసులు/ఎంట్రీలు ఉన్నట్లు సమావేశంలో వివరించారు.అన్‌మ్యాప్డ్ ఓటర్లు మరియు అనామలీస్‌కు సంబంధించిన వివరాలను సంబంధిత రికార్డులతో పరిశీలించి, అవసరమైన ధృవీకరణ చర్యలు చేపట్టాలని ERO/AERO\T, BLOలు మరియు సంబంధిత సిబ్బందికి సూచించినట్లు తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే ఓటరు జాబితాలోని వివరాలు ఖచ్చితంగా ఉండేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.అలాగే ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు మరియు ఓటరు వివరాల సవరణకు సంబంధించిన ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. నిర్ణయించిన గడువులోపు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను సమర్పించాలని సూచించారు.అనంతరం 109-ములుగు (ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో పాల్గొని, డ్రాఫ్ట్ ఓటరు జాబితా,Un mapped Electors, Anomalies తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (AERO) ఎన్. విజయ భాస్కర్, సూపరింటెండెంట్ సలీమ్, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్నికలు) నితీష్, డిప్యూటీ తహసీల్దార్ (ములుగు) సతీష్ తదితరులు పాల్గొన్నారు.శ4:10 జూఎ, 19/8/2026ర ం91 95058 90747: మున్సిపాలిటీలో బుల్లెట్ ట్రైన్‌పై తీర్మానం చేయాలని అఖిలపక్షాల వినతి.సూర్యాపేట, ఆగస్టు 19 (మీడియా టుడే) : కేంద్ర ప్రభుత్వం తొలుత ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ప్రకారం శంషాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా అమరావతి, చెన్నై వరకు రైలు వెళ్లే ప్రతిపాదనను కొనసాగించాలని కోరుతూ బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదితకు వినతిపత్రం అందజేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు అలైన్‌మెంట్లలో సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేలా ప్రతిపాదనలు ఉన్నాయని అఖిలపక్ష నాయకులు తెలిపారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం అలైన్‌మెంట్‌లో మార్పులు చేయడానికి ప్రయత్నిస్తే సూర్యాపేటకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.తొలుత ప్రకటించిన అలైన్‌మెంట్ ప్రకారమే బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేలా మున్సిపాలిటీలో ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత మాట్లాడుతూ, సూర్యాపేట వర్తక, వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందాలంటే బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లడం సమంజసమని అన్నారు. మున్సిపల్ సభ్యుల అనుమతితో తీర్మానం చేసి, బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, కమిటీ కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి, కుంట్ల ధర్మార్జున్, మండాది డేవిడ్ కుమార్, జీడి బిక్షం, కర్ణాటి కిషన్, కొత్తపల్లి శివకుమార్ రేణుక, పేర్ల నాగయ్య, బూర వెంకటేశ్వర్లు, వీరేంద్ర, నేరెళ్ల మధు, ఎర్ర అఖిల్, భయ్యా మల్లికార్జున్, సట్టు నాగయ్య, సాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా ఆగస్టు19(మీడియా టుడే)**

మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కార్యాలయశీలో జిల్లా నిర్భయ ఫండ్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్భయ ఫండ్ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ గా "మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు" - ములుగు జిల్లాలో మహిళలు మరియు బాలికలు సురక్షితంగా, మరింత అనుకూలంగా జీవించడానికి, పని చేయడానికి, చదువుకోవడానికి, ప్రయాణించడానికి, రోజువారి కార్యక్రమాలు స్వేచ్ఛగా పాల్గొనడానికి వీలు కల్పించే మహిళా-స్నేహపూర్వక పట్టణ ప్రదేశాలను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం అని అన్నారు.మహిళలు, బాలికలు భద్రత, రవాణా, ప్రజా ప్రదేశాలు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, నిర్ణయాధికారం వంటి అంశాలకు సంబంధించి తరచుగా ఎదుర్కొనే సవాళ్లను ఈ ప్రాజెక్ట్ గుర్తిస్తుందని తెలిపారు.ములుగు జిల్లాలో మహిళలు బాలికలకు సురక్షితమైనటువంటి నగరాలుగా తీర్చిదిద్దడం కొరకు సమన్వత సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, మహిళల రక్షణకు ప్రాధాన్యత నిచ్చినటువంటి అంశాలను దాంట్లో రూపొందించాలని తెలపడం జరిగింది. ఈ పైలట్ చొరవ ద్వారా, స్థానిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలు, పౌర సంఘాలు మరియు ఇతర వాటాదారులు కలిసి పని చేసి, మహిళలు మరియు బాలికలు ఎదుర్కొంటున్న అడ్డంకులను గుర్తించి, ఆచరణాత్మకంగా, స్థానికంగా సంబంధిత పరిష్కారాలను అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రధానంగా ప్రజా మౌలిక సదుపాయాలు, భద్రతా యంత్రాంగాలు, అందుబాటు, అవగాహన, పట్టణ ప్రణాళిక మరియు పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం మొదలైన అంశాలు మహిళల నైపుణ్యాన్ని పెంచుతాయని అన్నారు.ఈ సందర్భంగా కమిటీ జిల్లాలోని మహిళలు బాలికల సురక్షిత అవసరాలను గుర్తించి వాటిపైన ప్రాణాళికలు ప్రతిపాదనలను తయారు చేయడం జరిగింది. ఇట్టి



ప్రణాళికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని ప్రభుత్వ అనుమతితో తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమలో జిల్లా సంక్షేమ అధికారి- ఈపీ. ప్రేమలత, కిషోర్ కుమార్ డీఎస్పీ, ఠాకూర్ ఈశ్వర్ సింగ్- జిల్లా రవాణా అధికారి, సంపత్- మున్సిపల్ కమిషనర్ ములుగు, సూర్య కిరణ్- టూరిజం అసిస్టెంట్ మేనేజర్, రమాదేవి- డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, లావణ్య- సెంటర్ అడ్మిన్ సఖి కేంద్రం, జె ఓంకార్- జిల్లా బాలల పరిరక్షణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో బుల్లెట్ ట్రైన్‌పై తీర్మానం చేయాలని అఖిలపక్షాల వినతి



**సూర్యాపేట, ఆగస్టు 19 (మీడియా టుడే) :**

కేంద్ర ప్రభుత్వం తొలుత ప్రకటించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ప్రకారం శంషాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా అమరావతి, చెన్నై వరకు రైలు వెళ్లే ప్రతిపాదనను కొనసాగించాలని కోరుతూ బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదితకు వినతిపత్రం అందజేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు అలైన్‌మెంట్లలో సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేలా ప్రతిపాదనలు ఉన్నాయని అఖిలపక్ష నాయకులు తెలిపారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం అలైన్‌మెంట్‌లో మార్పులు చేయడానికి ప్రయత్నిస్తే సూర్యాపేటకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.తొలుత ప్రకటించిన అలైన్‌మెంట్ ప్రకారమే బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేలా మున్సిపాలిటీలో ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత మాట్లాడుతూ, సూర్యాపేట వర్తక, వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందాలంటే బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లడం సమంజసమని అన్నారు. మున్సిపల్ సభ్యుల అనుమతితో తీర్మానం చేసి, బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, కమిటీ కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి, కుంట్ల ధర్మార్జున్, మండాది డేవిడ్ కుమార్, జీడి బిక్షం, కర్ణాటి కిషన్, కొత్తపల్లి శివకుమార్ రేణుక, పేర్ల నాగయ్య, బూర వెంకటేశ్వర్లు, వీరేంద్ర, నేరెళ్ల మధు, ఎర్ర అఖిల్, భయ్యా మల్లికార్జున్, సట్టు నాగయ్య, సాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల లేమి

**బాత్రూంలో నీళ్ల కొరత, దుర్వాసన - గత నాలుగు రోజులుగా సరిగ్గా పనిచేయని ఫ్యాన్లు..**

**వర్షాలకు అధికమవుతున్న దోమలు... అవస్థలు పడుతున్న రోగులు.- అధికారులు దృష్టిసరించాలంటూ ఉన్న పట్టణ ప్రజలు...**

**వైద్యుడు అయిన ఎమ్మెల్యేనే చొరవ తీసుకోవాలి...**





**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 19**

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి కి ప్రతినిత్యం వందల సంఖ్యలో పట్టణం నుండే కాకుండా చుట్టుపక్కల మండలల నుండి కూడా రోగులు వస్తుంటారు. ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన వైద్యం సకాలంలో అందుతుందని ఆశతో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందుతుంది..కానీ సరైన సౌకర్యాలు లేకపోవడంతో రోగులు మరియు వారితో వచ్చిన వారి బంధువులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు .రోగులకు కనీసం నీటి సదుపాయం కూడా బాత్రూంలో లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి ఎదురయింది.రోగుల కోసం కేటాయించిన, సాధారణ గదులలో కనీసం ఫ్యాన్లు కూడా తిరగడం లేదని, ఏ బాత్రూం చూసిన దుర్వాసనతో నిండి ఉందని, గోడలపై ఉమ్మివేసిన మరకలు చూడడానికి కంపరంగా ఉన్నదని అసలు అధికారులు పట్టించుకోవడంలేదని వ్యాధితో బాధపడుతున్న మేము ఇంకా ఆసుపత్రి నిర్వహణ లోపాల వల్ల కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు, అసలే వర్షాకాలం ఫ్యాన్లు లేకపోవడం వలన దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి కనీసం దోమలను నివారించేందుకు కనీస జాగ్రత్తలు కూడా అధికారులు తీసుకోవడం లేదు..ఉదయం నాలుగు గంటల నుండి నీళ్లు లేవు.. రోగుల బంధువు..గత నాలుగు రోజులుగా ఆసుపత్రిలో ఫ్యాన్లు తిరగడం లేదని ఉదయం 4 గంటల నుండి నీరు అందుబాటులో లేకపోతే బాత్రూం కి వెళ్లడం కూడా కష్టంగా ఉంటుందని రోగితో వచ్చిన మేము రోగాల బారిన పడే ప్రమాదం ఉంది..తాగడానికి కూడా నీరు అందుబాటులో లేదు..ఇంత పెద్ద ఆసుపత్రిలో రోగులు మరియు రోగులతో వచ్చిన వారు కనీసం త్రాగడానికి కూడా మంచినీరు అందుబాటులో లేక బయట నుండి కొనుగోలు చేసుకుంటున్నామని , ఇంటి నుండి కూడా తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఉందని, కేవలం అన్నం ఇచ్చినంత మాత్రాన నీరు లేకపోతే దాన్ని ఎలా తింటామని రోగుల బంధువులు ప్రశ్నిస్తున్నారు...శుచి శుభ్రత లేని స్నానపు గదులు..ఆసుపత్రిలో ఏ స్నానపు గదిని (బాత్రూం) చూసిన శుభ్రత అనేది లేదని అందులో అడుగు పెట్టాలంటేనే ఇబ్బందిగా ఉందని, బాత్రూంలో దుర్వాసన భరించలేకపోతున్నామని అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని , అసలు ఉండడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోతున్నారు.నా భర్తకు బాగులేదని ఆసుపత్రిలో చేరితే నేను వైద్యం చేయించుకోవలసి వస్తుంది..ఆసుపత్రిలో ఫ్యాన్లు సరిగ్గా పనిచేయక బాత్రూంలో దుర్వాసన ఎక్కువగా వస్తుండడంతో దోమలు ఎక్కడపడితే అక్కడ ఉన్నాయి. నా భర్తకు ఆరోగ్యం బాగోలేదని ఆసుపత్రిలో చేరితే నాకు దోమ కుట్టడం వలన నా కాలికి గాయమైంది ఒక పెద్ద పండు తయారై నేను ఇబ్బంది ఎదుర్కొంటున్నాను..నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు..అయితే ఆసుపత్రిలో ఇంత సౌకర్యాల కొరత ఉన్న , నిర్వహణ లోపాలు ఉన్న కూడా వైద్యులు మాత్రం మంచి వైద్యం అందిస్తున్నారని సకాలంలో సరైన విధంగా స్పందిస్తూ రోగులకు వైద్యం అందిస్తున్నారని రోగుల బంధువులు అంటున్నారు..సాక్షాత్తు ఎమ్మెల్యేనే వైద్యుడు. ఇదిలా ఉంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వతహా వైద్యుడు కావడం వలన ఆసుపత్రిలో ప్రతి ఒక్కటి రోగులకు అందుబాటులో ఉండాలని ఆవరణలో అణువణువు శుభ్రంగా ఉండాలని ఎలాంటి సదుపాయాలు కావాలన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తానని గతంలో చెప్పడమే కాకుండా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.. ఆయన కృషి వల్లనే జగిత్యాలలో అంత పెద్ద మాత శిశు ఆసుపత్రి, మెడికల్ కళాశాల , డయాగ్నిక్ సెంటర్ లు ఏర్పడ్డా కూడా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ఇలా సౌకర్యాల కొరత, అపరిశుభ్రతల విషయం ఆయన దృష్టికి రాలేదని జగిత్యాల జిల్లా ప్రజలు
ఆయన దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు..

# అక్రమ కేసులకు భయపడం

**మేనిఫెస్టో హామీల అమలు వరకు పోరాడతాం**

**చిలుకూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పారెల్లి మహేష్**

**చిలుకూరు పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని డిమాండ్**

**బిజెపి మండల పార్టీ ప్రధాన ఎజెండా పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయడం**




**చిలుకూరు ఆగస్టు18 ( మీడియా టుడే):** 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఇటీవల పాత రేషన్ కార్డులను స్మార్ట్ రేషన్ కార్డులుగా మార్చడం మాత్రమే కాకుండా, కొత్తగా కుటుంబ యూనిట్లను పెంచాలని మహేష్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో వివాహం జరిగిన తర్వాత కొత్త కుటుంబాన్ని ప్రత్యేక యూనిట్‌గా గుర్తించి రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్నది కేవలం కాగితం ముక్క మాత్రమేనని, బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వం ఇచ్చేది ప్రతి కుటుంబానికి ఐదు కిలోల సన్నబియ్యం అని మీ ప్రభుత్వం కొత్త యూనిట్లకు కాగితం ముక్క ఇస్తే సన్న బియ్యం అందించేందుకు సిద్ధంగా ఉందని వాట్సాప్ గ్రూపులో చేసిన వ్యాఖ్యలకు ఆచార్యుల గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రశ్నించినందుకు కేసులు నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు. అలాంటి కేసులకు భయపడబోమని, ప్రజా సమస్యలపై రాజ్యాంగబద్ధంగా పోరాడుతామని తెలిపారు. ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన చివరి హామీని కూడా అమలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని మహేష్ అన్నారు. దేశ ప్రధానమంత్రి దేశ రక్షణ, దేశ సంక్షేమం కోసం చేస్తున్న కృషే తమకు బలం, ఆయుధమని పేర్కొన్నారు. మండలంలోని బీజేపీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. అదేవిధంగా, సుమారు కొంతకాలంగా అసంపూర్తిగా ఉన్న చిలుకూరు మండల పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల బీజేపీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్క ఫోటో వెయ్యి మాటల నిజాన్ని చూపించే శక్తి ఫోటో జర్నలిజానిదే జిల్లా ఎస్పీ

### సునిత రెడ్డి, ఐపీఎస్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి ఆగస్టు 19**

చరిత్రకు సజీవ సాక్ష్యాలు.. తరతరాలకు జ్ఞాపకాల వారధులు ఫోటోలు సృజనాత్మకతతో సమాజాన్ని చైతన్యపరిచే శక్తి ఫోటోగ్రఫీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిస్టులకు ఎస్పీ శుభాకాంక్షలుఒక్క ఫోటో వెయ్యి మాటల భావాన్ని చెబుతుంది ఒక క్షణాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలుపుతుంది.. ఒక తరానికి చెందిన చరిత్రను మరో తరానికి అందిస్తుంది. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎలాంటి అలంకరణ లేకుండా ప్రజల కళ్లముందుంచే శక్తి ఫోటో జర్నలిజానిదని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్ లతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఐపీఎస్., కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి ఫోటో జర్నలిస్టులకు శుభాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఒక్క ఫోటో వెయ్యి మాటలకు సమానం. ఒక క్షణాన్ని బంధించే కెమెరా.. ఆ క్షణాన్ని చరిత్రగా నిలబెట్టే శక్తిని కలిగి ఉంటుంది. సమాజంలో జరిగే ప్రతి సంఘటనకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తూ, నిజాన్ని ఎలాంటి భేషజం లేకుండా ప్రజల కళ్లముందుంచే శక్తివంతమైన మాధ్యమం ఫోటో జర్నలిజం ఫోటోగ్రఫీ కేవలం ఒక కళ మాత్రమే కాదు.. అది చరిత్రను భద్రపరిచే బాధ్యత, సమాజాన్ని ప్రతిబింబించే అద్దం, వాస్తవాలను వెలుగులోకి తెచ్చే ఆయుధం. మన సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక మార్పులు, ప్రజల జీవన విధానం, కీలక సంఘటనలు.. ఇవన్నింటినీ భావితరాలకు అందించే సజీవ దస్తావేజులు ఛాయాచిత్రాలు. ఒక మంచి ఫోటోలో ఒక కథ ఉంటుంది.. ఒక భావోద్వేగం ఉంటుంది.. ఒక సందేశం ఉంటుంది.. ఒక చరిత్ర ఉంటుంది. ముఖ్యంగా ఫోటో జర్నలిస్టులు ప్రతికూల పరిస్థితుల్లోనూ సంఘటనలను ప్రజల ముందుకు తీసుకురావడంలో చేస్తున్న కృషి అభినందనీయం. సమాజానికి వాస్తవాలను చూపిస్తూ ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించడంలో వారి పాత్ర ఎంతో కీలకం. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిస్టులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ కెమెరా ఎల్లప్పుడూ నిజాన్ని బంధిస్తూ.. సమాజానికి స్ఫూర్తినిచ్చే చిత్రాలను ఆవిష్కరించాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్, వనపర్తి సీఐ, సుగంధ రత్నం, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, అన్ని పత్రికల ఫోటో జర్నలిస్టులు, రాము, బాలరాజు, యూసుఫ్ యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్, ఆంజనేయులు, జ్ఞానమూర్తి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తుత్త మాటలతోని ఇంకా ఎంతకాలం నమ్మించి నట్టేటముంచుతారు

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందించాలి**

**సకాలంలో బిల్లులు చెల్లించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అప్పుల ఊబిలోకి కూరుకుపోకుండా ఆదుకోవాలి**

**ఉన్న కాలువలకు నీరు ఇవ్వలేక కొత్త కాలువల ప్రకటనలా?**

**కోదాడ నియోజకవర్గంలో పద్మావతి రిటైల్ గా - నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో ఉత్తమ్ కుమార్ రెడ్డి హోల్ సేల్ గా కమిషన్ల దందా**

**ఉత్తం పద్మావతి కి రిబ్బన్ కటింగ్ కార్యక్రమాలు మరియు రీల్స్ మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజల సమస్యల పరిష్కారంపై ఎందుకు లేదు**

**మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**



**మోతే ఆగస్టు 19 (మీడియా టుడే)–:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న పేద లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే ఉచితంగా ఇసుక అందించాలని, ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులను సకాలంలో చెల్లించి పేదలను ఆర్థిక ఇబ్బందుల నుంచి ఆదుకోవాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మోతే మండలం మామిళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలు విషయంలో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటనలు చేయడానికే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో దళారులు, కాంట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా విక్రయించుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. పేదలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని, వారికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందుకోసం రెవెన్యూ లేదా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టోకెన్ విధానం అమలు చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా ఇసుక అందించాలని డిమాండ్ చేశారు. మోతే మండలం విభులాపురం గ్రామంలో 102 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టారని, అప్పులు చేసి నిర్మాణాలు కొనసాగిస్తున్నప్పటికీ బిల్లులు సకాలంలో అందకపోవడంతో వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం పేదల సమస్యలను పట్టించుకోకుండా కేవలం ప్రకటనలకు పరిమితం కావడం సరికాదన్నారు. ఉత్తం పద్మావతి కి రిబ్బన్ కటింగ్ కార్యక్రమాలు మరియు రీల్స్ మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజల సమస్యల పరిష్కారంపై ఎందుకు లేదని ప్రశ్నించారు. అదేవిధంగా మోతే మండలంలో 22ఎల్ కెనాల్ డిజిటలైజేషన్ పనుల పేరుతో రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలు చేసిందని, అయితే క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ముందుకు సాగడం లేదని, రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని చెబుతున్న ప్రభుత్వం, అందులో వాస్తవంగా ఎంత నిధులు విడుదల చేశారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. భూసేకరణ పూర్తయిందా? భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించారా? ప్రాజెక్టు పనులు ఎంతవరకు పూర్తయ్యాయి? అనే విషయాలపై ప్రభుత్వం, అధికారులు శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో భూములు కోల్పోయిన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరించి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉన్న కాలువలకు సక్రమంగా నీరు అందించలేని పరిస్థితిలో కొత్త కాలువలు తీసుకొస్తామని ఉత్తమ్ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని బొల్లం మల్లయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. ఉన్న కాలువలను మరమ్మతులు చేసి, వాటికి అవసరమైన నీటిని అందించడంపై దృష్టి పెట్టకుండా కొత్త ప్రాజెక్టులు, కొత్త కాలువల పేరుతో ప్రచారం చేయడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. 22 ఎల్ లిఫ్ట్ పనులు మూడేళ్లుగా కొనసాగుతున్న ఇప్పటివరకు ఎంతవరకు పూర్తయ్యాయో ప్రజలకు తెలియజేయాలని, పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు సమగ్ర సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. హెలికాప్టర్లలో తిరుగుతూ సమీక్షలు, ఆర్భాట కార్యక్రమాలు నిర్వహించడం కంటే కోదాడ నియోజకవర్గం మండలంలోని రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడంపై ఉత్తమ్ దంపతులు, అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఉత్తమ్ దంపతులకు కమిషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డులపై ఫోటోలు ముద్రించే పేరుతో వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుబారా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాల్సిన నిధులను అనవసర ప్రచార కార్యక్రమాలకు ఖర్చు చేయడం సరికాదన్నారు. అదేవిధంగా కరెంటు ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోతే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీని వల్ల రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని,రైతుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మోతే మండలాన్ని సస్యశ్యామలంగా ఉంచుటకు సాగునీరు త్రాగునీటి కొరకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ, నష్టపరిహారం, కాలువల నిర్మాణం, సాగునీటి సరఫరా, నాణ్యమైన విద్యుత్ సరఫరా తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

## వానాకాలంలో వ్యాధుల నివారణకు వెలిదండలో దోమల మందు పిచికారీ చేయిస్తున్న సర్పంచ్ చెన్నగాని సాంబయ్య

**గరిడేపల్లి మీడియా టుడే ఆగస్టు 19 :** మండలం వెలిదండ గ్రామంలో వానాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ చెన్నగొని సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో దోమల మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉన్నందున గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ



ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు చెన్నా గాని సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకుప్రభుత్వంఅన్ని విధాలుగాఅండగాఉంటుంది

**దివ్యాంగులకుఉచితంగా త్రీ వీలర్ (ట్రై మోటార్)సైకిళ్ళ పంపిణీచేసినమంత్రిపొంగులేటి**



**నేలకొండపల్లిఆగస్టు19 మీడియా టుడే ప్రతినిధి**

దివ్యాంగుల సంక్షేమానికి, వారి ఆర్థిక, సామాజిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం తరఫునవందశాతం సబ్సిడీపై సమకూర్చినత్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళను బుధవారం కూసుమంచిక్యాంపు కార్యాలయంవద్దపంపిణీ చేశారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ,దివ్యాంగులు ఎవరిపైనాఆధార పడకుండా, తమ స్వశక్తితో జీవించేందుకు అవసరమైనసహాయ ఉపకరణాలనుప్రభుత్వం అందిస్తోందనిఅన్నారు. రవాణా సౌకర్యంసులభతరం కావడానికి ఈ ట్రై మోటార్ సైకిళ్లుఎంతో తోడ్పడతాయని అన్నారు. దివ్యాంగత్వాన్ని వైకల్యంగా భావించకుండా, బలమైన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. సరైన పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని, దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రిఆకాంక్షించారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ పథకాలు,పింఛన్లు,ఇతర సంక్షేమఫలాలుఅందించడమే లక్ష్యంగాప్రభుత్వంపనిచేస్తోంద నిస్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో జిల్లాసంక్షేమ అధికారిణి ప్రమీల, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధశాఖలఅధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, దివ్యాంగ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం గ్రామంలో ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పిస్తున్న ఏఈఓ : సాయి



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 19**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగు చేపట్టాలని రైతులతో కలిసి ఏఈఓ సాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఎల్ నినో ప్రభావంతో ఈ వానకాలం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని, భూగర్భ జలాలు అడుగంటుపోయే ప్రమాదం ఉందని తద్వారా రైతులందరూ తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను పండించాలని సూచించడం జరిగింది. ఒక ఎకరా వరి పండించే నీటితో 3–4 ఎకరాల వరకు ఆరుతడి పంటలను పండించవచ్చని అని వివరించారు. ముఖ్యంగా అధిక నీటితో పండే వరి సాగునీ తగ్గించి ప్రత్యామ్నయ పంటలయిన పెసర, మినుము, నువ్వులు, కుసుమ, రాగి, సజ్జ, కూరగాయలు వంటి తక్కువ కాలంలో చేతికొచ్చే ఆరుతడి పంటలను పండించుకోవచ్చునీ వివరించడం జరిగినది. అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహకాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల ఉపలయ్య, ఉప సర్పంచ్ శ్రవణ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మంచిరేవుల లో వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి నూతన గృహప్రవేశం



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 19 నూతన గృహప్రవేశం సందర్భంగా సునీల్ వాల్మీకి దంపతులను ఆశీర్వదించారు

ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు నీలస్వామి, జనార్దన్, జస్వంత్, ప్రశాంత్, ప్రణీత్,లి బి ఆర్ ఎస్ వి కోఆర్డినేటర్ హేమంత్, క్రాంతికుమార్, ఎండీ అలీం, శివ యాదవ్, భాను మరియు ముఖ్యులు పాల్గొన్నారు.

## రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు నీటి కొరత లేకుండా బోర్ వేయించడం జరిగింది

**చిలుకూరు :-ఆగస్టు 19 (మీడియా టుడే )**



చిలుకూరు మండలం రామాపురంలి హై స్కూల్ పాఠశాలలో బోరు పాయింట్ విజయవంతం కావడం పట్ల సంతోషాన్నిలి లివ్యక్తచేస్తూ పాఠశాలలో నీటి జాడ... పసిపిల్లల మొఖాల్లో చిరునవ్వుల ఊట!""చదువుకునే బడిలో నీటి వసతి కుదిరింది... విద్యార్థుల దాహం తీరింది రామాపురం పాఠశాలలో బోరు విజయం... మన పిల్లల ఆరోగ్యానికి శ్రీకారం.""జ్ఞానాన్ని పంచే గుడిలో జీవజలం పారడం శుభపరిణామం.""నీటి ఎద్దడి తీరింది... బడిలో నవ్వులు వెలిగాయి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శివ కుమారి సంతోషం వ్యక్తం చేశారు సహకరించిన తోటి ఉపాధ్యాయులు వెంకన్న,బ్రహ్మారెడ్డి 5 వ వార్డ్ సభ్యులు వేమూరి కృష్ణయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నిదానం సోమయ్య గ్రామలి పెద్దలు పాల్గొన్నారు...

# గీతంలో ఘనంగా ఫార్మకాలజీ దినోత్సవం

## అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 19 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), 'మెరుగైన ఆరోగ్యం కోసం ఔషధ ఆష్కరణను ప్రోత్సహించడం' అనే ఇతివృత్తంతో రెండవ జాతీయ ఫార్మకాలజీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. భారతీయ ఫార్మకాలజీ వ్యవస్థాపకుడైన కల్నల్ ఆర్.ఎన్.చోప్రాను స్మరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం, ఔషధ ఆవిష్కరణను ముందుకు తీసుకెళ్లడంలో, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో ఫార్మకాలజీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రముఖంగా చాటింది. హైదరాబాదులోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ-అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. 'ఔషధ ఆవిష్కణలో ప్రీక్లినికల్ ఫార్మకాలజీ: అంతర్దృష్టులు, సవాళ్లు, పురోగతులు, అవకాశాలు' అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఔషధ ఆవిష్కణ, ప్రీక్లినికల్ నమూనాలు సమర్థత, భద్రత, ఎక్స్ పోజర్, అభివృద్ధి చెందుతున్న విధానాలు, పరిశోధనను సమర్థవంతమైన మందులుగా మార్చడంలో ఎదురయ్యే సవాళ్లపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. వర్ధమాన ఫార్మసిస్టులు నూతన ఆవిష్కరణలను స్వీకరించాలని, శ్రేష్ఠతను సాధించాలని, ఫార్మాస్యూటికల్ పరిశోధన, ఆరోగ్య సంరక్షణకు అర్థవంతంగా దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఫార్మకాలజిస్టుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, మెరుగైన ఆధారాలు, మెరుగైన నిర్ణయాలు, వేగవంతమైన అనువాదం, మెరుగైన ఆరోగ్యాన్ని సాధించడమే అంతిమ లక్ష్యమని ఆయన అన్నారు. 'ఔషధ ఆవిష్కరణను మెరుగైన ఆరోగ్యం కోసం ఆధారాలుగా మార్చే వారధియే ప్రీక్లినికల్ ఫార్మకాలజీ' అని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా, ఫార్మకాలజీ, ఔషధ ఆవిష్కరణకు సంబంధించిన అంశాలపై ఒక ఈ-పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధకులు చురుకుగా పాల్గొని తమ జ్ఞానాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పోటీ కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన 120కి పైగా ఈ-పోస్టర్లను పరిశీలించి, వాటిలో మూడు అత్యుత్తమైన వాటిగా ఎంపిక చేసి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు లతో పాటు జ్ఞాపికలు, ఐదు వేలు, మూడు వేలు, రెండు వేల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమం, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు తదితరులు ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, ఫార్మకాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశోధనలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు, సవాళ్లపై అవగాహన పొందడానికి ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది. బీ.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థిని రిధిమ స్వాగత నృత్యంతో కార్యక్రమం ప్రారంభం కాగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సోనియా రాణి స్వాగతోపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్, కార్యక్రమ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ జి.శివకుమార్, అతిథిని సత్కరించి, వందన సమర్పణ చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో, మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన ఔషధాలను అభివృద్ధి చేయడంలో ఫార్మకాలజీ ప్రాముఖ్యతను ఈ వేడుక పునరుద్ఘాటించింది.

# సామాజిక సమస్యల పరిష్కారానికి జెండర్ రిసోర్స్ సెంటర్ కీలకం

## పటాన్ చెరు మండల మహిళా సమాఖ్యలో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

## మహిళలు, బాలికల రక్షణకు సమష్టిగా కృషి చేయాలి- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 19 :** మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు, మహిళా సాధికారతకు తోడ్పడేలా పటాన్చెరు మండల మహిళా సమాఖ్యలో ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ ( జి ఆర్ సి )ను బుధవారం పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టి, ప్రతి కుటుంబంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గృహ హింసకు స్వస్తి పలికి హింసకు తావులేని కుటుంబాలను నిర్మించుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టి, ప్రతి ఆడపిల్లను ఉన్నతంగా చదివించాలని పిలుపునిచ్చారు. పిల్లలందరూ తప్పనిసరిగా బడిలో ఉండేలా చూడటంతో పాటు, మద్యపాన వ్యసనాన్ని నిర్మూలించేందుకు డీ-అడిక్షన్, కౌన్సెలింగ్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడం, జోగిని, మాతాంగుల వంటి సామాజిక దురాచారాలను నిర్మూలించడం, మూఢనమ్మకాలను రూపుమాపడంలో కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు.వారానికి రెండు రోజులు సమస్యలపై ప్రత్యేక దృష్టిజెండర్ రిసోర్స్ సెంటర్ ద్వారా గుర్తించిన సామాజిక సమస్యలకు పరిష్కారం చూపేందుకు మండల సమాఖ్య సోషల్ యాక్షన్ కమిటీ ( ఎస్ ఏ సి ) కీలకంగా పనిచేయనుంది. కమిటీ సభ్యులు ప్రతి వారం మంగళవారం, గురువారం ఆయా సామాజిక సమస్యలపై ప్రత్యేకంగా పనిచేస్తూ, బాధితులకు అవసరమైన సహాయం, అవగాహన, కౌన్సెలింగ్ తదితర సేవలను అందించనున్నారు. మహిళలు, బాలికల హక్కులు, రక్షణ, విద్య, సామాజిక భద్రత వంటి అంశాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల సహకారంతో పరిష్కరించేలా ఈ కేంద్రం పనిచేయనుంది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ హెచ్‌డీ ఏపీఎం వెంకట్, మండల ఏపీఎం మధులత, సీసీలు విజయలక్ష్మి, చెన్నమ్మ, మూడు గ్రామాల వీఓఏల అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లు చరిత్రను, జ్ఞాపకాలను భద్రపరిచే కళాకారులు

## నీలం మధు ముదిరాజ్ - ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా ఫోటోగ్రాఫర్ ల దినోత్సవం

## జెండా ఎగురవేసి, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నీలం




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 19 :** ఒక ఫోటో అనేది కేవలం ఒక చిత్రం కాదని, అది ఒక కాలానికి, ఒక సంఘటనకు, ఒక జ్ఞాపకానికి శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని అ ఫోటో మన జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బాధ్యతను ఫోటోగ్రాఫర్లు నిర్వర్తిస్తున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన కార్యక్రమం, ప్రజా ఉద్యమం, సామాజిక పరిణామం, కుటుంబ వేడుకలను చిత్రాల రూపంలో భద్రపరచడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని నీలం మధు అన్నారు. ఎన్నో సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా నాటి జ్ఞాపకాలను కళ్లముందు నిలిపేది ఫోటోగ్రఫీ అని పేర్కొన్నారు. అందుకే ఫోటోగ్రఫీ వృత్తిని ఎంచుకుని సేవలందిస్తున్న వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని గతంలో తాను చేయించిన హెల్త్ ఇన్సూరెన్సు కార్యక్రమాన్ని గుర్తుచేసుకున్నారు.. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, వారి వృత్తిపరమైన అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాజేశ్వర్, ఇస్నాపూర్ ప్రెసిడెంట్ నరేందర్, శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సందీప్, కౌన్సిలర్స్ సంఘన్నగారి గోపాల్, దస్తగిరి,లక్ష్మా రెడ్డి, మురళి, కృష్ణ యాదవ్,శంకర్, పవన్,రవి, రాజేష్, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆర్థిక అభివృద్దే ఎమ్మార్పీఎస్ ఎజెండా

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 19):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం ఐనోల్ గ్రామం ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక ఈ సమావేశం అచ్చంపేట మండల ఇంచార్జి గుద్దటి ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి మద్దిలేటి మాదిగ గారు పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 యేండ్ల పోరాటం వల్ల సాధించిన రిజర్వేషన్లు మాదిగ, మాదిగ ఉపాకులాలు వినియోగించుకోవాలని ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ద్వారా సమాజ్యంలో కులవివక్ష, అసమానతలు లేని సమసమాజ స్థాపనకై భవిషత్తు పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని మాదిగలు రాజ్యాధికారం వైపు ప్రయాణం కోసం మంద కృష్ణ మాదిగ పిలుపులో బాగాసౌమ్యం కావడం కోసం ప్రతి మాదిగ పల్లెల్లో నూతన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, పార్టీ, మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పునర్నిర్మాణం చేస్తున్నామని గుర్తుచేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడిగానిపల్లి రాజు మదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద వెంకటయ్య మాదిగజాతి పెద్దలు కడెం బుచ్చయ్య మాదిగ గ్రామా కమిటీ సభ్యులుఅధ్యక్షులు అడెల్లి రమేష్ మాదిగ, అధికారప్రతినిధి ఏడెల్లి ప్రసాద్ మాదిగ,ప్రధానకార్యదర్శి రాగిచిట్టి జగన్ మాదిగ,ఉపాధ్యక్షులు ఏడెల్లి శంకర్ మాదిగ,కోశాధికారి పానుగంటి కిరణ్ మాదిగ,కార్యదర్శిలు ఏడెల్లి శ్రీనివాసుల మాదిగ, అండుగుల హన్మంత్ మాదిగ,మరిపల్లి అజయ్ మాదిగ,కార్యవర్గసభ్యులు రాగిచిట్టి రాజు మాదిగ,సిహెచ్ సురేందర్ మాదిగ, కాంపల్లి శ్రీను మాదిగ,రాగిచిట్టి, అల్వాలు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ నీటి విడుదలపై ప్రభుత్వం ప్రకటన చేయాలి



**గరిడేపల్లి మీడియా టుడే ఆగస్టు 19:** నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో నాట్లు పూర్తి చేసిన రైతులను ఆదుకునేందుకు సాగర్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గరిడేపల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ స్రవంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాగర్‌లో నీరు అందుబాటులో ఉన్నందున సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో విడతలవారీగా నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులతో కలిసి రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల భిక్షమయ్య గౌడ్, సీనియర్ నాయకులు రామినేని భిక్షమయ్య, పోలిశెట్టి అంజయ్య, జిల్లా నాయకులు చిత్తలూరు సోమయ్య, జనిగల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగసైదులు, మండల నాయకుడు రావుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కావలి సత్యము పొలంపట్టా పాస్‌బుక్ పోయింది

## ముకురాల,పరిసర గ్రామాలలో దొరికిన వారు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి






**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 19** కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన కావలి సత్యముకు సంబంధించిన పొలంపట్టా పాస్‌బుక్ పోయింది.బాధితుడు తెలిపిన పాస్‌బుక్‌లోని వివరాల ప్రకారం కావలి సత్యం తండ్రి పేరు మల్లయ్య.పాస్‌బుక్ ఖాతానంబర్ 710గా ఉంది. టీనంబర్,౦03060160528 పాస్‌బుక్ ఎక్కడో పోయినట్లు,ఎవరికైనా దొరికితే దానిని భద్రంగా ఉంచికావలిసత్యముకు,లేదా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కావలి సత్యం,కుటుంబ సభ్యులు కోరుతున్నారు.పాస్‌బుక్‌ను దుర్వినియోగం చేయకుండా,దొరికిన వారు సమీప పోలీస్‌స్టేషన్ లేదా సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వ సేవల్లో పట్టాదారు పాస్‌బుక్‌కు సంబంధించి డూప్లికేట్ మాత్రం తమ దగ్గరఅందుబాటులో ఉంది అని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. పొలంపట్టాపాస్ బుక్ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు 63015653790,9100663571,9959453790.

# వలిగొండ ఫొట వీడియో యూనియన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 19** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వలిగొండ పట్టణ కేంద్రంలోర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలను ప్రతి ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్, సభ్యులకు అందేల చూడాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్, మండల అధ్యక్షులు కొండూరు రమేష్, ఉపాధ్యక్షులు జువ్వగోని సుమన్ కోశాధికారి బల్లెపు కృష్ణస్వామి ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శ్రీరాములు సహాయ కార్యదర్శి మిర్యాల వెంకటేష్ ప్రచార కార్యదర్శి చిట్టబోయిన తిరుమలేష్ కార్యవర్గ సభ్యులు బద్దం అయ్యప్ప దంతూరి వెంకటేశం ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# వృత్తి విద్య కోర్సులతో స్వయం ఉపాధి

## ప్రధానోపాధ్యాయులు రవీందర్ పాల్ సింగ్





**గజ్వేల్ ఆగష్టు 19మీడియా టూ డే** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వృత్తి విద్యలో మెలకువలు నేర్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది అని, తమ కాళ్లపై తాము నిలబడడమే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా వృత్తి విద్యా కోర్సులు దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ పాల్ సింగ్ పేర్కొన్నారు.బుధవారం గజ్వేల్ మండలం, కొడకండ్ల పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ లక్ష్మి కొండయ్య, ఉప సర్పంచ్ చిన్నారం జ్యోతి నర్సింలు పాల్గొని పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒకేషనల్ కోర్స్ బ్యూటీ అండ్ వెల్నెస్ సంబంధించిన నోట్స్ బుక్స్ ఒకేషనల్ ట్రైనర్ లావణ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సులతో స్వయం ఉపాధి , ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించవచ్చు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వట్టిపల్లిలో భూ సమస్యలకు పరిష్కారమే లక్ష్యం

### సర్వే నంబర్లు, పట్టాల్లో తేడాలుంటే సరిచేసుకోవాలి

### గ్రామ సమస్యలను గ్రామంలోనే సామరస్యంగా పరిష్కరించుకుందాం: సర్పంచ్ చింతల విద్యాధర్



**జగదేవ్‌పూర్ మండలం, ఆగస్టు 19 (మీడియా టుడే):** వట్టిపల్లి గ్రామంలో భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రజలంతా సహకరించాలని వట్టిపల్లి సర్పంచ్ చింతల విద్యాధర్ కోరారు. కబ్జాలు, పట్టాలు, సర్వే నంబర్లలో తేడాలు ఉంటే వాటిని గుర్తించి రికార్డుల ప్రకారం సరిచేసుకోవాలని సూచించారు.ఒకే సర్వే నంబర్‌లో పట్టా ప్రకారం ఉన్న భూమి కంటే ఎక్కువ లేదా తక్కువగా భూమి ఉన్నట్లయితే సంబంధిత రికార్డులను పరిశీలించి పట్టా ప్రకారం సరిచేసుకోవాలన్నారు. భూ సమస్యల విషయంలో ఎవరికీ అన్యాయం జరగకుండా, అందరికీ సమాన న్యాయం జరిగేలా పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని తెలిపారు."మన గ్రామ సమస్యలను మనమే పరిష్కరించుకుందాం.. గ్రామంలో ప్రశాంత వాతావరణాన్నికాపాడుకుందాం" అని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ విషయాలను విలేకరుల సమావేశంలో సర్పంచ్ చింతల విద్యాధర్ వెల్లడించారు.

## కందికొండ శ్రీనివాసరావు కుటుంబానికిూాజ1986-1987 బ్యాచ్‌లమిత్రులఆర్థికసహాయం



**నేలకొండపల్లిఆగస్టు19 మీడియా టుడే ప్రతినిధి** ఇటీవల స్వర్గస్తులైన కీర్తిశేషులు కందికొండ శ్రీనివాసరావు పెద్దకర్మ సందర్భంగా,వారి కుటుంబాన్నిఆదుకునేందుకు ూాజ1986-1987బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు(మిత్ర బృందం)తమ వంతుఆర్థిక సహాయాన్నిబుధవారంఅందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ూాజ1986 బ్యాచ్ మిత్రులు ?21,722/ూాజ 1987 బ్యాచ్మిత్రులు30,500/- కలిపి మొత్తం52,222/- (యాభై రెండువేలరెండు వందల ఇరవైరెండు రూపాయలుర్థికసహాయాన్ని శ్రీనివాసరావుకుటుంబసభ్యులకుఅందజేసితమఔదార్యాన్నిచాటుకున్నారు.కష్టసమయం లో తోటి మిత్రుడికుటుంబానికిఅండ గానిలిచిన పూర్వవిద్యార్థుల సేవాభావాన్నిస్థానికులు,బంధుమిత్రులుఅభినందించారు.కష్టసుఖాల్లోోడుగానిలవడమే నిజమైన స్నేహానికి, మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారుసందర్భంగాసహాయంఅందించినప్రతిఒక్కమిత్రుడికినిర్వాహకులుకృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలోపూర్వవిద్యార్థులువేల్పులశ్రీనివాస్.వెక్కిరాలశ్రీనివాస్.దండారవీంద్రబాబు.ఎన్.వి.సత్యనారాయణ.ఎస్.కె.జావేద్.మామిడివీరభద్రం.దేవండ్లనరసింహారావు.పగిడికత్తులనిర్మల.బుస్సాశ్రీనివాస్.మారోజుగోపాలాచారి.కందికొండశ్రీనివాస్.శ్యామలకోటేశ్వరరావు.మొగులోజుకృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అభిమాని



**తొర్రూరు, ఆగస్టు 19 (మీడియా టుడే)** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నకేర కంటి కళ్యాణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ అభిమాని గా ముందుకు సాగుతున్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ప్రజల సమస్యలపై స్పందించే తీరుతో స్ఫూర్తి పొందిన ఆయన, సమాజానికి తనవంతు సహాయం అందించాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల కిష్టాపురం గ్రామంలో అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ 25 కేజీల బియ్యం సహాయం చేస్తూ... ఆ గ్రామానికి చెందిన నకేర కంటి ముత్తయ్య, నకేర కంటి వంశీ, స్వప్న, భూలక్ష్మీ అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబాలకు తన వంతుగా సహాయం చేస్తూ ప్రజల కష్టాలను తెలుసుకుని వారికి అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం చేయడం, యువతను సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు నకేర కంటి కళ్యాణ్ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడమే తన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు.పవన్ కళ్యాణ్ చూపిన ప్రజా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అభిమానం మాటల్లో కాకుండా సేవా రూపంలో చూపించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ అభిమాని పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, దినేష్, రాజు, శివ , జోసఫ్,స్వామి తేజ్,కిరణ్, కిషోర్ సన్నీ, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు..

## రిజిస్ట్రేషన్ సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

### 22ఎ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మీడియా టుడే/మేడ్చల్ రి జిల్లా: ఆగస్టు 19** ప్రజలు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్‌డేట్ చేసిన లిస్ట్ ప్రకారం 22ఎ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ చేసి ట్రాన్సాక్షన్లు సులభంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. బుధవారం మేడ్చల్ మండలంలోని సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలలో 22ఎ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్‌డేట్ చేసిన లిస్ట్ ప్రకారం సేవలు అందిస్తూ, ప్రజలు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్‌కు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాన్సాక్షన్లు సులభంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకునే నాటికి 22ఎ లో వారికి క్లియరెన్స్ ఉండేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మేడ్చల్, దుండిగల్ తహసీల్దార్ల వద్ద ఉన్న 22ఎ జాబితాలో ఉన్న ప్రతి దరఖాస్తును సర్వే నంబరుతో పాటు రిజిస్టరేషన్ కార్యాలయం వారి వద్ద ఉన్న జాబితాతో సరి చూసి కలెక్టర్ పరిశీలించారు. 22ఎ నిషేధిత భూముల జాబితాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కలెక్టర్ స్పష్టమైన సూచనలు ఇచ్చారు. లింక్ డాక్యుమెంట్స్ తో వెరిఫికేషన్ చేసుకొని యూ ఎల్ సి కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే జాబితా నుండి క్లియరెన్స్ చేయాలని కలెక్టర్ సూచించారు. యు ఎల్ సి లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన తొలగించేలా ఆదేశాలు జారీ చేయడం అయినదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సెక్షన్ 22ఎ (నిషేధిత భూములు) సంబంధించి ఉన్న సమస్యలపై వివరంగా సమీక్షించారు.స్లాట్ బుక్ అయిన తర్వాత పెండింగ్‌లో ఉన్న డాక్యుమెంట్లను త్వరగా క్లియర్ చేసేలా సబ్-రిజిస్ట్రార్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రిజిస్ట్రారర్ అశోక్, మేడ్చల్ తహసీల్దారు భూపాల్, దుండిగల్ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, రిజిస్ట్రేషన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి ఉచిత పార్థివ వాహన సేవలు నిలిచిపోనున్నాయా

### నిధుల విడుదలలో జాప్యంతో నిర్వహణ సంస్థకు ఆర్థిక ఇబ్బందులు- సిబ్బంది జీతాలు, వాహనాల నిర్వహణపై ప్రభావం




**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 19(మీడియాటుడే )** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మృతి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారి మృతదేహాలను ఉచితంగా స్వగ్రామాలకు తరలించేందుకు అందిస్తున్న పార్థివ వాహన సేవలు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి నిలిచిపోయే పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎవరైనా మృతి చెందినప్పుడు మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు ప్రైవేట్ అంబులెన్సులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు అప్పటి ప్రభుత్వం 2016 నవంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా 50 పార్థివ వాహనాలతో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ సేవల నిర్వహణ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం టెండర్ ప్రక్రియ ద్వారా ఒక ప్రముఖ సంస్థకు అప్పగించి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే గత రెండేళ్లుగా పార్థివ వాహనాల నిర్వహణకు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి సకాలంలో విడుదల కాకపోవడంతో వాహనాల సిబ్బంది జీతాలు, డీజిల్ ఖర్చులు, వాహనాల మరమ్మతులు, ఇతర నిర్వహణ వ్యయాలపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు సమాచారం.వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది కూడా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారేనని, వారికి నెలనెలా చెల్లించాల్సిన జీతాలు సకాలంలో అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి జీతాలు చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ, పార్థివ వాహనాల సిబ్బంది విషయంలో మాత్రం జీతాల చెల్లింపులో జాప్యం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పార్థివ వాహనాల నిర్వహణకు సంబంధించిన ఆర్థిక సమస్యలను నిర్వహణ సంస్థ అధికారులు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, నిధుల విడుదలలో జాప్యం కొనసాగుతున్నట్లు సమాచారం. దీంతో వాహనాల మరమ్మతులు చేపట్టడం, డీజిల్ ఖర్చులు భరించడం, సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించడం నిర్వహణ సంస్థకు కష్టతరంగా మారినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో నిర్వహణ సంస్థ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి, సేవలను కొనసాగించేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో ఒక నెల ముందస్తు నోటీసు ఇచ్చినట్లు సమాచారం. నిధులు అందుబాటులోకి రాకపోతే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి పార్థివ వాహన సేవలు పూర్తిగా నిలిచిపోయే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

### 108, 102 సేవలపైనా ప్రభావం ఉంటుందా ?

ఇదే తరహాలో 108, 102 అత్యవసర సేవల నిర్వహణకు సంబంధించిన నిధుల విడుదలలోనూ జాప్యం జరుగుతోందని సంబంధిత ఉద్యోగులు, అధికారులు పేర్కొంటున్నట్లు సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ఆ సేవల నిర్వహణపైనా ప్రభావం పడే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి

పార్థివ వాహన సేవలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. కుటుంబ సభ్యుడిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న సమయంలో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ప్రైవేట్ అంబులెన్సులకు భారీ మొత్తంలో చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడితే కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అందువల్ల ప్రభుత్వం ఈ అంశంపై వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి పార్థివ వాహన సేవలు నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఈ ఉచిత సేవలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ

**నడిగూడెం ఆగస్టు 19(మీడియా టుడే)-** :గ్రామపంచాయతీ కార్మికులు రెండో రోజు దీక్షలో ఎంపీడీవో ఆఫీస్ ముందు దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న సోమపంగా రాధాకృష్ణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని పంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి లో గుర్తించాలని కార్మికులను పాత పద్ధతిలో అటెండర్ వాచ్మెన్ సీపర్స్ బిల్ కలెక్టర్ ఎలక్ట్రిషన్ పంప్ ఆపరేటర్ విధానాన్ని కొనసాగిస్తారని ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వారికి అకౌంట్లో జీతాలు వేయాలని అనారోగ్యం గురైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలని మరణించిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులను తీసుకొని ఆన్లైన్ నమోదు చేయకుండా ఉంచిన వారి పేర్లను వెంటనే ఆన్లైన్ చేయాలని కొత్త సర్పంచ్ వచ్చిన తర్వాత కార్మికులను తొలగించడం జరిగింది . వారిని వెంటనే విధులకు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులానికి చెందినవారు కావున వారికి ఇందిరమ్మ ఇల్లు రాజకీయాల కతీతంగా సాంక్షన్ చేయాలని కార్మికులందరికీ గురు ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం కార్మికుల హామీలు విస్మరిస్తే పెద్ద ఉద్యమం ద్వారా ప్రభుత్వాన్ని పోరాడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం జిల్లా నాయకులు మామిడి వెంకన్న మండల అధ్యక్షుడు ఎస్కే సుభాని జిల్లా కమిటీ సభ్యులు చెమట నాగరాజు సూర్యనారాయణ వెంకట్ రాములు గురవమ్మ సురేష్ అశోక్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు




## 22-A భూముల సమస్యలు, సర్వేయర్ల సమస్యలపై

# కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం




**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 18 న్యూస్** రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలు, 22–ూ నిషేధిత జాబితాలో భూముల చేర్పు, సర్వేయర్ల సమస్యలపై వారు చర్చించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతోందని ఆరోపించారు. సుమారు 6 వేల మంది సర్వేయర్లకు ఇచ్చిన లైసెన్సులను సైతం ఉద్యోగాల లెక్కల్లో కలిపి 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవ విరుద్ధమని విమర్శించారు. సర్వేయర్ల జీతాల సమస్యను కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ 40--50 ఏళ్ల క్రితమే భూములు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్న ప్రజల ఆస్తులను సైతం 22–ూ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమన్నారు. 22–ూ పేరుతో ప్రజల భూములు, ఇళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో చేర్చిన భూములను సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని, సర్వేయర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 22–ూ పేరుతో జరుగుతున్న అన్యాయానికి స్వస్తి పలకాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు."ప్రజల కోసం ప్రభుత్వం ఉండాలి... ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రభుత్వం కాదు" అని వారు స్పష్టం చేశారు.

# బీరంగూడ సాయికృపా కాలనీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పర్యటన

### అసంపూర్తి కల్వర్టు పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశం

### నూతన సీసీ రోడ్లు, యూజీడీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచన

**అమీన్పూర్, ఆగస్టు 19 (మీడియా టుడే):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రధాన లక్ష్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ సాయికృపా కాలనీలో బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో నేరుగా సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించారు.కాలనీలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్.. కల్వర్టు నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అలాగే పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలనీలో నూతన సీసీ రోడ్లు, యూజీడీ వ్యవస్థల నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ పర్యటనలో అమీన్పూర్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**తొర్రూర్,ఆగస్టు 19 (మీడియా టుడే)**
పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి లా ఆదేశానుసారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించడం జరిగింది.మాటేడు గ్రామానికి చెందిన కాగు మధు ఇటీవల మృతి చందగా విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి లు వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేలు నగదు మరియు 25 కేజీలబియ్యాన్నిఅందించారుఅనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు కల్వకొలను సురేందర్ రాజ్, వల్లపు యాకయ్య, కిష్టాపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మాధవి సంపత్, వెన్నం సోమిరెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో-కన్వీనర్ వాసిరెడ్డి నరసింహారెడ్డి, మహంకాళి సంపత్, యర్రం రాజు యాదవ్, ఆకుల ప్రశాంత్, బొల్లం రాములు, కొప్పుల విజయ్, మహంకాళి దేవేందర్, పళ్ళ నరసింహారెడ్డి, మహంకాళి సురేందర్, కనుకుంట్ల చంద్రయ్య,బొజ్జ వెంకటేశ్వర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ ఉత్తమ సేవలకు ప్రతిష్ఠాత్మక అవార్డు గర్వకారణం

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ఏసీపీకి ఘన సన్మానం**

**గజ్వేల్ ఆగష్టు 19మీడియా టూ డే**




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన గజ్వేల్ ఏసీపీకి ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడం గజ్వేల్ పట్టణ ప్రజలకు, పోలీస్ శాఖకు గర్వకారణమని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఏసీపీకి సీతారాముల ఫొటో అందజేసిన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న ఏసీపీకి ఈ అవార్డు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. పోలీస్ శాఖలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేసే అధికారులను సమాజం ఎల్లప్పుడూ గౌరవించాలని పేర్కొన్నారు.ఈ అవార్డు గజ్వేల్ ప్రాంతానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు.

## విక్రమ్ శీల బుద్ధ విహార్ లో అన్నదానం ఏర్పాటు చేసిన డుమ్మే కుటుంబం - బోధి దమ్మో వారితో ప్రవచనం.




**ముథోల్ ఆగస్టు 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
రాంటెక్ గ్రామంలోని విక్రమ్ శీల బుద్ధ విహార్‌లో ఆషాఢ పౌర్ణిమ నుంచి వర్షావాస్ (గ్రంథ. పఠనం) కార్యక్రమాన్ని ప్రారంభించారు. బౌద్ధ సంప్రదాయంలో వర్షాకాలంలో నిర్వహించే వర్షావాస్‌లో భాగంగా బౌద్ధ ధర్మ గ్రంథాలను పఠిస్తూ, వాటి సందేశాలను బౌద్ధ ప్రజలకు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డుమ్మే జయమాల సుభాష్ గ్రంథ పఠనం చేస్తూ, బుద్ధ ధర్మంలోని సందేశాలను ఉపాసకులు, ఉపాసికలకు వినిపిస్తున్నారు. గ్రంథ పఠనం ద్వారా బుద్ధుని బోధనలు, ధర్మ మార్గం, శాంతి, సమానత్వం, మానవతా విలువలను ప్రజలకు తెలియజేస్తూ ఆధ్యాత్మిక చైతన్యం కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా బౌద్ధ ప్రజల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. రాంటెక్ గ్రామానికి చెందిన ప్రకాష్ గోవింద్ డుమ్మే ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఉపాసకులు, ఉపాసికలకు అన్నదానం అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బంతే బోధి దమ్మో పాల్గొన్నారు.వారు ప్రత్యేకంగా బుద్ధ మూర్తి కి కొవ్వొత్తులు వెలిగించి, పుష్పాలు సమర్పించి బుద్ధ వందనాలు నిర్వహించారు. అనంతరం బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో ప్రార్థనలు నిర్వహించారు.బంతే బోధి దమ్మో మాట్లాడుతూ, వర్షావాస్ అనేది బౌద్ధ ధర్మంలో ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని తెలిపారు. ఈ కాలంలో బౌద్ధులు బుద్ధుని బోధనలను అధ్యయనం చేస్తూ, ధర్మాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు. గ్రంథ పఠనం ద్వారా బుద్ధుని సందేశాలను తెలుసుకోవడంతో పాటు, వాటిని జీవితంలో పాటించడం ద్వారా శాంతి, సోదరభావం, మానవతా విలువలు పెంపొందుతాయని అన్నారు.ప్రతి ఒక్కరూ బుద్ధుని బోధనలను తెలుసుకుని సత్యం, అహింస, సమానత్వం, కరుణ వంటి విలువలను ఆచరించాలని పిలుపునిచ్చారు. వర్షావాస్ సందర్భంగా నిర్వహించే గ్రంథ పఠనం, బుద్ధ వందన, ధర్మ కార్యక్రమాల్లో బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీసవేతనం26వేలకు పెంచాలి

**సిఐటియుజిల్లానాయకుడు పగిడి కత్తుల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి ఆగస్టు19 మీడియా టుడే ప్రతినిధి**



గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని. సిఐటియు జిల్లా నాయకుడు పగిడి కత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్యకు ఈ మేరకు పంచాయతీ కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూకార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని. కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని. జిఓ 51 ను సవరించాలని నాగేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలోఎస్.కె. రహీం తుల్లా. గోపి. వీరబాబు. భూక్య నాగేశ్వరరావు. వెంకటేశ్వర్లు. బాబు.తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలి ఎంపిడిఓ : జి. జలంధర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 19**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి పర్యవేక్షణలో వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యాల సాధనపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా నీటి వనరుల పరిరక్షణ, నూతన నీటి నిల్వ సదుపాయాల కల్పనపై చర్చించారు. మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, ఓపెన్ వెల్స్, కామన్ సోక్ పిట్స్ తదితర పనులను గుర్తించి, వేగవంతంగా చేపట్టాలని సూచించారు. అలాగే ఫామ్ పాండ్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను గుర్తించి, పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితులు, వాటి ప్రభావం మరియు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై కూడా సమగ్రంగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి లభ్యత, వ్యవసాయం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై ప్రతికూల ప్రభావం ఏర్పడే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణ, తాగునీటి లభ్యత, నీటి నిల్వలు మరియు ఇతర ముందస్తు చర్యలను ప్రాధాన్యతా క్రమంలో తక్షణమే అమలు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతి మరియు నిర్దేశిత నిర్మాణ లక్ష్యాల సాధనపై కూడా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.మండల పరిధిలో చేపడుతున్న పారిశుధ్య పనులు మరియు వాటి పురోగతిపై కూడా చర్చించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు, చేపట్టిన పారిశుధ్య పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్ కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు తదితర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ పథకం ద్వారా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ప్రాధాన్యత ప్రతిపాదికన పూర్తి చేసి, నమోదు చేసిన వివరాల స్థితిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశానికి మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత గారు, ఎఇఇ (పిఆర్) జి. సందీప్ రెడ్డి, ఎఇఇ (ఆర్ డబ్ల్యూ ఎస్) కె. శ్రీ కీర్తి, ఎపిఓ పరశురాములు, ఎపిఎం అంజయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) శ్రీ టి. అశోక్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుశీల్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ కన్సల్టేషన్

**-సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 19 :**




ఆర్మూర్ పట్టణంలో ప్రత్యేక ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందించేందుకు స్పెషల్ కన్సల్టేషన్ నిర్వహించనున్నారు. ప్రతి నెల 3వ బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్మూర్‌లోని అపర్ణ హాస్పిటల్‌లో ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక కన్సల్టేషన్‌లో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ పద్ధతి ద్వారా భుజం మరియు మోకాలి మార్పిడి, మోకాళ్లకు కీ హోల్ సర్జరీ, మోకాళ్ల లిగమెంట్ గాయాలు, భుజం గూడు తప్పుట, కండరం చిరిగిన సమస్యలు, మృదులాస్థి కార్టిలేజ్ సర్జరీ, స్పైనల్ చికిత్స తదితర ఆర్థోపెడిక్ సమస్యలకు వైద్య సలహాలు అందించనున్నారు. యశోద హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ సుశీల్ రావు సంకినేని ఎంఎస్ ఆర్థో ఏఐ ఐఎంఎస్ ఢిల్లీతో పాటు షోల్డర్ సర్జరీ ఫ్రాన్స్ ఆర్థ్రోస్కోపీ అండ్ కార్టిలేజ్ సర్జరీ ఇటలీ హిప్ అండ్ నీ ఆర్థ్రోప్లాస్టీ ఆస్ట్రేలియా హిప్ ఆర్థ్రోస్కోపీ ఫ్రాన్స్ తదితర విభాగాల్లో ఫెలోషిప్‌లు పూర్తి చేసిన నిపుణుడిగా పోస్టర్‌లో పేర్కొన్నారు. ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న వారు ఈ స్పెషల్ కన్సల్టేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. అపాయింట్‌మెంట్ కోసం: 852 090 8991, 915 402 9776 ఈ నంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణను రామర్శించిన హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 19 :**



ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్న సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ సత్యనారాయణను బుధవారం సాయంత్రం మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతో కలిసి పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న దీక్షలపై ప్రభుత్వం స్పందించాలి**

**ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం..**

**రైతు సిఐటియు సంఘం జిల్లా నాయకులు దివ్వేల వీరయ్య, కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్**




**మీడియా టుడే ఎర్రుపాలెం:**
తమ న్యాయమైన డిమాండ్ల కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార మార్గం చూపాలని కార్మికులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు కోసం వచ్చిన జీవో నెంబర్ 60 ని పగడ బందీగా అమలుచేసి కార్మికులపై పని భారం పెంచే జీవో నెంబర్ 51 మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీసం వేతనం ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులను కార్మిక నాయకులు తక్షణమే చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రైతు సిఐటియు సంఘం జిల్లా నాయకులు దివ్వేల వీరయ్య, కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఎర్రుపాలెంమండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు రెండో రోజు బుధవారం దీక్షను యధావిధిగా కొనసాగించారు. దీక్షను సిఐటి నాయకులు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ కో కన్వీనర్ దూదిగంబసవయ్య ప్రారంభించారు. వీరికి వివిధ సంఘాల వారు సంఘీభావం తెలిపారు.వీరయ్య మాద్దాల ప్రభాకర మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమ్మెన్యాయం ధర్మం, నీతి ఉందని గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసమే దీక్షలు జరుగుతున్నాయని, కార్మికులను పర్మినెంట్ చేస్తామని వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో మరియు నాడు ప్రతిపక్షంలో ఉన్న నేటి కాంగ్రెస్ సర్కార్ కార్మికుల నిరసన శిబిరాల టెంట్ల వద్దకు వచ్చి మద్దతు ప్రకటించి గతంలో చెప్పిన మాటలు హామీలు వాగ్దానాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిలబెట్టుకోవాలని కోరారు. ఎండ వాన చలిలో కష్టపడి పల్లెల్లో ప్రజలకు ప్రత్యేక సేవలు అందిస్తున్న పంచాయతీ కార్మికులు అత్యధికులు బడుగు, బలహీన వర్గాలే కావడం వల్లే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, జీవో నెంబరు 51 ద్వారా మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులకు పని భారం పెంచడం సరైనది కాదన్నారు. వేతనాలు పెంచమంటే పని భారం పెంచుతారని నిలదీశారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణించిన కనీస ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కనీస ప్రాథమిక హక్కుగా పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యం లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాసి కార్పొరేటర్లకు ఉపయోగపడి 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి బిజెపి సర్కార్ కు మద్దతుగా తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. కరోనా వంటి కష్టకాలంలో ప్రజల ఆరోగ్యాల కోసం తమ ప్రాణాలను ఫణంగాపెట్టి ఆదుకున్న పంచాయతీ కార్మికులు పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని ఆవేదన చెందారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిపి, సిఐటియు నీ చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి మరింత ఉధృత పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తూ దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు, కలపాల రవీందర్ ,షేక్ నాగుల్ మేర ,డి శ్రీనివాసరావు, సుధారాణి, శ్రీను, రుక్మిణి ,సుజాత, విజయలక్ష్మి, కోటమ్మ, హైమావతి ,రమాదేవి ,ఆశా కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు

## రైతులు ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాలి. ఏవో డాకేశ్వర్ గౌడ్



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 19**
చిన్నంబావి: తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గుచూపాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్‌వ్యవసాయ విస్తరణ అధికారి మేఘన సూచించారు. చిన్నంబావి మండలంలోని అయ్యవారిపల్లి, చెల్లెపాడు, వెల్లటూరు గ్రామాల్లో రైతులకు ఆరుతడి పంటల సాగుపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూరాల, భీమా నీటిని ఆరుతడి పంటలకు మాత్రమే అందించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంచుకోవాలని సూచించారు.మినుముల్లో వీబీఎన్--8 రకాన్ని సాగు చేస్తే 70 నుంచి 80 రోజుల్లో పంట చేతికి వస్తుందని, ఎకరాకు 7 నుంచి 9 క్వింటాళ్ల వరకు దిగుబడి పొందవచ్చని తెలిపారు. వేరుశనగలో కే--6, వశిష్ట రకాలను సాగు చేయాలని సూచించారు. ఈ పంట 110 రోజుల్లో చేతికి వస్తుందని, ఎకరాకు 10 నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.తక్కువ నీటితో సాగు చేస్తూ దీర్ఘకాలికంగా ఆదాయం పొందేందుకు ఆయిల్‌పామ్ అనుకూలమైన పంట అని అధికారులు పేర్కొన్నారు. 25 నుంచి 30 సంవత్సరాల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ రైతులకు రాయితీలు అందిస్తోందని తెలిపారు. అదేవిధంగా మిరప, టమాట, బెండకాయ తదితర కూరగాయలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి మేఘనతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.


## హిప్నెల్లి గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ శ్రీధర్

**తానూర్, ఆగస్టు 19:**




మండలంలోని హిప్నెల్లి గ్రామాన్ని బుధవారం ఎంపీడీఓ శ్రీధర్ సందర్శించి, పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, గ్రామంలోని రోడ్డు మార్గాలకు ఇరువైపులా నాటిన మొక్కలను ఆయన పర్యవేక్షించారు, అనంతరం గ్రామ పంచాయతీ, వివో భవనాలతో పాటు బోర్వెల్ రీఛార్జ్ గుంతల నిర్మాణ పనులను తనిఖీ చేశారు?ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగసాగర-శివరాం, పంచాయతీ కార్యదర్శి అజీజ్, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, పోశెట్టి, ఎఫ్ఏ సంజులతో పాటు స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశాలు



**మంథని ఆగస్టు19 (మీడియా టుడే)**

మంథని మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మొదటి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం బుధవారం మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి లక్ష్మి మాట్లాడుతూ గత ఏడాది విద్యార్థుల విద్యాభివృద్ధికి పలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆ కార్యక్రమాలు పాఠశాల స్థాయిలో విజయవంతమయ్యాయని, అదే స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరం కూడా వివిధ అంశాల్లో మంథని మండలంలోని పాఠశాలలు ప్రతిభ కనబరిచి జిల్లాలో ఉన్నత స్థానాన్ని సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్ మాట్లాడుతూ సమావేశంలో సూచించిన అంశాలను అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సమష్టి కృషితో కాంప్లెక్స్, మండల స్థాయిలో ప్రగతి సాధించి జిల్లా స్థాయిలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ జారీ చేసిన అకాడమిక్ క్యాలెండర్‌ను దాసరి లక్ష్మి, మోసం శ్రీనివాస్ ఆవిష్కరించి పాఠశాలలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు లోకే రాజ్ పవన్, మద్ది రాము, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మల్లయ్య, సుప్రజ, రాధిక, స్వప్న పాల్గొన్నారు.

# హౌస్ అరెస్టులతో ప్రతిపక్ష గొంతు నొక్కడం సరికాదు

**కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనం: తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, ఆగస్టు 19 (మీడియా టుడే):**



మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత తన్నీరు హరీశ్‌రావుతో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా హౌస్ అరెస్టు చేయడాన్ని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించి అక్కడి వాస్తవ పరిస్థితులు, మౌలిక వసతుల కొరతను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నేతలను ముందస్తుగా అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేయడం ప్రతిపక్షాల హక్కు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు నెలకొన్నాయని, పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని తుమ్మల పాండురంగారెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వైద్య సేవలు, మౌలిక వసతుల లోపాలు, ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితర సీనియర్ నేతలను కోకాపేట్‌లోని వారి నివాసాల వద్ద భారీగా పోలీసులను మోహరించి నిర్బంధించారని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్టులతో అడ్డుకోలేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియలకు హాజరైన సి.పి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 19 :**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెంజల్ పోలీస్ స్టేషన్ యందు విధులు నిర్వహిస్తున్న తలరి తిరుపతి హెడ్ కానిస్టేబుల్ : 1549 ప్రస్తుతం ఆర్మూర్ ఎ.సి.పి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. తలారి తిరుపతి నిన్న ఆకస్మికంగా గుండెపోటుకు గురై మృతి చెందారు. ఆయన మృతి పట్ల పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో తలారి తిరుపతి అంత్యక్రియలు ఆర్మూర్ లో నిర్వహించారు. అంత్యక్రియలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా తలారి తిరుపతి పార్థివదేహానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఓదార్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తలారి తిరుపతి మృతి పోలీస్ శాఖకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రెంజల్ ఎస్సై ఎం గంగాధర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకిల్ పాషా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంత్రిపొంగులేటిశ్రీనన్నకుకృతజ్ఞతలు తెలిపిన అరుణకుమారి

**నేలకొండపల్లి ఆగస్టు19**
**మీడియా టుడే ప్రతినిధి**



తెలంగాణరాష్ట్రరెవిన్యూ.గృహ నిర్మాణ.సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కూసుమంచిలోనే క్యాంపు కార్యాలయంలో అర్హులైన వికలాంగులకుత్రీ వీలర్ మోటార్ సైకిల్ ను పంపిణీ చేశారు.అందులో నేలకొండపల్లి మండల పరిధిలోనికొత్త కొత్తూరు గ్రామానికి చెందిన అనుగోజు అరుణ కుమారికి త్రీ వీలర్ మోటార్ సైకిల్ ని అందజేశారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ అమ్మకు నడవడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉన్న తరుణంలో మంత్రి పొంగులేటి శ్రీనాన్నకు నాకు త్రీ వీలర్ మోటార్ సైకిల్ ను అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్.వెన్నపూసలసీతారాములు, కొత్త కొత్తూరు గ్రామపంచాయతీసర్పంచ్ మాలోత్ కళావతి, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ అయోధ్య రామయ్య, చావా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు ఎక్కడ అభివృద్ధి ఏది కాంగ్రెస్‌పై బీజేపీ ఫైర్

**మంత్రి సొంత మండలానికే కనీస వసతులు లేవు.. ప్రజల సమస్యలు పట్టించుకోరా?:**

**బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య**



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 19**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఆ హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువచిన్నమల్లయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చిన్నంబావి మండల కేంద్రంలో బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముగ్గురు నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రాష్ట్ర నాయకులు కురువచిన్నమల్లయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, వికలాంగులకు రూ.6 వేలు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెంచిన పింఛన్లు, రైతుబంధు పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలుఏమయ్యాయని ప్రశ్నించారు.ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్లు ఇస్తామని చెప్పి.. ఆ హామీని కూడా ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు చెప్పిన మాటలకు, ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న పనులకు పొంతన లేదని దుయ్యబట్టారు. హామీలు అమలు చేసే వరకు ప్రజల తరఫున బీజేపీ ప్రశ్నిస్తూనేఉంటుందని స్పష్టం చేశారు.

**మంత్రి సొంత మండలంలోనే అభివృద్ధి శూన్యం: శ్రీధర్‌రెడ్డి**

జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత మండలమైన చిన్నంబావిలోనే అభివృద్ధి కనిపించక పోవడం కాంగ్రెస్ పాలనకు అద్దంపడుతోందన్నారు. ఏళ్ల తరబడి రాజకీయాల్లో ఉన్న మంత్రి సొంత మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మహిళలకు మరుగుదొడ్లు లేవు.. ప్రజలకు సరైన వైద్యం లేదు.. మరి అభివృద్ధి ఎక్కడ జరిగింది?" అని శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు.చిన్నంబావిలో ప్రభుత్వ ఆసుపత్రి లేక ప్రజలు వైద్యం కోసం 25 నుంచి 30 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందన్నారు. శ్రీశైలం ముంపు ప్రాంతాలు కావడంతో పాములు, విషపురుగుల బెడద ఎక్కువగా ఉంటుందని, అత్యవసర సమయంలో స్థానికంగా వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మంత్రి ఇప్పటికైనా స్పందించి చిన్నంబావిలో ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కృష్ణానది, రిజర్వాయర్ల సమీపంలో ఉన్నా రైతులకు సాగునీరు అందకపోవడం పాలకుల వైఫల్యమేనన్నారు. గోపాల్‌దిన్నె రిజర్వాయర్ నుంచి రైతులకుపూర్తిస్థాయిలోనీరుఅందించాలని, చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. లిఫ్ట్‌కు సంబంధించిన పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ అవుతున్నా నిందితులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

**ప్రజా సమస్యలపై పోరాటం తప్పదు: బొగ్గు కురుమయ్య**

బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ.. చిన్నంబావి మండల ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదనిమండిపడ్డారు. మండల కేంద్రంలోని దేవాదాయ శాఖకు చెందిన 84 ఎకరాల భూమిని వెంటనే సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆ భూమికి ప్రహరీ నిర్మించాలని, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్, వ్యవసాయశాఖ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కూడా విఫలమయ్యారని ఆరోపించారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. దేవాదాయ భూములసమస్యను మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని బొగ్గు కురుమయ్య హెచ్చరించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైతే రైతులతో కలిసి ధర్నాలు, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు."మంత్రి సొంత మండలానికే అభివృద్ధి, వైద్యం, మౌలిక సదుపాయాలు అందించలేని పరిస్థితి ఉంటే.. కొల్లాపూర్ నియోజకవర్గంలోని మిగతా మండలాల పరిస్థితి ఎలా ఉందో ప్రజలే అర్థం చేసుకోవాలి" అని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.చిన్నంబావి సమస్యలపై బీజేపీ పోరాటం ఆగదు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి చిన్నంబావి మండలంలోని సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు, సాగునీరు, దేవాదాయ భూముల సమస్య, నిర్వాసితుల ఉద్యోగాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్, కావలిగోపాల్‌నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జింకల కిరణ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణానదిపై వారధితో రెండు రాష్ట్రాలకు ప్రయోజనం

**మీడియా టుడే ఆగస్టు 19 అడవిదేవలపల్లి నల్లగొండ జిల్లా బ్యూరో )**

అడవిదేవులపల్లి: కృష్ణానదిపై అడవిదేవులపల్లి--ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల మధ్య వారధి నిర్మిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి కొత్త మార్గం ఏర్పడుతుందని అడవిదేవులపల్లికి చెందిన వ్యాపారస్తుడు అల్లాని కోటయ్య అన్నారు. రెండు రాష్ట్రాల ప్రజల చిరకాల అవసరంగా ఉన్న ఈ వారధి నిర్మాణానికి ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు.వారధి నిర్మాణం పూర్తయితే అడవిదేవులపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, పల్నాడు ప్రాంతాలకు నేరుగా రాకపోకలు సాగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి రావడంతో ప్రజలు సమయం, రవాణా ఖర్చులు అధికంగా భరిస్తున్నారని, వంతెన అందుబాటులోకి వస్తే ఈ ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు.వంతెన నిర్మాణంతో రైతులు తమ పంటలను సమీప మార్కెట్లకు సులభంగా తరలించుకోవచ్చని, వ్యాపారులు సరుకులను



వేగంగా రవాణా చేసుకునే అవకాశం ఉంటుందని కోటయ్య తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థులు, భక్తులు, సాధారణ ప్రజల రాకపోకలు కూడా సులభతరం అవుతాయని అన్నారు.వారధి ఏర్పాటుతో అడవిదేవులపల్లి, పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయని పేర్కొన్నారు. హోటళ్లు, రవాణా, చిన్నతరహా వ్యాపారాలు అభివృద్ధి చెంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రెండు రాష్ట్రాల్లోని చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను అనుసంధానించడంలో ఈ వంతెన కీలకంగా మారుతుందని అన్నారు.అత్యవసర వైద్య సేవల కోసం సమీప ఆసుపత్రులకు త్వరగా చేరుకోవడంతోపాటు విద్య,



ఉద్యోగ, వ్యాపార అవసరాలకు కూడా వారధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోటయ్య తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పర సమన్వయంతో కృష్ణానదిపై వారధి నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన కోరారు.

# గోమాతను జాతీయ మాతగా గుర్తించాలి

**కరీంనగర్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 19:** గోమాతను జాతీయ మాతగా గుర్తించాలని కోరుతూ.. ప్రజల్లో దేశభక్తిని, గోసంరక్షణపై అవగాహనను పెంపొందించే లక్ష్యంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నమో మిషన్ వందే గోమాతరం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గోసమేత తిరంగా ర్యాలీ అత్యంత ఘనంగా నిర్వహించారు.?నగరంలోని చారిత్రక తెలంగాణ చౌక్ వేదికగా సాగిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయన గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 200 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాతో ర్యాలీని అట్టహాసంగా ప్రారంభించారు. తెలంగాణ చౌక్ నుంచి ప్రారంభమైన ఈ తిరంగా ర్యాలీ బస్టాండ్ వరకు సాగి, తిరిగి తెలంగాణ చౌక్ వద్ద ముగిసింది. సుమారు 600 మంది విద్యార్థులు, యువతీ యువకులు, గోమాత ట్రస్ట్ సభ్యులు, నాయకులు ఉత్సాహంగా ఈ ప్రదర్శనలో భాగస్వామ్యులయ్యారు. చేతిలో జాతీయ జెండాలు పట్టుకుని, గోమాత జాతీయ మాతగా గుర్తింపు పొందాలని నినాదాలు చేస్తూ సాగిన ఈ ర్యాలీ నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంది.?ఈ కార్యక్రమంలో నమో మిషన్ వందే గోమాత వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య మద్విరాజ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, కో-ఫౌండర్ లు జూపెల్లి ధీరజ్, వేణు, దీపక్, అదిశేషు, నవీన్, మాజీ కార్పొరేటర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గోమాత ట్రస్ట్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# బుల్లెట్ ట్రైన్ సూర్యాపేటకు వచ్చేంతవరకు-పోరాటం చేయాల్సిందే!

**బుల్లెట్ ట్రైన్ సాధన సమితి చేసే పోరాటానికి మద్దతునిచ్చి మాట్లాడిన**

**సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి**

**సూర్యాపేట (మీడియా టుడే-: ప్రతినిధి) ఆగస్టు 19**

సూర్యాపేట ప్రజల చిరకాల స్వప్నం రైల్వే మార్గం, కాగా ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ శంషాబాద్ నుండి సూర్యాపేట మీదుగా విజయవాడ హైవే వెంబడి చెన్నై వరకు వెళుతుందని ముందుగా ప్రకటన చేసిన మాట ప్రకారం గా ప్రభుత్వం నిలబడాలని సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి ప్రభుత్వాలను కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు యాదగిరి మద్దతు తెలిపి మాట్లాడారు.మాట మార్చినంత ఈజీగా రైల్వే మార్గాన్ని కూడా మార్చారని తిరిగి మొదటి సూచన మేరకే సూర్యాపేట నుండి బుల్లెట్ ట్రైన్ విజయవాడ మీదుగా చెన్నై వెళ్లే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూర్యాపేటకు రైల్వే స్టేషన్ రావాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం ఆరవ రోజు నిరాహార దీక్షలకు కూర్చున్న ఆర్యవైశ్యులకు మద్దతు నుంచి మాట్లాడారు.సూర్యాపేట జిల్లా కేంద్రానికి రైల్వే మార్గం వస్తే ఈ ప్రాంతమంతా పారిశ్రామికంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్ ను మొదట సూర్యాపేటకు కేటాయించి తర్వాత మార్గాన్ని మార్చడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కలగచేసుకొని కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి సూర్యాపేట జిల్లా కేంద్రానికి 65వ నెంబర్ జాతీయ రహదారికి సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడంతో పాటు సూర్యాపేటను రైల్వే కారిడర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాగిన విధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఉద్యమం జరుగుతుందని ఏనాటికైనా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించి తీరుతామన్నారు .బుల్లెట్ ట్రైన్



సాధించేందుకు తనవంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చిన తాము ముందు ఉంటామని అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధించుకునేందుకు ప్రజలంతా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా కోరారు

# గౌడెల్లి రామకృష్ణమాదిగ మృతికి ఎమ్మార్పీఎస్ నేతల సంతాపం



**ఉప్పల్, ఆగస్టు 19(మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం వాస్తవ్యులు, దళిత జాతి ముద్దుబిడ్డ, కీర్తిశేషులు గౌడెల్లి రామకృష్ణమాదిగ మృతిపట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రంగ ప్రణయ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ, బొడ్డు శివ, అద్వైత్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణమాదిగ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని వారు ప్రార్థించారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ సమీక్ష




**సూర్యాపేట, ఆగస్టు 19 (మీడియా టుడే):**
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పోస్ట్ డ్రాఫ్ట్ కార్యకలాపాలు, డ్రాఫ్ట్ ప్రచురణపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. డ్రాఫ్ట్ ప్రచురణ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియను రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు ఉంటే సంబంధిత దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను అందజేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజ్, సీ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి సీహెచ్ రాజేశ్వరరావు, బీజేపీ నుంచి చల్లమల్ల నరసింహ, ఎండీ హబిద్, బీఎస్పీ నుంచి ఎం. స్టాలిన్, బీఆర్ఎస్ నుంచి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నుంచి డి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ స్ఫూర్తితో ప్రజాసేవలో నకేరకంటి కళ్యాణ్

## అకాల మరణం చెందిన కుటుంబాలకు ఆర్థిక, బియ్యం సాయం




**తొర్రూరు, ఆగస్టు 19(మీడియా టుడే ప్రతినిధి):**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు నకేరకంటి కళ్యాణ్ పవన్ కల్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారు. గ్రామంలో అకాల మరణం చెందిన నకేరకంటి ముత్తయ్య, వంశీ, స్వప్న, భూలక్ష్మి కుటుంబాలను పరామర్శించి, చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ప్రజల కష్టాల్లో అండగా నిలవడమే తన లక్ష్యమని కళ్యాణ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, దినేష్, రాజు, శివ, జోసఫ్, స్వామితేజ్, కిరణ్, కిషోర్, సన్నీ, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్టపల్లి మల్లయ్య మృతదేహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల నివాళి

**మీడియా టుడే ఆగస్టు 19 త్రిపురారం ( నల్లగొండ జిల్లా బ్యూరో )**



త్రిపురారం మండల కేంద్రానికి చెందిన మిట్టపల్లి మల్లయ్య అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మల్లయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యు లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీపీ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి మల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల నాగమణి పాపిరెడ్డి (ఉపసర్పంచ్), మాజీ 7వ వార్డు సభ్యుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మజ్జిగపు శ్రీనివాస్ రెడ్డి (బంక్), అనుముల నారాయణ రెడ్డి, ఉల్లేందుల రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణతో పాటు జంగిలి శ్రీనివాస్, మజ్జిగపు వెంకటరెడ్డి, అనుముల సుధాకర్ రెడ్డి, బాతుకు నాగయ్య, నగిరి వెంకన్న, ఆంజనేయులు, తాటికొండ తిరుపతయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. మల్లయ్య మృతి పట్ల పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

# పాత వీడియోతో కొత్త డ్రామానా?ఎడిట్ చేసి నిన్నటి ఘటనగా చిత్రీకరణ

## కాంగ్రెస్ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తా"

## మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ -పోలుసాని లక్ష్మి నరసింహ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 19:**
తనకు సంబంధించిన పాత వీడియోను ఎడిట్ చేసి,అది నిన్న జరిగిన ఘటనగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడంపై మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీనరసింహారావు మండిపడ్డారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు చెందిన ఐఎన్‌సీ భూపాలపల్లి(×చీజబిదీప్త్రబజూఝశ్రీఖజూఝశ్రీశ్రీఎ) ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వాస్తవాలను వక్రీకరిస్తూ వీడియోను పోస్టు చేశారని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతంగా తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. మార్చి 10న యూనివర్సిటీ క్రాస్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి తన కారును ఢీకొట్టి ఆపకుండా వెళ్లేందుకు ప్రయత్నించారని తెలిపారు. వారిని అడ్డుకునే క్రమంలో జరిగిన వివాదంలోని కొంత భాగాన్ని మాత్రమే తీసుకుని వీడియోగా ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైందని, కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని స్పష్టం చేశారు. తాను రమణారెడ్డి అనుచరుడిననే విషయాన్ని బహిరంగంగానే చెబుతున్నానని, తన రాజకీయ జీవితంలో మొదటి నుంచి ఆయనతోనే ఉన్నానని తెలిపారు. పేదలు, ప్రజలకు సేవ చేయడం,రాజకీయాల్లో నిబద్ధతతో ఉండటం వంటి విలువలను ఆయన నుంచి నేర్చుకున్నామని పేర్కొన్నారు. తమ నాయకుడి పేరును ప్రస్తావిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే తమపై,తమ నాయకుల,కార్యకర్తలపై కేసులు పెట్టడం, ఆరోపణలు చేయడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. గణపురం ప్రాంతంలోని వంతెన నిర్మాణం, చెరువుకు నీటి విడుదల వంటి సమస్యలపై తాము ప్రజల తరఫున ప్రశ్నించామని తెలిపారు. ప్రజా ఒత్తిడి,తమపోరాటం తర్వాతేసంబంధిత సమస్యలపై ప్రభుత్వం స్పందించిందని పేర్కొన్నారు. పాత ఘటనలను కొత్తవిగా చూపిస్తూ వీడియోలను ఎడిట్ చేసి ప్రచారం చేయడం మానుకోవాలనిహెచ్చరించారు. తనపై, తమ నాయకుల, కార్యకర్తలపై తప్పుడు ఆరోపణలు,అసత్య ప్రచారం కొనసాగితే ఇకపై మౌనంగా ఉండబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నామని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలోసహజమేనని, అయితే వ్యక్తిగతంగా కించపరిచేలా తప్పుడు వీడియోలు ప్రచారం చేయడం సమంజసంకాదనిపేర్కొన్నారు. ఈసమావేశం లోగణపురం ,భూపాలపలినాయకులు, పట్టణ మాజీ అధ్యక్షులు కటకం జనార్దన్,మాజీమండల అధ్యక్షుడుమోతె కరుణాకర్‌రెడ్డి ,మాజీపీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డిపూర్ణచంద్రారెడ్డి,జిల్లా నాయకులు సెగ్గెం సిద్ధూ,మాడ హరీష్ రెడ్డి,పిన్నింటి శ్రీనివాస్‌రావు,సింగణవేణి చిరంజీవి,మాజీ కౌన్సిలర్ మురళీ,హఫీజ్, గాజర్ల చింటూ గౌడ్,మామిండ్ల సాంబయ్య, పిన్నింటిమణిదీప్‌రావు, మహేందర్,పబ్బ రవీందర్, మార్క సాయిగౌడ్,వాజీత్ తదితరులు పాల్గొన్నారు.

# జేడీ మల్లంపల్లిలో ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

## ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లతో సందడిగా వేడుకలు

## జ్ఞాపకాలను శాశ్వతంగా బంధించే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయం



**జేడీ మల్లంపల్లి, ఆగస్టు 19 ( మీడియా టుడే):**
జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ స్టూడియో అధినేత బక్కి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మండలంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వారంతా ఒకే వేదికపై కలుసుకుని కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బక్కి నాగరాజు మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, మనిషి జీవితంలోని విలువైన క్షణాలను, మధురమైన జ్ఞాపకాలను శాశ్వతంగా భద్రపరిచే గొప్ప కళ అని పేర్కొన్నారు. ఒక సంఘటన కాలగర్భంలో కలిసిపోయినా, దానికి సంబంధించిన ఫోటో మాత్రం ఆ జ్ఞాపకాన్ని ఎప్పటికీ సజీవంగా ఉంచుతుందని తెలిపారు. వివాహాలు, పుట్టినరోజులు, శుభకార్యాలు, పండుగలు, సామాజిక కార్యక్రమాలు, రాజకీయ కార్యక్రమాలు, వివిధ వేడుకల్లో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. ప్రజల జీవితంలోని మరపురాని క్షణాలను తమ కెమెరాల్లో బంధించి భవిష్యత్ తరాలకు అందిస్తున్న ఫోటోగ్రాఫర్ల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఫోటోగ్రఫీ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆధునిక కెమెరాలు, డ్రోన్లు, వీడియో ఎడిటింగ్, డిజిటల్ టెక్నాలజీ వంటి అనేక మార్పులు వస్తున్న నేపథ్యంలో ఫోటోగ్రాఫర్లు కూడా ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను నేర్చుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో నాణ్యమైన సేవలు అందిస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఒగా ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉండి పరస్పరం సహకరించుకోవాలని, వృత్తిపరంగా ఎదురయ్యే సమస్యలను అందరూ కలిసి పరిష్కరించుకోవాలని అన్నారు. ఒకరి విజయాన్ని మరొకరు ప్రోత్సహిస్తూ ఫోటోగ్రఫీ రంగ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేశాయి. కేక్ కట్ అనంతరం అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి నరేష్, గోరంట్ల ప్రణయ్, ఎనగందుల అరుణ్, భయ్యా రాజేందర్, భూక్య రాజేందర్, ప్రకాష్ తదితర ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# తక్కువ వర్షపాతం నేపథ్యంలో పంటల ఎంపికపై రైతులకు అవగాహన

**జేడీ మల్లంపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 19 ( మీడియా టుడే):**
ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల సాగు చేపట్టాలని, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు అవగాహన కల్పించారు. అధిక నీటి అవసరం ఉన్న వరి వంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు రైతులకు సాగు ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహకాలు, సహాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్షాధార పంటలు సాగు చేసే రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ వర్షపాతం పరిస్థితులకు అనుకూలమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. తక్కువ కాలపరిమితి కలిగిన పంటల సాగు, పంట మార్పిడి విధానాలను అవలంబించడం ద్వారా వాతావరణ ప్రతికూల పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. పంటల సాగుకు అవసరమైన నీటి లభ్యతను అంచనా వేసేందుకు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వాతావరణ మార్పులు, వర్షపాతం అంచనాలు, పంటల ఎంపికకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల నుంచి తెలుసుకోవాలని సూచించారు .వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై గ్రామస్థాయిలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు,



సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏఓ) నల్లెల శ్రీధర్, రామచంద్రాపురం ఏఈఓ కావ్యతో పాటు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# భర్త ఉండగానే ప్రియుడితో లాడ్జిలో ఉన్న భార్య

## పోలీసులకు పట్టించిన భర్త



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్ట్ 19**
జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఓ లాడ్జిలో వివాహిత మహిళ తన ప్రియుడితో ఉండగా పోలీసులు పట్టుకున్న ఘటన కలకలం రేపింది. భర్త అశోక్‌కు అనుమానం రావడంతో లాడ్జికి వెళ్లి భార్య ప్రియుడితో ఉన్న విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చాడు గతంలోనూ ఇదే మహిళ తన ప్రియుడితో కలిసి తిరుగుతున్న విషయమై భార్యాభర్తల మధ్య వివాదం జరిగినట్లు సమాచారం. ఆ సమయంలో భర్త అశోక్ ప్రియుడిపై దాడి చేయడంతో కేసు నమోదై, ప్రియుడు జైలుకు వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అతడు అశోక్ భార్యతో సంబంధాన్ని కొనసాగించినట్లు భర్త ఆరోపిస్తున్నాడు. ఈ క్రమంలోనే బుధవారం కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ లాడ్జిలో భార్య తన ప్రియుడితో ఉన్నట్లు గుర్తించిన భర్త పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న పోలీసులు మహిళా పోలీసులతో కలిసి లాడ్జికి చేరుకుని, మహిళతో పాటు ఆమెతో ఉన్న వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. లాడ్జిలో వారు ఎందుకు ఉన్నారు, గతంలో జరిగిన వివాదాలు, ఇద్దరి మధ్య ఉన్న సంబంధంపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెలువడాల్సి ఉంది.

# ఉద్యోగులకు నిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జిల్లా బిఆర్ఎస్ నాయకులు పోరుబాట

**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల సాధనకై, పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని, పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులకు మద్దతుగా మరియు నిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గల అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ పోరు బాట కార్యక్రమానికి హాజరై అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మరియు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాయమై పోతున్నాడు మనిషి!

**ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి 27 కత్తి పోట్లు,**

**చదువు చెప్పిన విద్యార్థుల చేతిలో దారుణ హత్య.**

**మావోయిస్టులు, టెర్రరిస్టుల భయం ఒకప్పుడు**

**ఇప్పుడు మన పక్కనే పెరుగుతున్న డ్రగ్స్, మత్తు భయం!**



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 19**
రూపారెడ్డి దారుణ హత్య, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను చూసినప్పుడు ఒక విషయం తీవ్రంగా ఆలోచింపజేస్తోంది. ఒకప్పుడు మావోయిస్టులు, టెర్రరిస్టులు ఎక్కడో ఒకచోట మారణహోమం సృష్టిస్తారేమోనని సమాజం, దేశం భయపడేది, కానీ ఇప్పుడు పరిస్థితి మరింత భయానకంగా మారుతోంది.

**"ప్రమాదం ఎక్కడో దూరంలో లేదు... మన పక్కనే ఉంది!"**
సోషల్ మీడియాకు, మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్న కొందరు యువతలో పెరుగుతున్న విచక్షణారాహిత్యం, ఆగ్రహం, మానసిక అస్థిరత, మానవ సంబంధాల పట్ల నిర్లక్ష్యం కనిపిస్తున్నాయి. ఇవన్నీ సమాజానికి కొత్త రకం ప్రమాద సంకేతాలుగా కనిపిస్తున్నాయి.

**స్మశాన వాటికలోనే డ్రగ్స్, ఇది కేవలం ఒక ఘటన కాదు, ఒక హెచ్చరిక!**
13 ఆగస్టు 2026, సాయంత్రం సుమారు 4 నుంచి 5 గంటల మధ్య, యూసఫ్‌గూడ--కృష్ణకాంత్ పార్క్ పరిసరాల్లోని ఒక స్మశాన వాటికలో దాదాపు 8 మంది విద్యార్థులు గాంజా సేవిస్తున్నట్లు కనిపించారని ఆయన తెలిపారు. వారి వద్ద బ్యాగులు కూడా ఉన్నాయని, అదే సమయంలో అక్కడ దహన సంస్కారాలు జరుగుతున్నప్పటికీ ఎలాంటి సామాజిక స్పృహ లేకుండా వారు మాదక ద్రవ్యాల వినియోగంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. దహన సంస్కారాలు జరుగుతున్న చోట కూడా మత్తు కోసం వెతుకుతున్న స్థితికి యువత చేరిందంటే మనం ఎక్కడికి వెళు_న్నాం. ఈ సమాచారం నిజానిజాలను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, అవసరమైతే సీసీ కెమెరాలు, స్థానిక సమాచారం ఆధారంగా పూర్తి స్థాయి విచారణ చేపట్టాలి.

**మరో ప్రమాదకరమైన విషయం, భయంతో మౌనం!**
అక్కడ ఉన్న కొందరు యువకులు వారిని వారించాలనే ఆలోచనకు వచ్చినప్పటికీ, మనకెందుకులే ఏదైనా జరిగితే అనే భయంతో వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఇదే మరొక పెద్ద సామాజిక సమస్యతప్పును చూసి ప్రశ్నించలేని సమాజం చివరకు ఆ తప్పుకు మూగ సాక్షిగా మిగిలిపోతుందిడ్రగ్స్ వినియోగాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కేవలం పోలీసులదే కాదు. తల్లిదండ్రులు, విద్యా సంస్థలు, స్థానిక ప్రజలు, యువత, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

**మాయమై పోతున్నాడు మనిషి**
ఇది కేవలం ఒక వాక్యం కాదు. ఇది మన సమాజానికి కనిపిస్తున్న ఒక ప్రమాద సంకేతం. నిన్నటి వరకు మనిషిని మనిషిగా నిలబెట్టిన విచక్షణ, విలువలు, బంధాలు, బాధ్యత, భయం, గౌరవం ఇవన్నీ కొందరిలో మెల్లగా మాయమవుతున్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది.నిన్న ప్రిన్సిపాల్, మొన్న షాప్ ఓనర్, రేపు ఎవరుఇటీవ చోటుచేసుకుంటున్న వివిధ హింసాత్మక ఘటనలను చూస్తే భయం కలుగుతోంది. వాడు ఎప్పుడు ఎలా మారుతాడో అన్న భయం సమాజాన్ని వెంటాడుతోంది. మొన్న ప్రిన్సిపాల్‌పై దాడి, మరో సందర్భంలో అరువు ( ఉద్దెర ) ఇవ్వలేదని షాప్ ఓనర్‌పై దాడి, ఇలాంటి ఘటనల వెనుక మాదక ద్రవ్యాలు, మానసిక అస్థిరత, ఆవేశం, నేర ప్రవృత్తి వంటి అంశాల పాత్ర ఉందా అన్నది ప్రతి ఘటనలో అధికారులు లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**అదే భయం రేపటి రోజున మరింత తీవ్రమైన రూపం దాల్చకూడదు.**
సొంత వాళ్లనే వావి వరుసలు మరిచి హతమార్చే స్థాయికి మనిషి దిగజారితే అది కేవలం ఒక కుటుంబ విషాదం కాదు, మొత్తం సమాజానికి ప్రమాద ఘంటిక అయితే ప్రతి హింసాత్మక ఘటనకు డ్రగ్స్‌నే కారణమని ముందుగానే తేల్చడం సరైంది కాదు. కానీ డ్రగ్స్ వినియోగం నేర ప్రవర్తనకు దారి తీస్తుందా అనే అంశాన్ని ప్రతి కేసులో శాస్త్రీయంగా, చట్టపరంగా పరిశీలించాల్సిన అవసరం మాత్రం ఉంది.స్మశానాలు కూడా డ్రగ్స్ అడ్డాలుగా మారితేఒక్కసారి ఊహించండిమనుషులు తమ ఆత్మీయులకు చివరి వీడ్కోలు చెప్పే స్మశాన వాటికలే మాదక ద్రవ్యాల వినియోగానికి వేదికలుగా మారుతున్నాయంటే, పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

**స్మశానంలో శరీరాలు దహనం అవుతాయి**
బయట మన విలువలు, మంచితనం దహనం కాకూడదు. ఇది కేవలం పోలీసింగ్ సమస్య కాదు. ఇది సామాజిక సమస్య, ఇది తల్లిదండ్రుల సమస్య, ఇది యువత భవిష్యత్తు సమస్య, ఇది మన రాబోయే తరాల సమస్య.

**డ్రగ్స్‌పై ఉక్కుపాదం, చట్ట బద్ధంగా, ఆధారాలతో!**
మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు తప్పనిసరి అయితే అదే సమయంలో యువత, అమాయకులను, అనవసరంగా ఇబ్బంది పెట్టకుండా, స్పష్టమైన ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్, శాస్త్రీయ పరీక్షలు, విశ్వసనీయ సమాచారం, చట్ట పరమైన ప్రక్రియ ఆధారంగా చర్యలు తీసుకోవాలి.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కఠినమైన చట్టాలు,**
రాష్ట్ర స్థాయిలో ఙ+ పర్యవేక్షణలో స్పెషల్ ఆపరేషన్ టీం ఏర్పాటు,ఈ ఆపరేషన్ టీం లో పనిచేస్తున్న అధికారులకు పనితీరును బట్టి ప్రమోషన్లు వచ్చేలా ఏర్పాటు, రాజకీయాల ఒత్తిళ్లు లేకుండా ఉండేలా చూడాలి.

**విద్యార్థుల్లో డ్రగ్స్ వినియోగంపై నిరంతర నిఘా,**
పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో డ్రగ్స్ సరఫరాపై కఠిన చర్యలు స్మశాన వాటికలు, పార్కులు, నిర్మానుష్య ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, డ్రగ్స్ సరఫరా చేసే నెట్‌వర్క్‌లను మూలాల వరకు గుర్తించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్‌కు బానిసైన యువతకు చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైన కౌన్సెలింగ్, పునరావాసం. సోషల్ మీడియా దుర్వినియోగం, హింసాత్మక కంటెంట్‌పై కూడా అప్రమత్తత.

**సోషల్ మీడియా ం డ్రగ్స్ = భవిష్యత్ భూతాలా?**
సోషల్ మీడియా మన చేతిలో ఉన్న సాధనం డ్రగ్స్ మనిషిని తన చేతిలోకి తీసుకునే మత్తు, ఈ రెండింటి దుర్వినియోగం భవిష్యత్ తరాలను ఎంతగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడే ఆలోచించాలి. మన పిల్లలు టెక్నాలజీని ఉపయోగించాలి టెక్నాలజీకి బానిసలు కాకూడదు.

**మన యువత స్వేచ్ఛగా జీవించాలి**

**మాదక ద్రవ్యాల బానిసలుగా కాదు.**
డ్రగ్స్‌ను అరికట్టడం అంటే కేవలం నేరాన్ని అరికట్టడం కాదు, ఒక తరాన్ని కాపాడటం. ఈ రోజు స్మశాన వాటికలో గాంజా పీలుస్తున్న ఎనిమిది మంది విద్యార్థుల కథగా కనిపిస్తున్నది. రేపు ఒక తరం భవిష్యత్తును ప్రశ్నించే విషాదంగా మారకూడదు.మాయమై పోతున్నాడు మనిషి ముందే మేల్కొందాం. వ్యాసకర్తబెక్కెం వేణుగోపాల్ రెడ్డి. పిసిసి అధికార ప్రతినిధికొల్లాపూర్ నియోజక వర్గం

# ప్రోత్సాహక బహుమతుల పంపిణీ

**అనంతగిరి ఆగస్టు 19 మీడియా టుడే-:**



పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వారికి అనేకమంది దాతలు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు రావెళ్ల శ్రీనివాస్ టీచరు, రెండు వేల రూపాయలు నెల్లూరు శ్రీధర్ టీచర్ 1116 రూపాయలు , వాసిరెడ్డి రాము వెయ్యి రూపాయలు మరియు బండ్ల కర్ణాకర్ టీచర్ 500 మార్కుల కంటే పైగా వచ్చిన ఏడుగురు విద్యార్థులకు ఐఐటి స్టడీ మెటీరియల్ ఇచ్చినారు అంతేకాక కొడారు సత్యనారాయణ గారు ,షేక్ మదర్ సాహెబ్ గారు డిక్షనరీలను అందజేసినారు 6 నుండి 9 తరగతులలో గత సంవత్సరము ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు సామినేని ధన గోవర్ధన్, గంగూరి గంగయ్య, నెల్లూరి బుచ్చి రామయ్య, ప్రసాద్ రావు ,నెల్లూరి సరోజ వెంకటేశ్వరరావు డిక్షనరీలను అందజేసినారు

# విద్యార్థినుల భద్రత, సౌకర్యాలపై నిర్లక్ష్యం వద్దు

**- మెనూ అమలులో రాజీ పడొద్దు.. పరిశుభ్రత పాటించాలి- సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**



**భద్రాచలం/దుమ్ముగూడెం ఆగస్టు 19(మీడియా టుడే**
కళాశాల ఆవరణ, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని సమయానికి వేడిగా అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు .బుధవారం దుమ్ముగూడెం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, డార్మెటరీ, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, వంటశాల, మరుగుదొడ్లు, కళాశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న వసతులు, భోజనం, పారిశుధ్య పరిస్థితులపై ప్రిన్సిపాల్, వార్డెన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొద్దిసేపు లెక్చరర్‌గా వ్యవహరించిన సబ్ కలెక్టర్ విద్యార్థినులతో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థినులు చదువుపైనే పూర్తి దృష్టి సారించాలని సూచించారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి, సమయాన్ని చదువుకు కేటాయించాలని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను కళాశాలలో చేర్పిస్తున్నారని, వారి ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కళాశాలలోకి బయటి వ్యక్తులు ప్రవేశించకుండా వాచ్‌మెన్ 24 గంటలు విధుల్లో ఉండేలా చూడాలని, విద్యార్థినులు అనవసరంగా కళాశాల వెలుపలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో విషపూరితమైన క్రిమికీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున విద్యార్థినులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, వర్షాకాలంలో తాజా కూరగాయలతో ఆహారం తయారు చేసి సమయానికి వేడిగా వడ్డించాలని ఆదేశించారు. వంట చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.కళాశాల పరిసరాల్లో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని, సైడ్ డ్రెయిన్లలో పూడిక తొలగించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెంది విద్యార్థినులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, పారిశుద్ధ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఏఎన్ఎం 24 గంటలు విద్యార్థినులకు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.కళాశాలలో మంచినీటి సమస్య ఉందని ప్రిన్సిపాల్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. దీంతో కళాశాల ప్రాంగణంలోని బోరును మరమ్మతు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ జన్మదిన వేడుకలు

**- గిరిజన సంక్షేమం, అభివృద్ధికి రాహుల్ విశేష కృషి: అధికారులు**

**భద్రాచలం,ఆగస్టు 19(మీడియా టుడే**
భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ జన్మదిన వేడుకలను ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో రాహుల్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.గిరిజన సంక్షేమం, విద్య, ఉపాధి, సంస్కృతి పరిరక్షణ తదితర రంగాల్లో రాహుల్ చేపట్టిన కార్యక్రమాలను అధికారులు ఈ సందర్భంగా అభినందించారు. గిరిజన మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు భద్రగిరి మార్ట్, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ట్రైబల్ మ్యూజియం, కోయ తెగల చరిత్రను భావితరాలకు అందించేందుకు ఇలవేల్పుల పుస్తకం వంటి కార్యక్రమాలు ప్రత్యేక గుర్తింపు పొందాయని పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు జాతీయ స్థాయిలో భద్రాచలం ఐటీడీఏకు గుర్తింపు రావడం గర్వకారణమన్నారు. గిరిజనుల అభివృద్ధికి రాహుల్ చేస్తున్న కృషి మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.అనంతరం అధికారులు, సిబ్బంది రాహుల్‌కు కేక్ తినిపించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భద్రగిరి మార్ట్‌లోనూ వేడుకలు..భద్రగిరి మార్ట్ సిబ్బంది కూడా రాహుల్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మార్ట్ సిబ్బంది కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ భద్రగిరి మార్ట్ సిబ్బంది తన జన్మదినాన్ని గుర్తుంచుకుని వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో కస్టమర్లను మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తూ అమ్మకాలను పెంచి భద్రగిరి మార్ట్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.పచ్చదనం కోసం మొక్కలు నాటిన రాహుల్..జన్మదిన సందర్భంగా భద్రాచలం పాత మార్కెట్ సెంటర్‌లోని భద్రగిరి మార్ట్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో రాహుల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు



నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, అవి ఆరోగ్యంగా పెరిగేలా నిరంతరం సంరక్షించాలని అన్నారు. భద్రాచలం పట్టణాన్ని హరిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు, వృక్ష ప్రేమికులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, భద్రగిరి మార్ట్ ఇన్‌చార్జి మేనేజర్ జయరాజ్, సిబ్బంది, గ్రీన్ భద్రాద్రి ప్రతినిధులు, వృక్ష ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# పంది పిల్లకు అరుదైన శస్త్ర చికిత్స

**పుట్టుకతో మల మూత్ర ద్వారాలు లేని పందిపిల్లకు శస్త్ర చికిత్సతో ద్వారాల ఏర్పాటు**

**కోదాడ, ఆగస్టు 19 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో పందిపిల్లకు అరుదైన శస్త్ర చికిత్స. వివరాల్లోకి వెళ్తే చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఒక జంతు యజమాని ఉపాధికోసం గత కొన్ని సంవత్సరాలుగా పందులను సాదుకుంటున్నాడు. ఈ మధ్య ఒక తల్లి పంది పిల్లలకు జన్మనిచ్చింది. అందులో ఒక పిల్ల పొట్ట రోజు రోజుకి ఉబ్బిపోవడం సరిగా పాలుతాగకపోవడం తో అనుమానం వచ్చిన రైతు పిల్లను పట్టుకొని చూడగా మాల మూత్ర ద్వారాలు కనిపించలేదు సుమారు 25 రోజులుగా పేడ వేయకుండా ఉండడంతో పొట్ట బాగా ఉండిపోయింది. గమనించిన రైతు వెంటనే కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించగా పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అత్యవసర శస్త్ర చికిత్స నిర్వహించి కృత్రిమంగా మల మూత్ర ద్వారాలు ఏర్పాటు చేశారు . ద్వారం ఏర్పాటు చేసిన వెంటనే కడుపులో పేరుకుపోయిన కంపు పట్టిన పేడ అంతా బైటకు వచ్చి పందిపిల్ల మామూలు పరిస్థితికి వచ్చింది. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మాట్లాడుతూ మూత్రం ఎప్పుడో ఒక చుక్క పడడం వలన కడుపులో విష ప్రభావం కొంత తగ్గడం వలన పంది పిల్ల ఇన్ని రోజులు ప్రాణాలతో ఉందని ఆ చుక్కలు కూడా పడకపోయినా ఉంటే ఎప్పుడో చనిపోయేదని, పందుల్లో ఇలాంటి సమస్య ఇంతవరకూ రాలేదని, తొలిసారిగా పందిపిల్లకు శస్త్రచికిత్స నిర్వహించడం జరిగింది అన్నారు. చికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సిరిపురపు



సురేంద్ర, సిబ్బంది కొండా సాయికృష్ణ,బడేటి శివ కాంపాటి చంద్రకళ పాల్గొన్నారు.

# దేవరంపల్లిలో ఘనంగా దుర్గామాత, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన





**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 18**
చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గామాత, శ్రీ పోచమ్మ తల్లి దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.సర్పంచ్ నరహరి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతలు గ్రామ ప్రజలను సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా కాపాడాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి అమ్మవారి కృపాకటాక్షాలను పొందాలని కోరారు.నూతన దేవాలయాల నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని, భక్తులకు ప్రశాంతమైన ఆధ్యాత్మిక అనుభూతి లభిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రామకృష్ణకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాళి

**-- కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా**

**ఉప్పల్, ఆగస్టు 19(మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం బీఆర్ఎస్ నాయకుడు గౌడెల్లి రామకృష్ణ పార్థివదేహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యోగమే లక్ష్యం కావాలి

## మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

మందమర్రి, ఆగష్టు 19,మీడియా టుడే.



మందమర్రి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పోటీ పరీక్షల్లో విజయవంతంగా నిలబెట్టడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకి కాకూడదు. ప్రతి పేద విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం సాధించే స్థాయికి ఎదగాలి అనే లక్ష్యంతో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందమర్రిలో ఏర్పాటు చేసిన కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల యువతకు ఖరీదైన కోచింగ్ భారం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కల ఉన్న ప్రతి యువతికి ఈ కేంద్రం ఒక బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకుని పట్టుదలతో చదవాలని సూచించారు. అవకాశం మీ ముందుకు వచ్చింది.ఇక విజయాన్ని మీ కష్టంతో సాధించాలి అని యువతకు మంత్రి దిశానిర్దేశం చేశారు.మందమర్రి నుంచి అత్యధిక సంఖ్యలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నైపుణ్యాభివృద్ధి, ప్రత్యేక శిక్షణ, ఉద్యోగ అవకాశాల అనుసంధానం ద్వారా యువత భవిష్యత్తుకు బలమైన మార్గం చూపుతున్నామని తెలిపారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో నీళ్లు, నిధులు, నియామకాలు" ప్రధాన ఆకాంక్షలని, యువతకు నియామకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతల్లో ఒకటని అన్నారు.యువత భవిష్యత్తును దెబ్బతీసే రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉండి, వారి కెరీర్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. యువతకు కేసులు కావాలా? ఉద్యోగాలు కావాలా? మీ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోవాలి"అని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు సాధించడం కూడా యువతకు మంచి అవకాశమేనని అన్నారు. కేటీఆర్ ఒక్కరే అమెరికా వెళ్లాలా? తెలంగాణ యువత విదేశాలకు వెళ్లి మంచి ఉద్యోగాలు సాధించకూడదా? అని ప్రశ్నించారు.మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో ఖావీజూవీ ద్వారా తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ తెలిపారు. ప్రభుత్వ శాఖలు, కాకా ఫౌండేషన్ అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను మార్చుకోవాలని పిలుపునిచ్చారు.ఒక కోచింగ్ సెంటర్ ప్రారంభం కావడం మాత్రమే కాదు. ఇక్కడి నుంచి వందలాది మంది యువత ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే లక్ష్యం అని నాయకులు పేర్కొన్నారు. మందమర్రి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ విజయాల పరంపర సృష్టించాలని మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అధికారులు, కాకా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ఓటర్లు తమ పేరు ముసాయిదా ఓటరు జాబితాలో లేనంత మాత్రాన జాబితా నుండి పేరు తొలగించినట్లు కాదు

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి ఆగస్టు 19



అర్హులైన ప్రతి ఓటరు పేరును ఎలక్టరోల్ జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని, ముసాయిదా జాబితాలో పేరు లేనంత మాత్రాన తొలగించినట్లు కాదని వారికి నోటీసులు ఇచ్చి తగిన ఆధారాలు తీసుకొని తిరిగి జాబితాలో చేర్చడం జరుగుతుందని ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ కే సురేంద్రమోహన్ ఐఏఎస్, ( వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యదర్శి) అన్నారు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి జిల్లాలోని తహసిల్దారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ముసాయిదా ఓటరు జాబితా పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ఏదైనా కారణం చేత ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వనివారు ఇప్పుడు కూడా ఫారం 6 ద్వారా తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చని, అదేవిధంగా ముసాయిదా ఓటరు జాబితాలో ఎనామిలీస్ జాబితాలో పేర్లు ఉన్నవారు, నో మ్యాపింగ్ జాబితాలో పేర్లు ఉన్నవారు ఏ ఈ ఆర్ ఓ ల ద్వారా నిర్వహించే హియరింగ్ కు హాజరై తగిన గుర్తింపు కార్డులను ఆధారంగా చూపించాల్సి ఉంటుందని లేనిపక్షంలో వారి పేర్లను తుది జాబితా నుండి తొలగించడం జరుగుతుందన్నారు. అనామలీస్ జాబితా అంటే ఓటరు పేరు, పుట్టిన తేదీ లేదా చిరునామా గత ఓటరు జాబితాలో ఉన్న దానికంటే భిన్నంగా ఉంటే అలాంటి వారి పేర్లను అనామిలీస్ జాబితాలో పేర్కొనడం జరిగిందన్నారు. అదే విధంగా బి ఎల్ వో ల ద్వారా మ్యాపింగ్ కానీ ఓటర్లకు నోటీసులు అందజేయడం జరుగుతుందని వారు ఏ ఈ ఆర్ ఓ ల ద్వారా నిర్వహించే హియరింగ్ కు హాజరై 11 రకాల గుర్తింపు కార్డులలో ఎదో ఒక గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది. హియరింగ్ ఎప్పుడు నిర్వహిస్తారు, ఎక్కడ నిర్వహిస్తారు అనేది నోటీసులో పేర్కొనడం జరుగుతుందన్నారు. నోటీసులు అందజేయడంలో నోటీసులు అందుకున్న వారికి హియరింగ్ కు తీసుకురావడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఓ లు బి. ఎల్వోలు సమన్వయంతో పని చేసి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగికుండా చూసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం వనపర్తి జిల్లాలో 237006 ఓటర్లతో ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. ఓటరు జాబాను అన్ని గుర్తింపు పొందిన ఎలాజకీయ పార్టీల అధ్యక్షులకు అందజేయడం జరిగిందనారు. అదే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో ముసాయిదా ఓటర్ జాబితాను ఉంచడం జరిగింద 15-6-2026 నాటికి వనపర్తి జిల్లాలో 275570 ఓటర్లు ఉండగా ప్రస్తుతము విడుదల చేసిన ముసాయిదా జాబితాలో 237006 ఓటర్లు నమోదు అయినట్లు వివరించారు. గత ఓటర్ జాబితా కంటే 38564 మంది ఓటర్లు తక్కువగా నమోదు అయినట్లు తెలియజేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో అనామలీస్ జాబితాలో 74462 మంది ఓటర్ల పేర్లు ఉన్నాయని, గత ఓటరు జాబితాలో ఉన్న ఓటరు పేరు కంటే ఈసారి ఇనుమరేషన్ ఫారంలో భిన్నంగా పేర్కొనడం లేదా పుట్టిన తేదీ వేరుగా ఉండడం చిరునామా మారటం వంటి వారి పేర్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వారు నోటీసులు తీసుకున్నప్పటికి హియరింగ్ కు రాకుండా 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక కార్డును చూపిస్తే సరిపోతుందన్నారు. అదేవిధంగా బిఎల్ఓ ల ద్వారా మ్యాపింగ్ కాని వారు 12027 మంది ఓటర్లను గుర్తించడం జరిగిందని వారు తగిన ఆధారాలతో ఏ ఈ ఆర్ వో లు నిర్వహించే హియరింగ్ కు ఖచ్చితంగా రావల్సి ఉంటుందన్నారు. మొత్తం 86489 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుంది. నో మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారు తేదీ 1-7-1984 కంటే ముందు జన్మించిన వారు ఉంటే తన గుర్తింపు కార్డు సమర్పిస్తే సరిపోతుంది. 1984 నుండి 2007 మధ్యలో జన్మించిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి లేదా తండ్రి గుర్తింపు కార్డు ఆధారంగా చూపించాల్సి ఉంటుంది. 2007 తర్వాత పుట్టిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి మరియు తండ్రి ఇద్దరి గుర్తింపు కార్డులు సమర్పించాల్సి ఉంటుందని తెలియజేసారు. 316 ఉన్న పోలింగ్ కేంద్రాలను కొత్తగా మరో 6 పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలింగ్ కేంద్రాల సంఖ్య 322 కు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా ఒకటి 10, 2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అవుతున్న యువతీ యువకులు సైతం ఇప్పుడు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ టి వినోద్ కుమార్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి

## ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



ములుగు జిల్లా ఆగష్టు19(మీడియా టుడే)

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలనిరాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి నెల గ్రామ స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాలకు కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరుకాకుండా తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీల భూ సమస్యలకు సంబందించిన కేసులను పరిశీలించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ ల పై దాడులను అరికట్టడంలో పూర్తిగా సహకరించాలని, క్రైమ్ రేట్ తగ్గేలా , పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేని యెడల కమిషన్ చర్యలకు సిఫారస్సు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు , సభ్యులు పలు సమస్యలపై కమిషన్ కి వివరించారు.ఎస్సి, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నేరుగా అందేందుకు వివిధ సంఘాలు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు రావడం, సమీక్ష జరపడం సంతోషంగా ఉందని, చైర్మన్ సూచనలు, సలహాలతో తాము ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని, కమీషన్ చైర్మన్ సూచించిన సలహాలు, సూచనలను తప్పక పాటిస్తామని తెలిపారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, ఏ ఎస్ పి ఏటూరు నాగారం మనన్ భట్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఆర్ ఓ రవి కుమార్, ఎస్సి అభివృద్ధి అధికారి కొమురయ్య, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీల అట్రాసిటీ కమిటీ సభ్యులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల కేంద్రంలో ప్రైవేటు భవనాలలో ప్రభుత్వ పాలన

## బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య

## బిజెపి పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి - బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 19

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్నమల్లయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య విమర్శించారు. అధికారంలోకి వచ్చి కాలం గడుస్తున్నా ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని, హామీల అమలుపై ప్రశ్నిస్తే ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. బుధవారం చిన్నంబావి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్నమల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను ఆకట్టుకునేందుకే పరిమితమయ్యాయని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, వికలాంగులకు రూ.6 వేలు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెంచిన పింఛన్లు, రైతుబంధు పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ఎన్నికల హామీలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అని సందర్భంగా అన్నారు. జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నంబావి మండలమైన కనీస అభివృద్ధి లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం దారుణమన్నారు. మహిళలకు కనీసం మరుగుదొడ్ల సదుపాయం కల్పించలేని పాలకులు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక ప్రజలు వైద్యం కోసం 25 నుంచి 30 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. శ్రీశైలం ముంపు ప్రాంతాలు కావడంతో పాములు, విషపురుగుల బెడద ఉన్నప్పటికీ అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం ప్రజల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మండలంలోనే ఈ పరిస్థితి ఉంటే.. కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో ప్రజలే అర్థం చేసుకోవాలి" అని జగ్గారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. చిన్నంబావిలో వెంటనే ప్రాథమిక ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నీళ్ల పక్కనే ఉన్నా రైతులకు సాగునీరు కరువుకృష్ణానది, రిజర్వాయర్లు సమీపంలో ఉన్నా రైతులకు సాగునీరు అందకపోవడం పాలకుల వైఫల్యమేనని ఆయన అన్నారు. గోపాల్‌దిన్నె రిజర్వాయర్ నుంచి రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందించాలని డిమాండ్ చేశారు. చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. రైతుల ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన పథకాలు నిర్లక్ష్యానికి గురికావడం వెనుక ప్రభుత్వ వైఫల్యం ఉందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తాం అని సందర్భంగా అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ.. చిన్నంబావి మండలంలోని సమస్యలను పరిష్కరించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని దేవాదాయ శాఖకు చెందిన 84 ఎకరాల భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. భూమికి ప్రహరీ నిర్మించాలని, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, వ్యవసాయశాఖ, కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యల






పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దేవాదాయ భూముల సమస్యను మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించకపోతే నిరాహార దీక్ష చేపడతామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించకపోతే రైతులను సమీకరించి ధర్నాలు, ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే రాజకీయ మూల్యం తప్పదు కేవలం అధికారంలో ఉండటం మాత్రమే పాలన కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించడమే నిజమైన పాలన అని బీజేపీ నాయకులు అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడితే రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం ఎదురవుతుందని హెచ్చరించారు. లేక పోతే గ్రామ గ్రామాన ప్రజలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్, కావలి గోపాల్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జింకల కిరణ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందుల వార్షిక ఇండెంట్ లను పారదర్శకంగా పెట్టాలి

## జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్



ములుగు జిల్లా ఆగష్టు19(మీడియా టుడే)

మందుల కొరతను నివారించేందుకు.. మందుల వార్షిక ఇండెంట్ లను ఆస్పత్రిలోని అన్ని స్పెషలిస్ట్ విభాగాల సంబంధిత వైద్యులు ఫార్మసీ అధికారులు సంయుక్తంగా సమన్వయంగా అవసరమైన ఇండెంట్లను రూపొందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు బుధవారం ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర వైద్య మరియు మౌలిక సౌకర్యాల అభివృద్ధి సంస్థ (టి జి ఎం ఎస్ ఐ డి ) సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రికి చెందిన అన్ని స్పెషలిస్ట్ విభాగాధిపతులు అసోసియేట్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫార్మసీ విభాగం అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు సర్జికల్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మందుల కొరత నివారించేందుకు సెంట్రల్ మెడిసిన్ స్టోర్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంగా మందుల కొరత రాకుండా చూసుకోవాల న్నారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలకు చెందిన వైద్యులందరూ సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ద్వారా సరఫరా అవుతున్న మందులు సర్జికల్స్ ఆసుపత్రి అవసరాల మేరకు వినియోగం ఆధారంగా ఎప్పటికప్పుడు మందులను తెప్పించుకుంటూ మందుల కొరత రాకుండా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వపు వరంగల్ సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ్ ఫార్మసీ ఆఫీసర్ ఉప్పు భాస్కరరావు మాట్లాడుతూ ఇకపై తరచూ ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో వైద్యులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ మందుల కొరత నివారించవచ్చని అన్నారు సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ఆసుపత్రులకు సరఫరా చేస్తున్న 628 మందుల, 536 సర్జికల్స్ సంబంధించిన బుక్లెట్లను ఆస్పత్రిలోని అందరు వైద్యులకు అందజేశారు. ఈసందర్భంగా సి ఎం ఎస్ ద్వారా పంపిణీ అయ్యే పుస్తకాలను వైద్యులకు అందించారు.ఈ సమావేశంలో జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బిక్షపతి రావు, తోపాటు డాక్టర్ రామ్మోహన్ డాక్టర్ ఉషారాణి,డాక్టర్ శ్రీకళ,డాక్టర్ లక్పతి డాక్టర్ సుప్రియ డాక్టర్ అనూష ఫార్మసీ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, ములుగు జిల్లా సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఫార్మసీ అధికారులు సమ్ములు, కే శ్రీనివాస్ సి ఎం ఎస్ సిబ్బంది పి రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 19, 2026**

జిల్లాలో గర్భిణులు, బాలింతలు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, వైద్యారోగ్య శాఖ 'అంకురం ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భం దాల్చిన నుంచి ప్రసవం అయ్యే వరకు తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు. గర్భిణుల్లో ఆరోగ్య సమస్యలు ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, వారిని సంరక్షించాలన్నారు. ఎన్ఎంఆర్ సంఖ్యను సింగిల్ డిజిట్ కి పరిమితం చేయడమే అంకురం కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రత్యేక ప్రణాళికల ద్వారా గర్భిణులు, బాలింతలు, శిశువుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు గర్భిణులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా వైద్యాధికారులు గర్భిణులు తప్పనిసరిగా సంబంధిత చికిత్సలు తీసుకునేలా పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. సంకల్ప్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టి, నవజాత శిశువుల మరణాలు గత సంవత్సరంతో 50 శాతం తగ్గించాలన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్యులు, వైద్యాధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు జ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు జంతుశాస్త్రం అధ్యాపకురాలుగా పనిచేస్తున్న పి. జ్యోతి కి ఉస్మానియా యూనివర్సిటీలో జంతుశాస్త్ర విభాగంలో "ఎ స్టడీ ఆన్ డైవర్సిటీ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ సాయిల్ ఆర్థ్రోపోడ్స్ ఫ్రమ్ సెలెక్టెడ్ విలేజెస్ ఆఫ్ నర్సంపేట్ అండ్ పాలొంచ మండల్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై డా. వై. సునీల కుమారి గారి పర్యవేక్షణలో పీహెచ్‌డీ (పీహెచ్డీ) పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను సాధించినందుకు గాను, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్. సునీత జ్యోతి ని అభినందించారు. ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థినీ, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. సునీత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## రామకృష్ణకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాళి

### -- కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా

**ఉప్పల్, ఆగస్టు 19(మీడియా టుడే ప్రతినిధి):**



నాచారం బీఆర్ఎస్ నాయకుడు గౌడెల్లి రామకృష్ణ పార్థివదేహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దౌలాపూర్‌లో మద్యానికి 'నో'.. గ్రామస్తుల సంచలన నిర్ణయం!

### మద్యం అమ్మితే రూ.25 వేలు ఫైన్

### సమాచారం ఇస్తే రూ.20 వేల రివార్డు!



**జగదేవ్ పూర్ : ఆగస్టు 19, (మీడియా టుడే)**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, కుటుంబాల్లో సంతోషం నెలకొనాలనే లక్ష్యంతో జగదేవ్ పూర్ మండలం దౌలాపూర్ గ్రామస్తులు గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సర్పంచ్ కుకునూరి కృష్ణ, ఉపసర్పంచ్ రామచంద్రం, పాలకవర్గం, గ్రామ పెద్దల సమక్షంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మద్యం విక్రయిస్తే రూ.25 వేల జరిమానా, సమాచారం అందించిన వారికి రూ.20 వేల నజరానా, మద్యం విక్రయించే ప్రదేశంలో సేవిస్తూ పట్టుబడితే రూ.10 వేల జరిమానా విధించాలని నిర్ణయించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తీర్మానానికి సహకరించాలని కోరుతూ ఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ సుభాష్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం పోరాటాల సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్‌ను బలపరచండి

### కార్మిక ఐక్యత,పోరాటాల పట్ల అవిశ్వాసం ఉన్న ఏకైక సంఘం ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాత్రమే

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర జనరల్ బాడీ లో సిఐటియు అఖిల భారత కోశాధికారి ఎమ్.సాయిబాబు పిలుపు




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఆర్టీసీలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు 38 వేలమంది ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తు ను నిర్ణయించడానికని అందువల్ల కార్మిక సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ ఆర్టీసీ సంస్థ రక్షణే ధ్యేయంగా ఐక్య పోరాటాల సారథిగా ఉన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ పెడరేషన్ ను ఆర్టీసీ కార్మికులందరూ బలపరచాలని భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు) అఖిలభారత కోశాధికారి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఖమ్మం లోని మంచికంటి హాల్లో రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన ఏర్పాటైన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సాయిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. సమావేశంలో ముందుగా వీరాంజనేయులు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబు ప్రసంగిస్తూ 2019లో ఆనాటి ప్రభుత్వం కార్మిక సంఘాల పై ఆంక్షలు విధిస్తే ఆర్టీసీ లోని కార్మిక సంఘాలన్నీ మౌనం దాల్చాయని కేవలం ఎస్ డబ్ల్యూఎఫ్ మాత్రమే తన శక్తి మేరకు కార్మిక సమస్యలపై స్పందించి పోరాడిందన్నారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ సుదీర్ఘకాల పోరాటాల వల్లనే 2026 లో సమ్మె జరిగిందన్నారు. త్వరలో జరగనున్న గుర్తింపు ఎన్నికల్లో కార్మికుల వైపు నిలిచే కార్మిక సంఘం కావాలా? ప్రభుత్వానికి,యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే సంఘాలు కావాలా కార్మికులు ఆలోచన చేయాలన్నారు. ఆర్టీసీలో కార్మికులు రిటైర్ అయ్యి ఏళ్ళు గడుస్తున్నా వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆర్టీసీకి నష్టాలు వస్తున్నాయి అంటే అది ప్రభుత్వ విధానాల మూలంగానే అన్నారు. పెరుగుతున్న డీజిల్ రేట్లు బస్సు విడిభాగాల రేట్లు ప్రభుత్వాల విధానాల ఫలితమేనని కానీ నష్టాల పేరుతో కార్మికులపై పనిభారాలు పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే పెంచిన పనిభారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిఎస్ రావు కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల పని పరిస్థితులు,పెరిగిన పనిభారాలు సమస్యల పట్ల యూనియన్ల వైఖరి,విలీనం అంశం, యాజమాన్యం అంగీకరించి అంశాల అమలు విషయాలు వివరించారు. ప్రభుత్వం అంగీకరించిన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం అంశం పట్ల విలీనం సమస్యపై సమగ్రమైన అధ్యయనం చేసి స్పష్టమైన వైఖరి తో ఉన్న ఏకైక సంఘం ఆర్టీసీలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాత్రమే అన్నారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్ అంశాన్ని ఎజెండాలో చేర్చడం ద్వారా వారు అపాయింట్మెంట్ అయిన డేట్ నుండే రెగ్యులర్ చేయాలని చర్చలలో అంగీకరింప చేశామని,సహజ మరణానికి కూడా 10 లక్షలు వచ్చే విధంగా యాజమాన్యం దగ్గర రిప్రజెంట్ చేసి యూబీఐ ద్వారా ఒప్పించామన్నారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు కేవలం కండక్టర్లే కాకుండా డ్రైవర్ల కేటగిరి మెకానికల్ కేటగిరి నుంచి కూడా పరీక్ష రాసేందుకు అవకాశం ఇవ్వాలని ఒప్పించామన్నారు. ఆర్టీసీలోని అన్ని సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన,స్పందించే ఏకైక సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీలో జరగబోయే గుర్తింపు ఎన్నికల్లో గెలిచిన సంఘానికి విలీన కమిటీలో ప్రాతినిధ్యం కల్పిస్తామని యాజమాన్యం ప్రకటించిందన్నారు. విలీనం ప్రతిపాదన పట్ల ఏపీఎస్ఆర్టీసీలో మాదిరిగా విలియం తర్వాత సమస్యలు రాకుండా సమగ్రమైన అధ్యనం చేసిన ఏకైక సంఘంగా ఎస్ డబ్ల్యూఎఫ్ నిలిచిందని అందువల్ల జరగబోయే గుర్తింపు ఎన్నికల్లో ఎస్ డబ్ల్యూఎఫ్ గెలుపు కార్మిక వర్గానికి అవసరమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నివేదికపై వివిధ రీజయన్ ల నుండి ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ పేరుతో ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడతా ఉందని కానీ పర్యావరణానికి మనమేమీ వ్యతిరేకం కాదని కేవలం ఆర్టీసీని రక్షించాలని మాత్రమే మనం అడుగుతున్నామన్నారు. అందుకనే కేంద్ర ప్రభుత్వ పాలసీని మార్పుచేసి ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు నిర్వహణ ఆర్టీసీలకు అప్పగించాలని అందుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చాలని ఆ రకంగా ప్రజా రవాణా సంస్థ ప్రజల సంస్థ ఆర్టీసీని రక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జనరల్ బాడీ ఆర్టీసీలో ఈడీల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని,పెంచిన 80 శాతం అలవెన్సుల అమలుకు సర్క్యులర్ విడుదల చేయాలని,జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ పాస్ అయిన వారందరికీ వెంటనే పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వాటి పరిష్కారం కోరుతూ ఏప్రిల్ 25వ తేదీన డిపోలు మరియు రీజియన్ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేయాలని తీర్మానించింది. ఖమ్మం పాత బస్ స్టేషన్ నుండి మంచికంటి హాల్ వరకు ఆర్టీసీ కార్మిక ప్రదర్శన ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా ఖమ్మం పాత బస్ స్టేషన్ నుండి బస్ డిపో మీదుగా మంచికంటి హాల్ వరకు ఆర్టీసీ కార్మిక ప్రదర్శన జరిగింది. బ్రెడ్ విన్నర్స్ స్కీం లో నియామకం పొందిన వారందరినీ వారి అపాయింట్మెంట్ డేట్ నుండి రెగ్యులర్ చేయాలని,ఈడీల కమిటీ అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని, 80% పెంచిన అలవెన్స్ ల పెంపుదలకు సర్క్యులర్ విడుదల చేయాలని,జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ పాస్ అయిన వారందరికీ పోస్టింగులు ఇవ్వాలని,కార్మిక ఐక్యత వర్ధిల్లాలని,ఐక్య పోరాటాల వర్ధిల్లాలని ప్రదర్శనలో కార్మికులు నినదించారు. ప్రదర్శన అగ్రభాగంలో సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,వివిఎస్ రావు,డిప్యూటీ జనరల్ సెక్రటరీ లింగమూర్తి,సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మ విష్ణువర్ధన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు వేము జాకబ్ ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ ఆర్టీసీ శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ జె.పద్మావతి ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని మహబూబ్ నగర్ రంగారెడ్డి సంగారెడ్డి హైదరాబాద్ నల్గొండ కరీంనగర్ వరంగల్ ఖమ్మం నిజాంబాద్ ఆదిలాబాద్ రీజియన్ల నుండి నాయకులు కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ నల్గొండ జిల్లా కార్యదర్శి సలీం ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు బత్తుల సుధాకర్,గీత,ఉపేంద్రాచారి,ఎల్లయ్య ఖమ్మం రీజియన్ నాయకులు డి,సరిత,కురువటి ప్రతాప్ యాసా నాగేశ్వరరావు,కూరపాటి వెంకట రామారావు,ఇసనపల్లి సామ్యూల్,బత్తుల నాగేశ్వరరావు,భూక్యా బాలకృష్ణ, గుగ్గిళ్ల రోశయ్య,చంద్రకోటయ్య,తాటి సుధాకర్,చింతల చెరువు వెంకట కృష్ణారెడ్డి,కుడుదుల వెంకన్న,తోకల బాబు,వి.రమేష్ గడ్డం వెంకటయ్య,చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు)తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఏసీఎఫ్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**జగదేవ్ పూర్ : ఆగస్టు 19, (మీడియా టుడే)**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన గంధమల్ల నాగరాజు కుటుంబానికి ఏసీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. దౌలాపూర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన ప్రమాదంలో నాగరాజు తీవ్రంగా గాయపడి ప్రస్తుతం హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు మానవతా దృక్పథంతో స్పందించి ఆర్థిక చేయూత అందించారు. ఈ సందర్భంగా కపోయిల రమేష్, దుబ్బాసి రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య చికిత్సకు మరింత సహాయం అవసరమైనందున దాతలు ముందుకు రావాలని కోరారు. కుటుంబ సభ్యులు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చింతల రమేష్, బర్మా స్వామి, తుడుం సుదర్శన్, గంధమల్ల శివదాసు



తదితరులు పాల్గొన్నారు.

## పలు చోట్ల అంగరంగ వైభవంగా కేశ వేణు జన్మదిన వేడుకలు



**నిజామాబాదు ఆగష్టు 19 (మీడియా టుడే ప్రతినిధి):**

కొన్ని సంవత్సరాలు గా నిజామాబాదు కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన ప్రియతమ నాయకుడు నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు అన్న జన్మదిన సందర్భంగా పలుచోట్ల సేవ కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల అంగరంగ వైభవంగా కేశ వేణు జన్మదిన వేడుకలు జరిపారు. అందులో భాగంగా కేశ వేణు అన్న యూత్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహణ , గవర్నమెంట్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం అలాగే మన నీలకంఠేశ్వర మందిరం, పాత మునిసిపల్ ఆఫీస్, వినాయకనగర్ రుక్మిణీ ఛాంబర్, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఈ నాలుగు చోట్ల అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కేశ వేణు అన్న యూత్ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ గుండారంలోని నిర్మల భవన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించారు. కేశ వేణు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన లేని టైములో కూడా అందరు కార్యకర్తలను ఒక్కటిగా నడిపించే గొప్ప నాయకుడుఎవ్వరిని నొప్పించక అందరిని కలుపుకొని నిజామాబాదు నగరంలో తనదంటూ ప్రజల్లో ,కార్యకర్తల్లో నాయకులలో గొప్ప ముద్రవేసుకున్నారని ఇదే విధంగా పెద్దల , ప్రజల ఆశీర్వాదంతో మన నాయకుడు కేశ వేణు అన్న మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రజల అభిమానంతో ఇంకా ముందుకు సాగాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కేశ మహేష్, సిరిగిరి తిరుపతి, బింగి మధు, కోర్వా రాజు, దేవిదాస్, ప్రవీణ్, సుజిత్, గాలి ప్రసాద్, ఆమీర్, నోమన్ మరియు పలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22ఏ భూ బాధితులతో హరీశ్‌రావు సమావేశం

### -- బాధితుల సమస్యలపై హరీశ్‌రావుతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చ

**హైదరాబాద్, ఆగస్టు 19:**



తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత జాబితా భూ బాధితులతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సమావేశమయ్యారు. బాధితులు తమ భూములు 22ఏ జాబితాలో చేరడంతో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని బాధితుల సమస్యలపై చర్చించారు.

## కారులో కుక్క బియ్యం తరలింపు.. పోలీసుల పట్టివేత

### 20 బస్తాల్లో 8 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం.. ఇద్దరిపై కేసు

అనంతగిరి ఆగస్టు 19 మీడియా టుడే –:



అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని అనంతగిరి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం దుర్గాపురం ఎక్స్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ఏపీ 28 సీసీ 1647 నంబరు కారును తనిఖీ చేశారు. కారులో 20 బస్తాల్లో సుమారు 8 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని జగ్గయ్యపేటకు తరలిస్తున్న షేర్ మహమ్మద్‌పేటకు చెందిన పల్లెబోయిన గోపీచంద్‌ను అదుపులోకి తీసుకున్నారు. బంజర కాలనీకి చెందిన సత్యనారాయణ వద్ద బియ్యం కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. అక్రమంగా బియ్యం కొనుగోలు చేసి తరలించినందుకు గోపీచంద్, సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## పలు చోట్ల అంగరంగ వైభవంగా కేశ వేణు జన్మదిన వేడుకలు



**నిజామాబాదు ఆగస్టు 19 (మీడియా టుడే ప్రతినిధి):**
కొన్ని సంవత్సరాలు గా నిజామాబాదు కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన ప్రియతమ నాయకుడు నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు అన్న జన్మదిన సందర్భంగా పలుచోట్ల సేవ కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల అంగరంగ వైభవంగా కేశ వేణు జన్మదిన వేడుకలు జరిపారు. అందులో భాగంగా కేశ వేణు అన్న యూత్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహణ , గవర్నమెంట్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం అలాగే మన నీలకంఠేశ్వర మందిరం, పాత మునిసిపల్ ఆఫీస్, వినాయకనగర్ రుక్మిణీ ఛాంబర్, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఈ నాలుగు చోట్ల అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కేశ వేణు అన్న యూత్ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ గుండారంలోని నిర్మల భవన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వసతి కల్పించారు. కేశ వేణు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన లేని టైములో కూడా అందరు కార్యకర్తలను ఒక్కటిగా నడిపించే గొప్ప నాయకుడుఎవ్వరిని నొప్పించక అందరిని కలుపుకొని నిజామాబాదు నగరంలో తనదంటూ ప్రజల్లో ,కార్యకర్తల్లో నాయకులలో గొప్ప ముద్రవేసుకున్నారనిఇదే విధంగా పెద్దల , ప్రజల ఆశీర్వాదంతో మన నాయకుడు కేశ వేణు అన్న మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రజల అభిమానంతో ఇంకా ముందుకు సాగాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కేశ మహేష్, సిరిగిరి తిరుపతి, బింగి మధు, కోర్వా రాజు, దేవిదాస్, ప్రవీణ్, సుజిత్, గాలి ప్రసాద్, ఆమీర్, నోమన్ మరియు పలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22ఏ భూ బాధితులతో హరీశ్‌రావు సమావేశం

**- బాధితుల సమస్యలపై హరీశ్‌రావుతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చ**



**హైదరాబాద్, ఆగస్టు 19:**
తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత జాబితా భూ బాధితులతో మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సమావేశమయ్యారు. బాధితులు తమ భూములు 22ఏ జాబితాలో చేరడంతో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని బాధితుల సమస్యలపై చర్చించారు.

## కారులో కుక్కి బియ్యం తరలింపు.. పోలీసుల పట్టివేత

**20 బస్తాల్లో 8 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం.. ఇద్దరిపై కేసు**

**అనంతగిరి ఆగస్టు 19 మీడియా టుడే -:**



అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని అనంతగిరి పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం దుర్గాపురం ఎక్స్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ఏపీ 28 సీసీ 1647 నంబరు కారును తనిఖీ చేశారు. కారులో 20 బస్తాల్లో సుమారు 8 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని జగ్గయ్యపేటకు తరలిస్తున్న షేర్ మహమ్మద్‌పేటకు చెందిన పల్లెబోయిన గోపీచంద్‌ను అదుపులోకి తీసుకున్నారు. బంజర కాలనీకి చెందిన సత్యనారాయణ వద్ద బియ్యం కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. అక్రమంగా బియ్యం కొనుగోలు చేసి తరలించినందుకు గోపీచంద్, సత్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఎల్ ఓ సి చెక్కు అందజేత



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 19**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్ళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మస్కు బుచ్చయ్య కుమారునికి వారం రోజుల క్రితం నిమ్స్ హాస్పిటల్ హైద్రాబాద్ లో సర్జరీ జరిగినది. ఇట్టి విషయం తెలుసుకున్న భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. సహృదయంతో అతని కుటుంబ సభ్యులకు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్ ను అందజేయడం జరిగినది. కుమారుని వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే అందజేసిన చెక్కును అందుకుని అనంతరం మస్కు బుచ్చయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం , మాజీ ఎంపీటీసీ ఉద్దగిరీ భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉద్దగిరి శంకరయ్య, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్

**-- పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం**



**ఉప్పల్, ఆగస్టు 19(మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్ ఉప్పల్ జోనల్ కార్యాలయం సమీపంలోని ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియంలను పరిశీలించారు. స్టేడియంలలోజరుగుతున్న మరమ్మతులు, పెయింటింగ్, ఇతర అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచడంతో పాటు క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పెండింగ్ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.

## గొల్లగూడ అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ

**అవకతవకలకు తావులేకుండా సేవలు**



**వికారాబాద్ మీడియా టుడే ఆగస్టు 19 --**
నవాబుపేట మండలం: నవాబుపేట మండలం గొల్లగూడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సీడీపీఓ శ్రీలత, సూపర్‌వైజర్లు శాలిని, మణిమాల సందర్శించి కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవలతో పాటు గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారాన్ని వారు పరిశీలించారు. చిన్నారుల హాజరు, వారి ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందుతున్న తీరును అధికారులు పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సేవలు అందుతున్నాయని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత శేఖర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబం తమ చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రం అందించే సేవలను వినియోగించుకోవడంతో పాటు చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామ ఉపసర్పంచ్ బావగోని ఎహేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులు, గర్భిణీలు, బాలింతల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గొల్లగూడ గ్రామంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని ఉపసర్పంచ్ తెలిపారు. ఒకసారి గ్రామం నుంచి అంగన్వాడీ కేంద్రం తొలగిపోతే తిరిగి తీసుకురావడం చాలా ఇబ్బందిగా ఉంటుందని, అందువల్ల కేంద్రం అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలిసి పనిచేయాలని అన్నారు. చిన్నారులకు నాణ్యమైన సేవలు అందేలా అందరూ సహకరించాలని కోరారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో అందుతున్న సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ, అంగన్వాడీ టీచర్ అరుణ, ఆయా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు , వీడియో గ్రాఫర్లు చేస్తున్న సేవలు అభినందనీయం

**-కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 19 :**
ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశంసించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లను , వీడియో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఫోటో వీడియోగ్రాఫర్లు తీసే చిత్రాలు ఒక తీపి జ్ఞాపకంగా ఉంటాయని, ఒక ఫోటో చూడగానే ఎన్నో భావనలు స్ఫురిస్తాయని పేర్కొన్నారు. అందమైన జ్ఞాపకాలు , సందర్భాలు , విశేషాలు అన్ని గుర్తుకొస్తాయని , అలాంటి ఫోటోలు తీయడం ఫోటోగ్రఫీకే సాధ్యమని తెలిపారు. కరీంనగర్ మేయర్ కొల గాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది అత్యంత కళాత్మకమని , నేటి ఫోటోగ్రాఫర్లు సృజనాత్మకమైన చిత్రాలు తీయడంలో అత్యంత ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కెమెరా ఆర్ట్స్ క్లబ్ మెంబర్స్ సాన అశోక్ , మహిమల కేదార్ రెడ్డి, లుక్క గంగాధర్ , సిరి రవి , సొల్లు అజయ్ వర్మ , ఎంబి ఫోటో స్టూడియో శంకరన్న, గౌరిశెట్టి రమేష్ , ఫోకస్ శ్రీనివాస్ , తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కోశాధికారి మధు లను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘనంగా శాలువాతో సత్కరించారు.

## ఇక్కుర్తి గ్రామంలో ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు పాతించిన సర్పంచ్ కందుల స్వామి చిరంజీవి

**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఇక్కుర్తి గ్రామపంచాయతీలో బుధవారం రోజు గ్రామ సర్పంచ్ కందుల స్వామి చిరంజీవి ఇనుప స్తంభాలు తీసి సిమెంటు స్తంభాలు నాటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 2 వ వార్డ్ మెంబర్ దడిగె రాములు, కరెంటు హెల్పర్ బడికె మహేందర్,బోడ అబ్బ సాయిలు,బోడ అశోక్, బొబ్బల అమరేశీదర్ రెడ్డి,కరెంటు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై ఐక్యంగా కదులుదాం

**ఈనెల 29, 30, 31తేదీల్లో భువనగిరి నుండి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వరకు పాదయాత్ర**

**31న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**



**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా ఏర్పడి దశాబ్దం అవుతున్న ఇంతవరకు ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పురోగతి సాధించలేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ విమర్శించారు. బుధవారం పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం గుర్రం రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరుగక ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అని అన్నారు. లక్షల మంది చిన్న, సన్నకారు మధ్యతరగతి రైతాంగం వ్యవసాయ ఆధారంగా తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో సాగుకు కీలకమైన బస్వాపురం, గంధమల్ల, చర్లగూడెం లాంటి బహుళార్థక సాదక ప్రాజెక్టులు నిధుల కొరత వల్ల ఏళ్ల తరబడి పనులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులకు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చిన్న నీటి కాలువలైన బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువల పూర్తికి కూడా నిధులు కేటాయించాలని,నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఆగస్టు 29, 30, 31 తేదీల్లో భువనగిరి అంబేద్కర్ స్టాచ్ నుండి హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించి వేలాది మందితో 31వ తేదీన మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలు రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. పాదయాత్ర ప్రారంభ సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, మహాధర్నకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు గ్రామ నాయకులు ముద్దం సత్తయ్య, గుర్రం రామచంద్రారెడ్డి, పగిళ్ల వేణుగోపాల్ రెడ్డి , మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇచ్చి గందమల్ల రిజర్వాయర్ పనులు చేపట్టాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**



**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా గంధ మల్ల రిజర్వాయర్ కు శంకుస్థాపన చేసి ఏడాది గడిచిన ప్రాజెక్టు పనులు ప్రారంభించలేదని ఇప్పటివరకు భూ నిర్వాసితులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు.బుధవారం రోజు గందమల్ల రిజర్వాయర్ ను సిపిఎం నాయకత్వం పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతనలేదని హడావిడి ప్రకటనలు తప్ప ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఆలేరు ప్రాంతానికి నీరందించే కీలకమైన ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమృద్ధిగా నిధులు విడుదల చేసి నిర్ణీత గడులోపు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై ఆగస్టు 29 30 తేదీల్లో భువనగిరి నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తూ ఆగస్టు 31 ఇందిరాపార్కు ముందు ధర్నా నిర్వహిస్తున్నామని నిర్వాసితులు,పేదలు, రైతాంగం అంతా రాజకీయాలకతీతంగా కదిలి రావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,జిల్లా నాయకులు బుర్రు అనిల్, పార్టీ మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గుండాలలో రైతాంగ సమస్యలపై తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకులు



**మీడియా టుడే, ఆగస్టు19/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని రైతాంగ సాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బీజేపీ గుండాల మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నవాబ్‌పేట రిజర్వాయర్‌ను గోదావరి జలాలతో నింపి, గుండాల మండలంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే స్పందించి, రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి గోదావరి జలాలను గుండాల మండలానికి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రైతాంగ సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడా నాగయ్య,మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, మండల ప్రధాన కార్యదర్శులు కప్పరి నాగిరెడ్డి, శ్రీకాంత్, ఆవుల సాయి తేజ, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు, బీజేపీ సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎల్లయ్య, విష్ణు, సురేష్, మైపాల్ రెడ్డి, మహేష్, మహిళా నాయకురాలు సంగీతతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. రైతాంగ ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

# 22/ఏ సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

**ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి**

**ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి**

**అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం**

**మాభూమి మాకు దక్కింది ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు -22 ఏ దరఖాస్తుదారులు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 19:** 22/ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఏ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఏ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ.22/ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్లను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఏ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి? గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఏభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు."నా భూమి నాకు దక్కింది.. -ప్రభుత్వానికి కృతజ్ఞతలు" 22/ఏ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందిన పోచారం గ్రామానికి చెందిన రాకేష్ తన అనుభవాన్ని వెల్లడించారు."నేను 2022లో పోచారం గ్రామంలో వంద గజాల స్థలం కొనుగోలు చేశాను. ఇటీవల ఆ స్థలాన్ని విక్రయించేందుకు నార్సపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాను. మొదట డాక్యుమెంట్ రైటర్‌ను సంప్రదించగా, మీ భూమి22/ఏ లో ఉందని చెప్పారు. దీంతో కొంత ఆందోళనకు గురయ్యాను. అయితే మూడు, నాలుగు రోజుల క్రితం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ చేసి మీ భూమికి ఎలాంటి సమస్య లేదని తెలిపారు. ఈ రోజు నేను ఆ స్థలాన్ని కొనుగోలుదారుడికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ చేశాను. నా భూమి నాకు దక్కేలా సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి కృతజ్ఞతలు" అని తెలిపారు." క్లియరెన్స్ వచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్లు ప్రారంభించాం".నారపల్లి సబ్ రిజిస్ట్రార్ సునీల్ మాట్లాడుతూ.. పోచారం గ్రామంలోని సర్వే నంబర్ 50ను ఏపీ హౌసింగ్ బోర్డు భూమిగా పేర్కొంటూ గత ఏడాది డిసెంబర్‌లో22/ఏ జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని తెలిపారు. ఇటీవల కలెక్టర్ నుంచి క్లియరెన్స్ వచ్చింది. వెంటనే గతంలో రిజిస్ట్రేషన్ కోసం మమ్మల్ని సంప్రదించిన వారికి ఫోన్ చేసి సమాచారం అందిస్తున్నాం. వారు కార్యాలయానికి వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నాం" అని సబ్ రిజిస్ట్రార్ సునీల్ తెలిపారు.మా సొసైటీలోని 300 ప్లాట్లకు పూర్తి విముక్తి కలిగింది- చక్రపాణి (కొనుగోలుదారు).కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీలోని నెంబర్ 80సిలోగల 250 గజాల స్థలాన్ని నెలరోజుల క్రితం కొనుగోలు చేశాను. అయితే రిజిస్ట్రేషన్ కోసం కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్తే ఆభూమి 22ఏ నిషేధిత జాబితాలో ఉందని రిజిస్ట్రేషన్ చేయలేదు. తాజాగా ప్రభుత్వ చర్యల కారణంగా నిన్ననే నాకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. ఈ రోజు వెళ్లగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. అంతేగాక మా సొసైటీలోని 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు చెప్పారు. మాకు చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు- అని చక్రపాణి అనే కొనుగోలుదారు తెలిపారు. ప్రభుత్వ సకాల చర్యల వల్ల రిజిస్ట్రేషన్ పూర్తయింది- రాజేంద్రప్రసాద్.బాలా నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని మూసాపేట్‌లో గల రెయిన్‌బో విస్టాలో ఉన్నప్లాట్ నెంబర్ 804 ను విక్రయించేందుకు కొద్దికాలం క్రితం యజమాని వెంకట విజయ్‌కుమార్ ప్రయత్నించారు. అయితే 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నందున రిజిస్ట్రేషన్ జరగలేదు. వెంకట విజయ్‌కుమార్ ఆస్ట్రేలియా వెళ్లిపోతూ తన మామ రాజేంద్రప్రసాద్‌కు పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చారు. ఈనెల 12న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సమాచారం రావడంతో ఈరోజు రాజేంద్రప్రసాద్ వెళ్లి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ ఏమన్నారంటే...మా అల్లుడు సేల్ చేద్దామనుకున్న ఫ్లాట్ రిజిస్ట్రేషన్ కోసం వస్తే... 22ఏ కింద గవర్నమెంట్ నిషేధం విధించిందని చెప్పినందున ఆ రోజు రిజిస్ట్రేషన్ అవ్వలేదు. ఆ తర్వాత నా అల్లుడు నా పేరు మీద స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చారు. అది ఇంకా చాలా కాలమే పడుతుందేమో అనుకున్నాం గానీ... అదృష్టవశాత్తూ ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకున్నందున వెంటనే ఒక వారం రోజుల్లోనే ఇది క్లియర్ అయ్యి... అనుకూలంగా తేలింది. ఈ రోజు రిజిస్ట్రేషన్ కోసం వచ్చాం, రిజిస్ట్రేషన్ కూడా మాకు సంతృప్తి కరంగా పూర్తిగా అవుతుంది. ప్రభుత్వానికి చాలా కృతజ్ఞతలు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ పూర్తి – శ్రీనివాస్.బాలా నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని మూసాపేట్‌లో గల వైష్ణవి ఎస్టేట్ ప్రతినిధి శ్రీనివాస్ మూసాపేట సర్వే నెంబర్ 108లోగల భూమిని విక్రయించేందుకు రాగా 22ఏ నిషేధిత జాబితాలో ఉందని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తిరస్కరించారు. తాజాగా ప్రభుత్వ చర్యలు కారణంగా ఈరోజు శ్రీనివాస్ తన భూమికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..మాకు 2005 లో సీలింగ్ పర్మిషన్ వచ్చింది. మేము రిజిస్ట్రేషన్ కి అప్పటినుంచి ప్రయత్నం చేస్తున్నాము. . తాజాగా రెండు వారాల క్రితం మూసాపేట్ బాలానగర్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ కి వెళ్తే 22ఏ లో పెట్టామని చెప్పారు. మేము కలెక్టర్ గారిని అప్రోచ్ అయ్యాము. ఆ తర్వాత ఈ రోజు మళ్ళీ అది క్లియర్ చేశారు. దాంతో ఈ రోజు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేశాము. ఫ్లాట్ కూడా రిజిస్ట్రేషన్ అయింది. థాంక్యూ వెరీ మచ్.పలు సర్వే నెంబర్లలో నిషేధం తొలగింపు – ఎస్.ఆర్.వోబాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో గల సర్వే నెంబర్లు 101/1, 101/2, 102, 108, 109, 112, 81 లో ఉన్న సుమారు 3000 చదరపు మీటర్ల స్థలంపై ఉన్న 22ఏ నిషేధం తొలగిపోయింది. ఈ సర్వే నెంబర్లలో ఉన్న భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్లు జరుపుకోవచ్చునని బాలా నగర్ సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. అధికారుల ఆదేశాలతో వెంటనే రిజిస్ట్రేషన్.మేము ఏజీ కాలనీ, గుండ్ల పొచంపల్లిలోని .గౌరీశంకర్ వద్ద మేము ఒక ప్లాట్ తీసుకోవడం జరిగింది.మేము జూలై ఆరు నాడు ఇక్కడ రిజిస్ట్రేషన్ కి రాగా 22ఏ నిషేధిత జాబితా పేరిట రిజిస్ట్రేషన్ ఆగిపోయింది.అప్పటినుంచి మేము కలెక్టర్ ఆఫీస్ కి, అక్కడ ఇక్కడ తిరుగుతుంటే... ఈరోజు డిప్యూటీ కలెక్టర్ గారు వచ్చి, క్లియర్ చేయమని సబ్-రిజిస్ట్రార్ గారికి చెప్పారు. ఆ వెంటనే సబ్ రిజిస్ట్రార్ మేడమ్ గారు మాకు ఫోన్ చేసి, రిజిస్ట్రేషన్ పూర్తి చేసి మాకు ఈ డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగింది అని ఒక దరఖాస్తుదారు తెలిపారు.

# ఉత్తమ సేవ పోలీసు అధికారులకు జర్నలిస్టుల ఘన సత్కారం

**విధి నిర్వహణలో సేవాభావం ప్రశంసనీయం -ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ముందుండాలి**

**ప్రజా భద్రతకు అంకితభావంతో పనిచేస్తున్న అధికారులకు ప్రశంసలు**

**టియుడబ్ల్యూజే ఎ- 143 యూనియన్ ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం**



**ఇబ్రహీంపట్నం: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ పోలీసు శాఖకు, ప్రజలకు** విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వం ద్వారా ఉత్తమ పతకాలు అందుకున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డికి ఇబ్రహీంపట్నం ుఖఔజీ-ఎ143 సీనియర్ జర్నలిస్టులు సూరమని సత్యనారాయణ, చండిశ్వర్, మహేందర్ తదితర జర్నలిస్టలతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ.. పోలీసు అధికారులు విధి నిర్వహణలో చూపుతున్న అంకితభావం, క్రమశిక్షణ అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తూ పోలీసు--ప్రజల మధ్య మరింత సత్సంబంధాలు పెంపొందించాలని ఆకాంక్షించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, బాధితులకు న్యాయం జరిగేలా మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా పతకాలు అందుకోవడం ఇబ్రహీంపట్నం పోలీసు శాఖకు గర్వకారణ మని సీనియర్ జర్నలిస్టులు పేర్కొన్నారు.ఆ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఎ-143ప్రధాన కార్యదర్శి మొలుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు హనుమంతు సుదర్శన్, కోశాధికారి నరేందర్ రెడ్డి, టెంజు ఉపాధ్యక్షులు ముచ్చర్ల నాగేష్, గుండె రాఘవేందర్, కోశాధికారి మహేందర్, ప్రచార కార్యదర్శి భూ చక్రం గౌడ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ స్ సురమోని బాబు, బస్వాపురం దశరథ, మేకల సురేష్, రామ్ చందర్ ,యాదగిరి,మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

**మండల విద్యాధికారి సురేందర్ రెడ్డి**

**ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు పలు కీలక సూచనలు**




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 19:రామన్నపేట,ప్రతినిధి** విద్యార్థుల సురక్షిత ప్రయాణంపై రామన్నపేట మండల వనరుల కేంద్రంలో కీలక సమావేశం జరిగింది.జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు,మండల విద్యాధికారి టి.సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు,హెడ్ మాస్టర్లు మరియు బస్సు డ్రైవర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ,విద్యార్థులను సురక్షితంగా పాఠశాలకు తీసుకురావడం,తిరిగి వారి ఇళ్లకు చేర్చడం స్కూల్ యజమాన్యం మరియు డ్రైవర్ల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రమాదాలు జరగకుండా బస్సులను జాగ్రత్తగా నడపాలని వారు కోరారు.ప్రతీ స్కూల్ బస్సులో విద్యార్థుల సంరక్షణ కోసం ఒక టీచర్ లేదా ఆయా తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.సమావేశంలో పాల్గొన్న స్థానిక ఏఎస్ఐ సురేందర్ మాట్లాడుతూ,ప్రతి పాఠశాల బస్సు ఆర్టిఏ నిబంధనల ప్రకారం ఉండాలని,బస్సు కండిషన్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.బస్సులను మితిమీరిన వేగంతో నడపకూడదని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్ శేఖర్,డి స్వామి,ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు మరియు హెడ్ మాస్టర్లు టి.మల్లికార్జున్, జెవిఎస్ఎన్ మని, మార్టిన్,దీప లీల,నాగరాజు,ఖదీర్,శ్రీధర్,జె. కనకాచారి తో పాటు పాఠశాలల బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**రాష్ట్ర ఎస్సీఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు19:**
ఎస్సి, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఆర్ఓఆర్,ఉద్యోగుల పదోన్నతులు,ఉపప్రణాళిక నిధులు వినియోగం,సంక్షేమం,హక్కుల పరిరక్షణ,ప్రభుత్వ పథకాల అమలు,ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ తో కలిసి వివిధ ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంజూరైన నిధులను ఎస్సి, ఎస్టీ ఆవాసాలకు ఖర్చు చేయకపోతే ఆయాశాఖల అధికారులదే భాద్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,రక్షణలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలప్రయోజనాలు అర్హులైనప్రతి ఒక్కరికీ అందేలా అధికారులుబాధ్యతాయు తంగాపనిచేయాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం,అభివృద్ధి కోసం అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతోపనిచేయాలని అన్నారు.ప్రజల సమస్యలను కేవలం కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసుల విషయంలో పోలీసులు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ సూచించారు.జిల్లాలోఎస్సీ, ఎస్టీఅత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారు.కేసులదర్యాప్తు,బాధితులకు న్యాయం,పరిహారం అందించడంవంటిఅంశాల్లో ఎలాంటి జాప్యంఉండకూడదని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసులను నిబంధనల ప్రకారంత్వరితగతినపరిష్కరించేందుకుప్రత్యేక శ్రద్ధ చూపాలని పోలీసు,రెవెన్యూఅధికారులను ఆదేశించారు.కేసుల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్,ఎస్పీతోపాటు సంబంధిత అధికారులను ఆయనఅభినందించారు .ప్రమోషన్లలో రోస్టర్ రిజర్వేషన్లు తప్పనిసరిగాపాటించాలిప్రభుత్వశాఖల్లోఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే సమయంలో రోస్టర్ రిజర్వేషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ప్రమోషన్లలో రిజర్వేషన్ నిబంధనల అమలులో ఎలాంటినిర్లక్ష్యంఉండకూడదని, సంబంధిత అధికారులు నిబంధనలను పూర్తిగా పాటించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులకుభంగం కలగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.బాధితులకు పరిహారంతో పాటుఉపాధి,పునరావాసంతీవ్రమైన నేరాలకు,ముఖ్యంగా హత్య,అత్యాచారంవంటి ఘటనలకుగురైనఎస్సీ,ఎస్టీ బాధిత కుటుంబాలను కేవలం పరిహారంతోనే వదిలేయకుండా వారిపునరావాసంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని చైర్మన్ సూచించారు.నిబంధనల ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం అందించడంతో పాటుఅవసరాన్ని బట్టి ఉపాధి అవకాశాలు,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు,గృహ వసతి, పునరావాససహాయం అందేలా చర్యలుతీసుకోవాలని అధికారులనుఆదేశించారు.బాధిత కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగానిలదొక్కుకునేలా సంబంధితశాఖుస మన్వయంతోచర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి గ్రామంలో సివిల్‌రైట్స్‌నుసమర్థవంతంగా నిర్వహించాలి.ప్రతి నెల గ్రామ స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాలకు కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరుకాకుండా తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలిగ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలు, ఇతర నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి పంచాయతీ నిధులు లేదా సీఎస్ఆర్ నిధుల ద్వారా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీ నిఘా పెంచడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు నేరాలు జరిగినప్పుడు దర్యాప్తుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ఎస్సీ, ఎస్టీ ప్రజల పట్ల అధికారులు మానవీయ కోణంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని అన్నారు.ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, వాటిని నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖలు సమయపాలనతో పరిష్కరించాలని స్పష్టం చేశారు.సంక్షేమ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని చైర్మన్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, అర్హత ఉన్న వారికి పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను అధికారులు ప్రాధాన్యతతో పరిష్కరించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.అధికారుల సమన్వయంతోనే మెరుగైన ఫలితాలుఎస్సీ, ఎస్టీల సంక్షేమం ఒక్క శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో పథకాల అమలును పర్యవేక్షించాలని సూచించారు. విదేశీ విద్యా, బాధితులకు పరిహారం, కులాంతర వివాహం చెల్లింపులు పెండింగ్ ఉన్నవాటి నివేదిక అందచేయాలని ఎస్సి అభివృద్ధి అధికారిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాధితులకు కమిషన్ సూచించిన విధంగా ఇళ్ళు కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నెలా క్రమం తప్పక పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఎస్పి సంకీర్త్ గౌడ్ మాట్లాడుతూ అత్యాచార తదితర సంఘటనలపై తక్షణమే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కమిషన్ నుండి 6 దరఖాస్తులు వచ్చాయని,వాటిలో మూడు కేసులు విచారణలో ఉన్నట్లు తెలిపారు.అనంతరం చైర్మన్ కు సభ్యులకు జ్ఞాపికఅందచేశారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఆర్వో వసంత కుమారి,ఎస్సి అభివృద్ధి అధికారి సుకీర్తి జై భీం, ఆర్డీఓలు హరికృష్ణ,రవీందర్, కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు సూర్య నారాయణ, సంపత్ రావు,శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి,అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు వివిధ శాఖల జిల్లా అధికారులు,కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 19:**
రాయికల్ పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ మీదుగా గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజు, ఉపాధ్యక్షులు సామల్ల కార్తీక్, ప్రధానకార్యదర్శి కోరుకొండ శేఖర్, కోశాధికారి నాయిని శివకుమార్, సంయుక్త కార్యదర్శి అజయ్, నరేందర్, గుగ్గిళ్ల రాజు, సామల్ల వేణు, ఆడెపు సురేష్, రాములు, సామల్ల మహేష్, అరవింద్, కట్టెకొల రంజిత్, క్రాంతి, మనోజ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 19:**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామంలో బుధవారం తునికి జయ నాగరాజు, బొప్పరపు కమల బాలరాజు, మాధురి సాయిల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, సుర జగన్, సతీష్ రావు, పవన్, పాషాలు, రవీందర్ రెడ్డి, అనుపురం శ్రీనివాస్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్మానము



**రాయికల్- మీడియా టుడే-ఆగస్టు 19:**
రాయికల్ పట్టణంలో బుధవారం నూతనంగా ఎన్నికైన గోసంగి కుల సంఘ నాయకులను మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు శాలువతో ఘనంగా సన్మానించారు. పట్టణ అధ్యక్షులు అల్లే పురుషోత్తం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతిని, జిల్లా గౌరవ అధ్యక్షులు నేరళ్ళ వినోద్ కుమార్ ను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలమడుగు రమేష్ ను, జిల్లా అధికార ప్రతినిధి మొలుగు వెంకటేష్ ను సన్మానించారు. సంఘానికి నిస్వార్ధంగా సేవ చేసి...అభివృద్ధి దిశగా నడిపించాలని నూతన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలమడుగు స్వామి, కేతం గంగరాజం, రామచంద్రం, నేరెళ్ల విజయ్, కలమడుగు పెద్ద నర్సయ్య, మల్లేష్, సంపతి గంగాధర్, సోరపాక రాజేశం, సందెల గణేష్, రాకేష్, సంపతి మధు కుమార్ (బన్ని ), మోనుగురి నరేష్, కాదాస్ అన్వేష్, కలమడుగు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతని కళ్ళు సజీవం

### -మహేష్ కళ్ళతో ఇద్దరికి వెలుగు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 19:**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహేష్ నేత్రాలతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నిండుతు న్నాయి. రాయికల్ మండలం వడ్డెర కాలనీకి చెందిన అలకుంట మహేష్ రోడ్డు ప్రమాదంలో మంగళవారం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. విషాద సమయంలోనూ మృతిని తల్లిదండ్రులు లక్ష్మీ-పోచయ్య, సోదరుడు సంతోష్ లు మహేష్ కళ్లను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. మహేష్ కళ్లను హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ నేత్ర ఆసుపత్రి వైద్య బృందం బుధవారం సేకరించింది. అవయవ దానం, నేత్రదానం మహాదానం అనే సందేశాన్ని మహేష్ కుటుంబ సభ్యులు తమ చేతల ద్వారా సమాజానికి చాటిచెప్పారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల అవగాహన పెంచుకొని మరణాంతరం తమ కళ్ళను దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులు చూపిన సేవాభావాన్ని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందించారు. సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉపసర్పంచ్ రాజేష్, మన్నెగుండ్ల నర్సయ్య, ఎస్సై సుధీర్ రావు, ఏఎస్సై దేవేందర్, సుర పాపయ్య, ఫోరెన్సిక్ వైద్యులు శ్రీనివాస్, నరేష్, రాజలింగం, పాపయ్య తదితరులున్నారు.

## సన్నారకం విత్తనాల నమోదు తప్పనిసరి

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 19:**
రాయికల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 1548, హెచ్ఎంటి, సోనా, జైశ్రీరామ్, కెఎన్ఎమ్ 1638 004 కెఎన్ఎమ్ 7715 వంటి ఏడు ప్రాధాన్య వరి సన్న రకాల విత్తనాలను సాగు చేసిన రైతులు తప్పనిసరిగా వారి వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ తెలిపారు. ప్రైవేటు డీలర్ దగ్గర కొనుగోలు చేసినట్లయితే వారి వద్దకు వెళ్లి వివరాలను నమోదు చేసుకోవాలని, అదే విధంగా ఎవరైనా రైతులు సొంత విత్తనం వాడినా, వ్యవసాయ కేంద్రం దగ్గర విత్తనాలు తీసుకున్నా, మిగతా రైతుల దగ్గర విత్తనాలు సేకరించిన వారు సొంత డిక్లరేషన్ ఫామ్ సంబంధిత ఏఈఓకు అందజేసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఒక ఫోటో వేల మాటలు చెప్పగలదు

### ఫోటో జార్నలిస్టుల సేవలు అమోఘం

### " ప్రపంచ ఫోటో గ్రఫీ డే" లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...



**నిజామాబాదు ఆగష్టు 19 (మీడియా టుడే ప్రతినిధి):**
ఒక ఫోటో వేల మాటలు చెప్పగలదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ప్రెస్ ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటో గ్రఫీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్ అంటే కేవలం కెమెరా ఆపరేటర్ కాదని, సమాజంలో జరిగే మంచి, చెడు, చారిత్రక సంఘటనలను భవిష్యత్ తరాలకు భద్రపరిచే వారన్నారు. చరిత్రలోని ఎన్నో ముఖ్య ఘట్టాలు ఫోటోల ద్వారానే మనకు గుర్తుండిపోతాయన్నారు.ప్రకృతి విపత్తులు, సామాజిక కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, విజయాలు, ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకురావడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకం అని చెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి...జర్నలిస్టుల చిరకాల వాంఛ ఇళ్ళ స్థలాల కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నిజామాబాద్ జర్నలిస్టుల్లో ఐక్యత ఉంటుందని, ఇదే ధోరణితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రతన్, ప్రధాన కార్యదర్శి భానూతేజ, గౌరవ అధ్యక్షుడు గోవిందరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి , కోశాధికారి రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి , సీనియర్ ఫోటో గ్రాఫర్ బాలరాజు, నరసింహ చారి, శ్రీనివాస్, ఇంగు శ్రీనివాస్, ప్రవీణ్‌వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు నాగేష్, సీనియర్ ఫోటో గ్రాఫర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పభుత్వ విద్యా సంస్థల్లోనే మెరుగైన విద్య అందుతుంది

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

### లక్ష్మణచందా కేజీబీవి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**నిర్మల్: లక్ష్మణచంద మండలం: (మీడియా టుడే) ఆగస్టు 19, 2026**
ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులకు మంచి విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం రాత్రి కలెక్టర్, లక్ష్మణచందా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య, నేడు హాజరైన వారి వివరాలు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్య, సౌకర్యాలు, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ విద్యార్థులకు అన్ని పూటలా మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అన్ని తరగతులకు సమయానికి సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్య అందుతుందని, విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఇంగ్లీషు కథలను చెప్పి, వాటికి సంబంధించి పరీక్ష నిర్వహించారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ

# (ఎస్ఐఆర్ ఫేజ్-2) సమీక్ష సమావేశం

### ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం - టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్





**నిజామాబాదు ఆగష్టు 19 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ఫేజ్-2)పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసే దిశగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఒత్తిడి తెచ్చే జేబు సంస్థలుగా మార్చుకుందని ఆరోపించారు. ఈడీ నిర్వహించిన దాడుల్లో 90 శాతానికి పైగా ప్రతిపక్ష పార్టీల నేతలపైనే జరిగాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును రక్షించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు గత రెండున్నర నెలలుగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తున్నారని తెలిపారు. బీఎల్ఏల లిస్ట్ 35 వేల సమర్పిస్తే ఎన్నికల సంఘం కేవలం 13 వేల మాత్రమే నమోదు చూపించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు నమోదును తప్పనిసరిగా పరిశీలించుకుని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ జిల్లాలో సుమారు 20 శాతం ఓట్లు తొలగించబడగా, మరో 40 శాతం ఓట్లకు నోటీసులు జారీ చేయడం ఆందోళనకర పరిణామమని పేర్కొన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది అని, ప్రతి ఓటు విలువైనదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎంపీ సురేష్ షెట్కర్, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఆకుల లలిత, యూత్ కాంగ్రెస్ నాయకులు విపుల్ గౌడ్, సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీ.సీ.ఆర్.బి సెక్షన్ లో సమగ్ర సమీక్ష నిర్వహించిన పోలీస్ కమీషనర్



**సూర్య ఇందూరు దినపత్రిక ఆగస్ట్ 20...**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని బుధవారం సీ.సీ.ఆర్.బి సెక్షన్‌ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సందర్భంగా సీ.సీ.ఆర్.బి సెక్షన్‌లో నిర్వహిస్తున్న కేసుల నమోదు, నేర గణాంకాలు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, పోలీస్ స్టేషన్ల నుంచి అందుతున్న కేసుల వివరాలు , రికార్డుల నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ల వారీగా కేసుల వివరాలను సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసులకు సంబంధించిన రికార్డులు, గణాంకాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.అలాగే నేరాలపై సమగ్ర గణాంకాలను సిద్ధం చేసి,వాటి ఆధారంగా నేర నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సీ.సీ.ఆర్.బి విభాగం,పోలీస్ స్టేషన్ల మధ్య సమన్వయం మరింత మెరుగుపరచి , కేసుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని కమిషనర్ సూచించారు.కేసుల దర్యాప్తు మరియు పురోగతికి సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు సకాలంలో అందిస్తూ,పోలీసు శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా కొనసాగించేలా సీసీఆర్బీ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, సి.సి.ఆర్.బి ఏ.సి.పి బి.గురు నాయుడు,సిఐ ఆర్.అంజయ్య, పాండేరావు,ఎస్సై జే.వరప్రసాద్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.